ఆదివారం
29•12•2019
కరీంనగర్
• వెల. రూ. 8
• సంపుటి 9 • సంచిక 184
• పేజీలు : 14 + 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
WWW.NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM KARIMNAGAR | HYDERABAD | WARANGAL | KHAMMAM | NALGONDA | MAHABUBNAGAR | NIZAMABAD









హైదరాబాద్‌లో శీతాకాల విడిదిని ముగించుకుని శనివారం ఢిల్లీ బయలుదేరుతున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దంపతులకు పుష్పగుచ్ఛం అందించి వీడ్కోలు పలుకుతున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్ కూడా ఉన్నారు. 2

# కలిసికట్టుగా జైత్రయాత్ర

## మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాలనూ గెలవాలి

సమన్వయంతో పనిచేయాలి.. ఇంటింటి ప్రచారం నిర్వహించాలి

మంత్రులు, ఎమ్మెల్యేలకు టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి, టీఆర్‌ఎస్ జైత్రయాత్ర కొనసాగించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కే తారకరామారావు పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. పార్టీ క్యాడర్‌ను సమన్వయ పరిచి, అన్ని స్థానాల్లో గులాబీ జెండాను ఎగురవేసే విధంగా పనిచేయాలని సూచించారు. శనివారం పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల వ్యూహంపై చర్చించారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అన్ని వార్డులు, డివిజన్లలో టీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచేవిధంగా పనిచేయాలన్నారు. ప్రతిపక్షాల నుంచి అంతగా పోటీ లేకున్నా.. ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రజలు టీఆర్‌ఎస్‌కు ఓట్లు వేసి, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చడానికి సిద్ధంగా ఉన్నారని, వారికి ప్రభుత్వ పథకాలను మరోసారి గుర్తుచేయాలని ఉద్బోధించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, పువ్వాడ అజయ్, రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యేలు

మిగతా 2వ పేజీలో



### జమ్ముకశ్మీర్‌లో శ్రీవారి ఆలయం

ముంబై, వారణాసిలోనూ నిర్మాణానికి టీటీడీ ఆమోదం

తిరుమల గౌరవ ప్రధాన అర్చకుడిగా రమణ దీక్షితులు

పలు కీలక నిర్ణయాలు తీసుకున్న పాలకమండలి

3

### మర్చంట్ డిస్కౌంట్ చార్జీలు ఉండవు

జనవరి 1 నుంచి రూపే, యూపీఐ చెల్లింపులకు వర్తింపు

నగదు రహిత లావాదేవీలకు ఊతం

కొనుగోలుదారులకు, వ్యాపారులకు లాభం

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటన

7

### వెయ్యిమందిపై కేసులు

అలీగఢ్ వర్సిటీ విద్యార్థులపై పోలీసుల ఎఫ్ఐఆర్

ఇప్పటికే దాదాపు 1300 మందిపై కేసులు

కొనసాగుతున్న సీఏఏ నిరసనలు

5

| చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.) | | | |
|---|---|---|---|
| ఫారం ధర | 100.00 | రిటైల్ లైవ్ | 122.00 |
| డ్రెస్డ్ | 177.00 | స్కిన్‌లెస్ | 201.00 |

| గుడ్ల ధరలు (వందకు) (రూ.) | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 455.00 | రంగారెడ్డి | 455.00 |
| మెదక్ | 455.00 | కరీంనగర్ | 458.00 |
| వరంగల్ | 458.00 | డజన్ ధర | 69.00 |



శనివారం ఉదయం జగిత్యాల పట్టణంలోని ప్రధాన రహదారిపై దట్టంగా కమ్ముకున్న పొగమంచు

# ఇక ఇగమే!

వణికిస్తున్న ఈశాన్య గాలులు

48 గంటల్లో మరింత పెరుగనున్న చలి

రాష్ట్రంలో ఒక్కరోజులోనే మారిపోయిన వాతావరణం

అనేక ప్రాంతాల్లో అనూహ్యంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

ఏజెన్సీని కప్పేస్తున్న దట్టమైన పొగమంచు

ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 7.1 డిగ్రీలుగా నమోదు

**ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ/నెట్‌వర్క్:** ఈశాన్య దిశనుంచి వీస్తున్న శీతలగాలులతో రాష్ట్రంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉష్ణోగ్రతలు ఒక్కరోజులోనే అనూహ్యంగా పడిపోయాయి. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను చలిగాలులు వణికిస్తున్నాయి. మొన్నటి వరకు రాత్రిపూట సాధారణంగా ఉన్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో రాత్రి నుంచి ఉదయం తొమ్మిది గంటలవరకు తెరలు తెరలుగా మంచు కమ్ముకుంటున్నది. తూర్పు, ఆగ్నేయం వైపునుంచి వీస్తున్న గాలులు దిశను మార్చుకోవడంతో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పడిపోయాయని వాతావరణశాఖ అధికారులు చెప్తున్నారు. రాగల 48 గంటల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశమున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల

మిగతా 2వ పేజీలో

# 157 టీఎంసీలు ఇవ్వండి

నాగార్జునసాగర్ ఎడమకాల్వ కింద యాసంగికి 90 టీఎంసీలు

కృష్ణాబోర్డుకు తెలంగాణ తాజా ఇండెంట్

అనుమతికి మించి అదనంగా వాడుకున్న ఏపీ





శ్రీశైలం ప్రాజెక్టు (ఫైల్)

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

కృష్ణా బేసిన్ పరిధిలో యాసంగి పంటలకు సాగునీటితో పాటు రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూసేందుకు నీటిపారుదలశాఖ సమాయత్తమైంది. 2020 మే నెల వరకు శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నుంచి తాగు, సాగునీటి అవసరాలకు 157 టీఎంసీల నీళ్లు కావాలని కోరుతూ శనివారం తెలంగాణ నీటిపారుదలశాఖ ఈఎన్సీ మురళీధర్‌రావు కృష్ణానదీ యాజమాన్య బోర్డుకు ఇండెంట్ సమర్పించారు. నాగార్జునసాగర్ ఎడమకాల్వ కింద పాత నల్లగొండ, ఖమ్మం జిల్లాల పరిధిలోని ఆయకట్టుకు యాసంగి సాగునీటి అవసరాలకు 90 టీఎంసీలు కావాలని పేర్కొన్నారు. శ్రీశైలం జలాశయం నుంచి కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 22 టీఎంసీలు, నాగార్జునసాగర్ నుంచి

మిగతా 2వ పేజీలో



వీడ్కోలు సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు మంత్రి కేటీఆర్‌ను పరిచయంచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్. చిత్రంలో మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, సత్యవతి రాథోడ్ తదితరులు ఉన్నారు.

## ఢిల్లీకి బయలుదేరిన రాష్ట్రపతి

ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్.. శనివారం తిరిగి ఢిల్లీకి పయనమయ్యారు. హకీంపేట విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఘనంగా వీడ్కోలు పలికారు. సీఎం కేసీఆర్ కోవింద్‌కు శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి సన్మానించారు. ఆనవాయితీ ప్రకారం ఏటా రాష్ట్రపతి శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వస్తారు. ఈ మేరకు ఈ నెల 20 నుంచి 28 వరకు విడిది కోసం హైదరాబాద్ వచ్చారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికినవారిలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, ఈటల రాజేందర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, అజయ్‌కుమార్, కొప్పుల ఈశ్వర్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, సీఎస్ ఎస్కే జోషి, మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

## డిగ్రీ కాలేజీల్లో 323 అవుట్‌సోర్సింగ్ పోస్టులు

జీవో జారీచేసిన విద్యాశాఖ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 323 అవుట్‌సోర్సింగ్ పోస్టులు మంజూరుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బీ జనార్దన్‌రెడ్డి శనివారం జీవో జారీచేశారు. 2019-20 విద్యాసంవత్సరానికి ఈ పోస్టులను ఏర్పాటుచేశామని చెప్పారు. ఇందులో 319 అవుట్‌సోర్సింగ్, నాలుగు నాన్ టీచింగ్ పోస్టులు ఉన్నాయని చెప్పారు.



ఆదిలాబాద్ పట్టణంలో చలి మంట వేసుకున్న స్థానికులు



# బడ్జెట్‌పై కసరత్తు మొదలు

- వాస్తవిక అంచనాలతో ప్రతిపాదనలు పంపాలని ఆర్థికశాఖ సూచన

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర ఆర్థికశాఖ 2020-2021వ ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పనకు కసరత్తు మొదలుపెట్టింది. ఈ బడ్జెట్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రాథమిక అంచనాలను వచ్చే నెల 7లోగా పంపాలని ఆదేశించింది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక మాంద్యం పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధంచేయనున్నారు. రాబడులు, ఖర్చులను పక్కాగా అంచనావేసి వాస్తవిక బడ్జెట్‌ను రూపొందించనున్నారు. భారీ అంచనాలకు పోకుండా అవసరమైన పనులకు మాత్రమే పక్కాగా ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర ఆర్థికశాఖ అన్ని శాఖల అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ప్రపంచవ్యాప్తంగా మాంద్యం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019-20) చివరినాటికి రాబడులు పెరుగుతాయా లేక తగ్గుతాయా? అది ఎంత మేరకు ఉంటుంది? వృద్ధిరేటులో ఎంత తేడా ఉంటుంది? కేంద్ర పన్నుల వాటాలో ఎంత తగ్గుదల ఉంటుంది? గ్రాంట్-ఇన్-ఎయిడ్‌లో ఎంత తేడా వస్తుంది? అనే అంశాలను అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలకు ముందు (ఫిబ్రవరిలో) కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం కూడా మార్చి నెలలో ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. సెప్టెంబర్ నెలలో పూర్తిస్థాయి బడ్జెట్‌కు చట్టసభల ఆమోదం తీసుకున్నది.

# కలిసికట్టుగా జైత్రయాత్ర

మొదటిపేజీ తరువాయి...

సుంకే రవిశంకర్, బాజిరెడ్డి గోవర్ధన్, హరిప్రియ నాయక్, నన్నపనేని నరేందర్, రాములునాయక్, దివాకర్‌రావు, పైలట్ రోహిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీఎస్‌ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీలవారీగా సన్నాహక సమావేశాలు

మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో వివిధ జిల్లాల్లో మున్సిపాలిటీలవారీగా టీఆర్‌ఎస్ పార్టీ సన్నాహక సమావేశాలను నిర్వహిన్నారు. ఆయా సమావేశాలకు జిల్లా మంత్రులు, ముఖ్య నాయకులు హాజరై.. కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపుతున్నారు. ప్రచారవ్యూహం, ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడం, ఓటర్ల జాబితా తదితర అంశాలను వివరిస్తున్నారు. శుక్రవారంనాడు టీఆర్‌ఎస్ రాష్ట్ర కమిటీ సమావేశంతోపాటు కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. శనివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీలో స్థానిక ఎమ్మెల్యే ఎన్ భాస్కర్‌రావు అధ్యక్షతన ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి పాల్గొని కార్యకర్తలు, నాయకులను ఉత్తేజపరిచారు. అన్ని స్థానాలు కైవసం చేసుకునేవిధంగా సమన్వయంతో పనిచేయాలని, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇతర జిల్లాల్లోని మున్సిపాలిటీల్లోనూ సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు.

# డబుల్ ఇండ్లు సామాజిక బాధ్యత

- నిర్మాణరంగ నిపుణులతో మంత్రి హరీశ్‌రావు
- సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ
- క్రెడాయ్ తెలంగాణ క్రియేట్ అవార్డుల ప్రదానం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**



శనివారం ఫిలింనగర్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో బిల్డర్లకు క్రెడాయ్ తెలంగాణ క్రియేట్ అవార్డులను ప్రదానం చేస్తున్న మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి

నిర్మాణరంగ సంస్థలు ఎదుర్కొంటున్న జీఎస్టీ, భవన నిర్మాణాల అనుమతులు తదితర సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తానని ఆర్థికమంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చారు. నిర్మాణ సంస్థలు కూడా సామాజిక బాధ్యతతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించడానికి ముందుకురావాలని సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్- ఫిలింనగర్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన క్రెడాయ్ తెలంగాణ క్రియేట్ అవార్డుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. సినిమా రంగానికి ఆస్కార్ అవార్డు మాదిరిగా.. క్రియేట్ అవార్డు నిర్మాణరంగానికి నోబుల్ పురస్కారం వంటిదని కితాబిచ్చారు. ఐటీ నిపుణులే కాకుండా ప్రభుత్వ ఉన్నతాధికారులు సైతం స్థిర నివాసాన్ని ఏర్పరుచుకునేవిధంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. దేశమంతటా ఆర్థిక మాంద్యంతో కునారిల్లుతుంటే.. హైదరాబాద్‌లో ఏటా పదిశాతం చొప్పున అభివృద్ధి నమోదవుతున్నదని వివరించారు. గతేడాది మొదటి మూడు త్రైమాసికాల్లో 22 శాతం వృద్ధిరేటు నమోదుకాగా.. ఈ ఏడాది 6.5 నుంచి 7 శాతం వరకు నమోదైందని వెల్లడించారు. ప్రభుత్వం డెవలపర్లను కేవలం వ్యాపారులుగా చూడటంలేదని, అభివృద్ధిలో కీలక భాగస్వామ్యులుగా భావిస్తున్నదని స్పష్టంచేశారు. సీఎం కేసీఆర్ నిర్ణయాలతో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ వైపు దృష్టిసారిస్తున్నాయన్నారు.

### వాణిజ్య సముదాయాలకు గిరాకీ: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

రాష్ట్రంలో నిర్మాణరంగాన్ని మెరుగుపరిచేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారిస్తున్నారని రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్థిక మాంద్యం కారణంగా ఇతర రాష్ర్టాల్లో నిర్మాణ రంగం చతికిలపడినా.. హైదరాబాద్‌లో మెరుగ్గా ఉన్నదన్నారు. రియల్‌ఎస్టేట్ రంగం మెరుగైన పనితీరును కనబర్చడానికి సీఎం కేసీఆర్ ప్రోత్సాహకర విధానాలే కారణమని విశ్లేషించారు.

జీఎస్టీలో స్థల యజమాని వాటా విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని క్రెడాయ్ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని డెవలపర్లను ప్రోత్సహించేందుకు క్రియేట్ అవార్డులకు శ్రీకారం చుట్టామని క్రెడాయ్ చైర్మన్ గుమ్మి రాంరెడ్డి పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను రియల్‌ఎస్టేట్ రంగానికి వర్తింపజేయాలని, కనీసం మూడు నెలల్లోనైనా నిర్మాణ ప్రాజెక్టులకు పక్కాగా అనుమతులిచ్చే విధానానికి శ్రీకారం చుట్టాలని క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు రామకృష్ణారావు కోరారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, క్రెడాయ్ తెలంగాణ సభ్యులు, క్రెడాయ్ యూత్‌వింగ్, ట్రెడా, టీబీఎఫ్ ప్రతినిధులతోపాటు వివిధ జిల్లాలకు చెందిన డెవలపర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో క్రెడాయ్ తెలంగాణ క్రియేట్ అవార్డులను మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి చేతుల మీదుగా డెవలపర్లకు అందజేశారు.

**క్రెడాయ్ తెలంగాణ క్రియేట్ అవార్డులు అందుకున్న కొన్ని ప్రాజెక్టుల వివరాలు**

| విభాగం | విజేత |
|---|---|
| రూ.70 లక్షల్లోపు అపార్టుమెంట్ | శాన్వికాస్మోస్ |
| రూ.70 లక్షలకుపైగా అపార్టుమెంట్ | కమలానారాయణ్ |
| మల్టీస్టోరిడ్ గేటెడ్ కమ్యూనిటీ(రూ.కోటిలోపు) | ఆర్యమిత్ర |
| మల్టీస్టోరిడ్ గేటెడ్ కమ్యూనిటీ | అలేఖ్య పామ్‌వుడ్స్ |
| స్పెషల్ జ్యూరీఅవార్డు | రాజపుష్ప ఏట్రియా |
| విల్లాలు (1.5 కోట్లలోపు ధర) | గార్డెన్‌గ్రోవ్ విల్లాస్ |
| విల్లాలు (రూ.1.5 కోట్లకుపైగా ధర) | మే ఫేయిర్ విల్లాస్ |

# ఇక ఇగమే!

మొదటిపేజీ తరువాయి...

నుంచి చలిగాలులు వీస్తాయని చెప్పారు. రెండురోజుల తర్వాత ఉత్తరాది నుంచి కూడా చలిగాలులు వీస్తాయని దీంతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవచ్చని విశ్లేషించారు. రాగల 24 గంటల్లో రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి రాజారావు తెలిపారు. ఆకాశం మేఘావృతమై సోమవారం కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురిసే అవకాశమున్నదని వివరించారు. చలి తీవ్రత పెరుగడంతో సింగరేణిలో కార్మికుల హాజరు 15 నుంచి 18 శాతంవరకు తగ్గిపోయింది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లాలోని తాంసి, బరంపూర్, భోరజ్‌లో 7.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అర్లి 'టీ 'లో 7.2, తలమడుగు 7.9, ఆదిలాబాద్ అర్బన్‌లో 8.6, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా గిన్నెదారిలో 8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ జిల్లాలో శుక్రవారం కనిష్ఠ ఉష్ణోగ్రతలు 17 డిగ్రీలుగా నమోదవగా, శనివారం ఒక్కసారిగా 7.6 డిగ్రీలకు పడిపోయింది. దీంతో ప్రజలు చలికి వణికిపోతున్నారు. చలికి ఈదురుగాలులు తోడవటంతో జిల్లాలోని వాతావరణం కశ్మీర్‌ను తలపిస్తున్నది. కామారెడ్డి, ములుగు జిల్లాల్లో 11, సిద్దిపేట, పెద్దపల్లి, జగిత్యాల 12, మంచిర్యాల 12.2, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్ రూరల్, రాజన్న సిరిసిల్ల 13, వరంగల్ అర్బన్, కరీంనగర్ 14, జనగామ 14.1, యాదాద్రి భువనగిరి 15, మెదక్ 15.1, నల్లగొండ 15.2, వికారాబాద్ 15.6, హైదరాబాద్‌లో 18 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

# కమిటీలు వారధిగా పనిచేయాలి

- ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండాలి
- శాసనసభ, శాసనమండలి కమిటీల సమావేశంలో స్పీకర్ పోచారం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**



శాసనసభ, మండలి కమిటీల సమావేశంలో పాల్గొన్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వీ నరసింహాచార్యులు

శాసనసభ, శాసనమండలి కమిటీలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో కీలకపాత్ర పోషించే బాధ్యత కమిటీ సభ్యులపై ఉంటుందని చెప్పారు. అసెంబ్లీ, మండలికి సంబంధించి ఇప్పటివరకు 23 కమిటీలను నియమించామని తెలిపారు. శనివారం అసెంబ్లీ కమిటీహాల్‌లో శాసనసభ, శాసనమండలి కమిటీల చైర్మన్లు, ప్రభుత్వ విప్‌లతో స్పీకర్ పోచారం, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. పనిచేయని అధికారులతో పనిచేయించే బాధ్యత కమిటీలకు ఉన్నదని గుర్తుచేశారు. చైర్మన్లు కమిటీల సమావేశాలు సకాలంలో నిర్వహించాలని, మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించొద్దని సూచించారు. ఎక్కువ సమావేశాలు నిర్వహిస్తే దాదాపు అన్ని సమస్యలను పరిష్కరించవచ్చని చెప్పారు. క్రమశిక్షణ అనేది నాయకులకు చాలా అవసరమని, క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరైతే ప్రజాసమస్యలు త్వరగా అర్థం చేసుకోవడానికి వీలు కలుగుతుందని అన్నారు. ప్రతి కమిటీ తీసుకొనే నిర్ణయాలు చాలా విలువైనవని చెప్పారు. అధికారులు పనిచేస్తున్నారా లేదా అని తెలుసుకునేందుకు కమిటీ సభ్యులు ఆకస్మిక సందర్శనలు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేలాచూసే బాధ్యత కూడా కమిటీలపై ఉంటుందన్నారు.

### ప్రభుత్వం పనితీరుపై ప్రజల సంతృప్తి

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయని శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం పనితీరుపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. కమిటీ సభ్యులు తప్పకుండా సమావేశాలకు హాజరయ్యేలా చూసుకోవాలన్నారు. కమిటీ చైర్మన్లు, సభ్యులు, విప్‌లు అందరూ కూడా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తే ప్రభుత్వానికి ఇంకా మంచి పేరు వస్తుందని చెప్పారు. శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ పథకాల కోసం కేటాయించిన నిధులు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అని శాసనకమిటీలు పరిశీలన చేయాలని సూచించారు. కమిటీలు బాధ్యతయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఆరునెలలకు ఒకసారి ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న చైర్మన్ల వినతిపై స్పీకర్ పోచారం సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా లెజిస్లేచర్ కమిటీలపై రూపొందించిన రెండు పుస్తకాలను స్పీకర్, మండలి చైర్మన్ ఆవిష్కరించారు. సమావేశంలో మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వీ నరసింహాచార్యులు, చీఫ్ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, వినయ్‌భాస్కర్, కమిటీ చైర్మన్లు, విప్‌లు పాల్గొన్నారు.

## 27మంది ఐఏఎస్‌లకు మున్సిపోల్స్ బాధ్యతలు

- పరిశీలకులుగా నియమించిన ఎస్ఈసీ
- వ్యయ పరిశీలకులుగా మరో 30 మంది

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) జిల్లాలవారీగా మొత్తం 27 మంది ఐఏఎస్ అధికారులను పరిశీలకులుగా నియమించింది. వీరితోపాటు మరో 30 మంది జిల్లా స్థాయి అధికారులను ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం సమావేశాన్ని నిర్వహించి ఎన్నికల్లో నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి వివరించనున్నది.

| జిల్లాలు | పరిశీలకులు |
|---|---|
| ఆదిలాబాద్, నిర్మల్ | శృతి ఓఝా |
| కుమ్రంభీం ఆసిఫాబాద్ | కృష్ణ ఆదిత్య |
| మంచిర్యాల | గోపి |
| జగిత్యాల | విజయేంద్ర బోయి |
| రాజన్న సిరిసిల్ల | మహ్మద్ అబ్దుల్‌అజీం |
| సిద్దిపేట | దాసరి హరిచందన |
| కరీంనగర్ | అద్వైత్ కుమార్ సింగ్ |
| పెద్దపల్లి | ప్రవీణ్య |
| భద్రాద్రి కొత్తగూడెం | నిర్మల |
| ఖమ్మం | వీపీ గౌతమ్ |
| జోగులాంబ గద్వాల, వనపర్తి | పమేలా సత్పతి |
| మహబూబ్‌నగర్, నారాయణపేట | సత్య శారాదాదేవి |
| నాగర్‌కర్నూల్ | పౌసుమీ బసు |
| మెదక్ | జితేశ్ వీ పాటిల్ |
| సంగారెడ్డి | అలుగు వర్షిణి |
| నల్లగొండ | పీ ఉదయ్‌కుమార్ |
| సూర్యాపేట | చంపాలాల్ |
| యాదాద్రి భువనగిరి | షిక్తా పట్నాయక్ |
| మేడ్చల్ | ఎల్ శర్మ |
| కామారెడ్డి | సందీప్‌కుమార్ ఝా |
| నిజామాబాద్ | ముషారఫ్‌అలీ ఫారుఖీ |
| రంగారెడ్డి | కేవై నాయక్ |
| వికారాబాద్ | హైమావతి |
| జయశంకర్ భూపాలపల్లి | సంతోష్ |
| జనగామ | కొర్ర లక్ష్మి |
| మహబూబాబాద్ | హనుమంత్ కొండిబా |
| వరంగల్ రూరల్ | సువర్ణ పండదాస్ |

## 157 టీఎంసీలు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి...

ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీరు, హైదరాబాద్, నల్లగొండ తదితర ప్రాంతాల తాగునీటి అవసరాలతోపాటు మిషన్ భగీరథకు కలిపి మొత్తంగా 45 టీఎంసీలు కావాలని ఇండెంట్‌లో స్పష్టంచేశారు. ఇప్పటివరకు బోర్డు జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం తెలంగాణ 126.08 టీఎంసీల నీటిని వినియోగించుకోవాల్సి ఉండగా.. 93.20 టీఎంసీలు మాత్రమే వాడుకున్నదని, ఇంకా 32.88 టీఎంసీలు వాడుకోవాల్సి ఉన్నదని ఇండెంట్‌లో వివరించారు. బోర్డు అనుమతించినదానికంటే నాగార్జునసాగర్, కృష్ణా జలాశయాల నుంచి ఆంధ్రప్రదేశ్ 138.99 టీఎంసీలు.. బేసిన్ మొత్తం మీద 70 టీఎంసీలు అదనంగా వాడుకున్నదని.. కాబట్టి తెలంగాణ కూడా 70 టీఎంసీలు అదనంగా వాడుకునే వెసులుబాటు ఉన్నదని ఇండెంట్‌లో పేర్కొన్నారు.

**ముహూర్తం**

సూర్యోదయం: 6.48 గంటలకు

సూర్యాస్తమయం: 5.42 గంటలకు

వికారినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, శుక్లపక్షం తదియ మధ్యాహ్నం 12.16 వరకు, తదుపరి చతుర్థి, నక్షత్రం: శ్రవణం రాత్రి 8.30 వరకు, తదుపరి ధనిష్టా, అమృతఘడియలు: ఉదయం 9.20 నుంచి 11.03 వరకు, రాహుకాలం: సాయంత్రం 4.21 నుంచి 5.42 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 4.15 నుంచి 4.59 వరకు, వర్జ్యం: అర్ధరాత్రి 12.53 నుంచి 2.38 వరకు.

# కాళేశ్వర మహత్యం!

- ఎత్తిపోతల జలాలతోనే ఎస్సారార్ కళకళ
- అవేలేకుంటే అంతా ఖాళీయే
- కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా వచ్చింది 46.469 టీఎంసీలు
- వరదలు, శ్రీరాంసాగర్ ద్వారా వచ్చింది 5.535 టీఎంసీలే
- ప్రస్తుతం నిల్వ 25.10 టీఎంసీలు
- కండ్ల ముందు సీఎం కేసీఆర్ విజన్

**కరీంనగర్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ:**



నిండుకుండలా శ్రీరాజరాజేశ్వర జలాశయం

'తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే మా హక్కు మేం సాధించుకోవడానికి.. మా కరువును తరిమేసుకోవడానికి... మా ప్రజల సాగు, తాగునీటి గోస తీర్చడానికి.. ఆరు నూరైనా.. పిడుగులు పడ్డా.. భూకంపాలు వచ్చినా సరే.. సమైక్యరాష్ట్రంలోనే కృష్ణా, గోదావరిలో కలిపి మాకు అధికారికంగా కేటాయించిన 1300 పైచిలుకు టీఎంసీల నీళ్లను తెలంగాణ వాడుకొని తీరుతుంది. ఆ మేరకు ప్రాజెక్టుల నిర్మాణాలు జరుగుతాయి. ఎవ్వరూ దీనిని ఆపలేరు..'

2016 మే 2న మేడిగడ్డ బరాజ్ భూమిపూజ సందర్భంగా సీఎం కేసీఆర్ చెప్పిన ఈ మాటలు వృథా కావడంలేదు. గోదావరి తన దిశను మార్చుకున్నది. ఒక్కొక్క ప్రాజెక్టును నింపుతూ.. తెలంగాణకు జీవనాడిలా మారుతున్నది. కరువు నేలపై అద్భుత జలదృశ్యాలు ఆవిష్కరిస్తున్నది. ఇందుకు శ్రీరాజరాజేశ్వర (ఎస్సారార్) జలాశయం నిలువెత్తు నిదర్శం. సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు అంకురార్పణ చేసి ఉండకపోతే.. ఇప్పుడు ఎస్సారార్ ఖాళీగానే ఉండేది. దిగువ మానేరు జలాశయం పరిస్థితీ అలాగే ఉండేది. ఈ ఏడాది జూన్ 21 నుంచి ఈ నెల 28 ఉదయం ఆరు గంటల వరకు ఎస్సారార్‌కు మొత్తం 52.004టీఎంసీల నీరు వచ్చింది. ఇందులో 46.469 టీంఎసీలు కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎత్తి పోసినవే కావడం విశేషం. మిగిలినవాటిలో 3.079 టీఎంసీలు వరదల ద్వారా రాగా, 2.456 టీఎంసీలు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి వచ్చాయి. అంటే వరదలు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా వచ్చింది కేవలం 5.535 టీంఎసీలే. కాళేశ్వరం లేకపోతే ఇది ఏ మూలకూ సరిపోయేది కాదు. ప్రాజెక్టు ఖాళీగా కనిపించేది. గోదావరి జలాలను లక్ష్మీ పంపుహౌస్ నుంచి సరస్వతికి, అక్కడినుంచి పార్వతి పంపుహౌస్ ద్వారా ఎల్లంపల్లికి.. అక్కడినుంచి పెద్దపల్లి జిల్లాలోని నంది పంపుహౌస్, కరీంనగర్ జిల్లాలోని గాయత్రి పంపుహౌస్‌ల ద్వారా ఎస్సారార్ జలాశయానికి ఎత్తిపోశారు. దీంతో ఎస్సారార్ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 25.873 టీఎంసీలు కాగా ప్రస్తుతం 25.10 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ప్రాజెక్టులో తొలిసారిగా పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు నీటిని నిల్వచేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా జూన్ నుంచి ఇప్పటివరకు 29.140 టీఎంసీల నీటిని దిగువమానేరు జలాశయానికి వదిలారు. ఎఫ్‌ఆర్‌ఎల్ వరకు నీరు రావడంతో.. ఆయా ప్రాంతాల రైతులు సంబర పడుతున్నారు. ఎగువకు ఎక్కి వస్తున్న నీటిని చూసి ఆనందిస్తున్నారు.

### మూతపడిన ప్రతిపక్షాల నోళ్లు

దిగువకు వెళ్లే గోదావరి నది దిశను మార్చి.. ఎగువకు మళ్లించడమే కాకుండా.. అసాధ్యం అనుకున్న ఎన్నో రికార్డులను సాధించి, ప్రజల కండ్ల ముందుకు గోదావరి జలాలను తీసుకొచ్చారు సీఎం కేసీఆర్. గతంలో లక్ష్మీ పంపుహౌస్ నుంచి ఎల్లంపల్లి వరకు ఎత్తిపోసిన సమయంలో ప్రతిపక్షాలు అవాకులు చవాకులు పేలాయి. గోదావరి జలాలు మధ్యమానేరు వరకు రాలేదనీ, వచ్చే అవకాశాలు లేవంటూ విమర్శించిన ప్రతిపక్ష పార్టీల నాయకుల నోళ్లు ఇప్పుడు మూతపడ్డాయి. కాళేశ్వరం పథకం ద్వారా 46.469 టీఎంసీలను ఎత్తిపోసి.. విమర్శించిన నాయకులకు, పార్టీలకు ముఖ్యమంత్రి నీటితోనే సమాధానం చెప్పారు. ఈ ప్రాజెక్టుపై పెట్టుకున్న ఆశలకు ఊపిరిపోయడమే కాదు.. భవిష్యత్‌లో తాగు, సాగునీటికి ఢోకా ఉండబోదన్న భరోసా కల్పించారు.

### దిగువమానేరుకు జళకళ

కాళేశ్వరం జలాలు రాకపోతే ఎస్సారార్ ప్రాజెక్టు దిగువన ఉన్న దిగువమానేరు (ఎల్ఎండీ) జలాశయం పరిస్థితి కూడా దారుణంగా ఉండేది. ఈ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 24.034టీఎంసీలు. కాగా శనివారం వరకు ఎల్ఎండీలో 22.246 టీఎంసీలనీరు ఉన్నది. ఈ సీజన్‌లో జూన్ నుంచి ఈ నెల 28వ తేదీ వరకు 45.929 టీఎంసీల నీరు ఎల్ఎండీకి వచ్చింది. ఇందులో మోయతుమ్మెద, మానేరు వాగు ద్వారా 5.381 టీఎంసీల వరద వచ్చింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాకతీయ కాల్వ ద్వారా 7.999 టీఎంసీలు వచ్చింది. మిగిలిన 32.551 టీఎంసీలు ఎస్సారార్ ద్వారానే వచ్చింది. ఎల్ఎండీ నుంచి ఈసీజన్‌లో ఇప్పటివరకు 24.087 టీంఎసీల నీటిని కాకతీయ కాల్వ ద్వారా దిగువకు వదిలిపెట్టారు. ప్రస్తుతం దిగువకు 4,260 క్యూసెక్కుల నీటిని వదిలిపెడుడుతున్నారు. కాళేశ్వరం జలాలతోనే ఇదంతా సాధ్యమవుతున్నది.

## అవినీతి అధికారులపై ఏసీబీ కన్ను

- ఈ ఏడాదిలో 173కు చేరిన కేసుల సంఖ్య
- అత్యధికంగా రెవెన్యూశాఖలో 54 కేసులు నమోదు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ఏసీబీ కొరడా ఝుళిపిస్తున్నది. లంచాల పేరిట ప్రజలను ఇబ్బందిపెట్టే అవినీతి అధికారులపై కఠినంగా వ్యవహరిస్తున్నది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది అవినీతి నిరోధకశాఖ నమోదు చేసిన కేసుల సంఖ్యలో పెరుగుదలే ఇందుకు నిదర్శనం. అధికారిక సమాచారం ప్రకారం.. 2018లో అన్ని ప్రభుత్వశాఖల్లో కలిపి మొత్తం 139 ఏసీబీ కేసులు నమోదవగా.. 2019 డిసెంబర్ 27 నాటికి ఈ ఏడాదిలో మొత్తం 173 కేసులు నమోదయ్యాయి. శాఖలవారీగా పరిశీలిస్తే అత్యధిక కేసులు రెవెన్యూ శాఖలో నమోదయ్యాయి. గతేడాదిలో రెవెన్యూశాఖలో ఏసీబీకి అందిన ఫిర్యాదుల మేరకు మొత్తం 37 కేసులు నమోదవగా.. ఈ ఏడాది 54 కేసులు నమోదయ్యాయి. రెవెన్యూశాఖ తర్వాతిస్థానంలో హోంశాఖలో అవినీతి కేసులు నమోదయ్యాయి. హోంశాఖలో గతేడాది 20 కేసులు నమోదుకాగా, ఈ ఏడాది 18 కేసులు రిజిస్టర్ అయ్యాయి. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధిశాఖలో గతేడాదిలో 15 కేసులు నమోదవగా, ఈ ఏడాదిలో ఆ సంఖ్య 25కు చేరింది. 2018లో పంచాయతీరాజ్, అర్బన్ డెవలప్‌మెంట్‌శాఖలో 13 కేసులు నమోదుకాగా, ఈ ఏడాదిలో 10 కేసులు రిజిస్టర్ అయ్యాయి. విద్యుత్‌శాఖలోనూ గతేడాది ఎనిమిదిగా ఉన్న కేసుల సంఖ్య ఈ ఏడాది 12కు చేరింది. ప్రజారోగ్యం, కుటుంబసంక్షేమశాఖలో గతేడాదితో నాలుగు కేసులు నమోదుకాగా, ఈ ఏడాదిలో ఆ సంఖ్య 13కు చేరింది. మొత్తం ప్రభుత్వశాఖలన్నీ కలిపి 2018లో 139 కేసులు నమోదవగా.. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఈ సంఖ్య 173గా ఉన్నది.

**రెండేండ్లలో శాఖలవారీగా నమోదైన కేసుల వివరాలు**

| శాఖపేరు | 2018 | 2019 |
|---|---|---|
| రెవెన్యూ | 37 | 54 |
| హోం | 20 | 18 |
| మున్సిపల్ అడ్మిన్, అర్బన్ డెవలప్‌మెంట్ | 15 | 25 |
| పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ | 13 | 10 |
| విద్యుత్‌శాఖ | 08 | 12 |
| న్యాయశాఖ | 06 | 05 |
| నీటిపారుదలశాఖ | 05 | 03 |
| వ్యవసాయం, సహకారశాఖ | 04 | 02 |
| విద్యాశాఖ | 04 | 04 |
| ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ | 04 | 13 |
| రవాణా, ఆర్అండ్‌బీ | 04 | 03 |
| ఇతరులు | 19 | 24 |
| మొత్తం | 139 | 173 |

నమస్తే తెలంగాణ
కరీంనగర్
ఆదివారం 29 డిసెంబర్ 2019
WWW.NTNEWS.COM

# అగ్నికి ఆజ్యం పోయడమే..

విశ్లేషణ



మాధవరం నాగేందర్

నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న వివాదాస్పదమైన చర్యలు అంతర్జాతీయంగా దేశ ప్రతిష్ఠకు తీవ్ర విఘాతంగా మారాయి. గత 70 సంవత్సరాలుగా దేశం అనేక సవాళ్లను ఎదుర్కొన్నది. కానీ, అంతర్జాతీయ సమాజం ప్రభుత్వ చర్యలను ఇంతగా ఆక్షేపించలేదు. బంగ్లాదేశ్ ఏర్పాటులో, సిక్కిం దేశాన్ని కలుపుకోవడంలో భారత చర్యలను అంతర్జాతీయం సమాజం సమర్థించింది. భారతదేశం వివిధ సంస్కృతుల, భాషల, మతాల సమ్మేళనం అయినందున ప్రపంచానికి పరిపక్వత చెందిన ప్రజాస్వామ్య దేశంగా కనిపించింది. గత ఐదు సంవత్సరాలుగా భారతదేశంలో జరుగుతున్న పరిణామాలు పరిశీలకులకు ఆశ్చర్యాన్ని, ఆందోళనను కలిగిస్తున్నాయి. దేశానికి పాకిస్థాన్ నుంచి, ముస్లింల నుంచి, అర్బన్ నక్సలైట్ల నుంచి తీవ్ర ప్రమాదం ఉన్నదనే ప్రచారం ప్రభుత్వ ఉద్దేశాల పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్నది. రాజకీయ ఎజెండాతో జరిగే ఈ ప్రచారానికి ఆధారాలు చూపించడంలో ప్రభుత్వం విఫలమైనందున మోదీ నిబద్ధత పట్ల సందేహాలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ చర్యలను ప్రశ్నించేవారిని అసహనంతో పాకిస్థాన్ ఏజెంట్లుగా, అర్బన్ నక్సలైట్‌గా ముద్రవేస్తూ శత్రుభావంతో ప్రవర్తిస్తున్నారు. కశ్మీర్‌లో జరుగుతున్న నిర్బంధకాండ రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నది.

కశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొన్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వాన్ని అమెరికా కాంగ్రెస్ సభ్యులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. ప్రభుత్వ చర్యలు అంతర్జాతీయ మానవ హక్కులను ఉల్లంఘిస్తున్నాయని సభ్యులు ఆందోళన చెందుతున్నారు. తమిళనాడులో పుట్టి 35 సంవత్సరాల వయస్సు వరకు భారత పౌరసత్వాన్ని కలిగి ఉండి అమెరికా కాంగ్రెస్‌కు సియాటెల్ నుంచి ఎన్నిక కాబడిన ప్రమీల జయపాల్ మోదీ ప్రభుత్వ గొంతులో వెలక్కాయ లాగా తయారైంది. 2018లో జరిగిన ఎన్నికల్లో 82 శాతం ఓట్లతో గెలిచిన హిందూ మహిళలను చూసి గర్వపడాల్సిన హిందూ జాతీయవాద ప్రభుత్వం ఆమె నీడను చూసి భయపడుతున్నది. కశ్మీర్‌లో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఆమె వివరణలు కోరడంతో సమాధానాలు చెప్పలేక ప్రభుత్వం ఇబ్బంది పడుతున్నది. అమెరికాలోని భారత రాయబారిని కలిసి కశ్మీర్ పరిస్థితిపై చర్చించాలని ఆమె ప్రయత్నించింది. రెండుసార్లు ఆమెతో కలువడానికి ఒప్పుకొని చివరి నిమిషంలో సమావేశాన్ని రద్దు చేసుకున్నాడు. విధిలేని పరిస్థితుల్లో మిగతా సభ్యులతో కలిసి ఆమె అమెరికా కాంగ్రెస్‌లో కశ్మీర్ పరిస్థితిపై తీర్మానం ప్రవేశపెట్టింది. ప్రతిపాదిత తీర్మానం మూడు అంశాలను పేర్కొన్నది. కశ్మీర్‌లో కమ్యూనికేషన్ వ్యవస్థపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలి. ఎలాంటి చార్జిషీట్ లేకుండా నిర్బంధించిన వారిని విడుదల చేయాలి. మత స్వేచ్ఛను గౌరవించాలి.

భారత ప్రభుత్వ చర్యలు ప్రవాస భారతీయ ప్రతినిధులను కూడా సంతృప్తి కలిగించలేకపోతున్నాయి. గతంలో వచ్చిన అనేక సంక్షోభాల్లో భారతదేశం నిక్కచ్చిగా తన విధానాలను బహిరంగంగా తెలియజేసింది. కానీ ఇప్పుడు సమాధానాలు ఇవ్వకుండా దేశంలో ప్రశ్నించేవారిని దేశ ద్రోహులుగా చిత్రీకరిస్తూ, విదేశాల్లో సమాధానం ఇవ్వకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నది. బలహీనమైన వాదనతో సమాధానం చెప్పలేక పలాయనం చేయడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఇటీవల అమెరికా సందర్శించిన భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ అమెరికా ప్రతినిధుల విదేశీ వ్యవహారాల కమిటీ చైర్మన్ ఎలియట్ ఎంగేల్‌ను కలువాలని అపాయింట్మెంట్ తీసుకున్నాడు. సమావేశానికి ఒకరోజు ముందు అమెరికా ప్రతినిధి వర్గంలో ప్రమీలజయపాల్ ఉంటే కలువలేను, ఆమెను ప్రతినిధి వర్గం నుంచి తప్పించమని కమిటీ చైర్మన్‌కు తెలియజేశాడు. అందుకు తీవ్రంగా స్పందించిన చైర్మన్ ఎంగేల్, అమెరికా ప్రతినిధి వర్గంలో ఉండాల్సిన వారి పేర్లను విదేశీ ప్రభుత్వం నిర్ణయించ లేదని చెప్పి సమావేశాన్ని రద్దుచేశాడు. విమర్శలకు వివరణ ఇచ్చుకోలేని బలహీనమైన స్థితిలో ఉన్న భారతదేశ పరిస్థితిని చూసి ప్రమీల జయపాల్ విస్మయం వ్యక్తపరిచారు. భారతీయ మూలాలున్న సెనేటర్ కమల హారీస్, అధ్యక్ష అభ్యర్థి సెనేటర్ ఎలిజబెత్ వారెన్ భారతదేశ వైఖరిని నిరసిస్తూ ప్రమీల జయపాల్‌కు మద్దతు ప్రకటించారు. కశ్మీర్‌లో ఉన్న నిర్బంధ పద్ధతులను వివరిస్తూ ప్రమీలా జైపాల్ వాషింగ్టన్ పోస్ట్ పత్రికలో సవివరమైన వ్యాసం రాసి మోదీ ప్రభుత్వ చర్యలను ఎండగట్టింది. ప్రభుత్వ వైఖరిని వివరించే ప్రయత్నాలు జరుగకపోవడం వలన అంతర్జాతీయంగా దేశం దోషిగా నిలబడాల్సిన పరిస్థితి దాపురించింది. పాకిస్థాన్‌కు చెందిన లేదా ముస్లిం దేశాలకు చెందిన సభ్యులు భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా అమెరికా చట్టసభలో తీర్మానాలు ప్రవేశపెడితే అర్థం చేసుకోవచ్చు కానీ భారతదేశంలో పుట్టి అమెరికా రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న వ్యక్తులే ప్రభుత్వ విధానాల పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి దేశవ్యాప్తంగా చర్చకు ఉపక్రమిస్తే భారత ప్రభుత్వాన్ని సమర్థించేది ఎవరు? భారత భద్రత వ్యవహారాల విధానాల రూప శిల్పి సుబ్రహ్మణ్యం కొడుకైన ప్రస్తుత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ మోదీ ప్రభుత్వంలో విజ్ఞతతో కూడిన పద్ధతులను అవలంబిస్తాడని ఆశించిన వారికి నిరాశ కలిగింది.

కశ్మీర్‌లో ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు ఆగస్టు నెల నుంచి విచారణ లేకుండా గృహ నిర్బంధంలో ఉన్నారు. రాజా హరిసింగ్ వైఖరికి వ్యతిరేకంగా కశ్మీర్‌ను భారతదేశంలో కలుపాలని ఆందోళన చేసి షేక్ అబ్దుల్లా జైలుకు వెళ్లాడు. ఆయన కొడుకు మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా, మనమడు మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా గృహనిర్బంధంలో ఉన్నారు. ఈ ప్రభుత్వం ఫరూఖ్ అబ్దుల్లా దేశభక్తిని శంకిస్తున్నది. ముస్లింలు భారత దేశభక్తులు కారనే అవివేకమైన సిద్ధాంతంతో ఈ ప్రభుత్వం విధానాలను రూపొందిస్తున్నది. ముస్లిం ప్రజలను భారత జీవన విధానం నుంచి వేరుచేసి మత వైరుధ్యాలు సృష్టించి అధికారం కాపాడుకోవాలని ఆశిస్తే దేశ సమైక్యతకు సమగ్రతకు అనేక సవాళ్లు ఎదురవుతాయి. పొరుగున ఉన్న శ్రీలంకలో జాతుల పోరు వలన దశాబ్దాలుగా జరిగిన మారణహోమం నుంచి ఆ దేశం ఇంకా కోలుకోలేదు. కశ్మీర్‌లో కార్చిచ్చు ఆరకముందే పౌరసత్వ చట్టం తెచ్చి అగ్నికి ఆజ్యం పోశారు. పౌరసత్వ చట్టం రూపొందించడంలో కీలకపాత్ర పోషించిన వారిపైన ఆంక్షలు విధించడానికి అమెరికా చట్టసభలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ ప్రయత్నాలు వాస్తవరూపం దాలిస్తే ఇద్దరు వ్యక్తులు అమెరికాను సందర్శించే అవకాశం కోల్పోతారు. ఆర్థిక సమస్యలతో నిరుద్యోగంతో బాధ పడుతున్న ప్రజలు జార్ఖండ్‌లో ఇచ్చిన తీర్పు మరికొన్ని రాష్ట్రాలలో ఇస్తే ఆకాశంలో విహరిస్తున్న ప్రభుత్వ నేతలు భూమిపైకి దిగివచ్చి విజ్ఞతతో వ్యవహరిస్తారు.


మోదీని సంతృప్తి పరుచడం కోసం విజ్ఞత లేని పద్ధతులను అవలంబించడంలో వ్యక్తులు వ్యవస్థలు పోటీ పడుతున్నాయి. ఎన్నికల సంఘం ప్రవర్తనపై రాజకీయ పార్టీలకు అనేక అనుమానాలున్నాయి. రాజకీయాలకు అతీతంగా ఉండాల్సిన ఆర్మీ జనరల్ బిపిన్ రావత్ చేసే ప్రకటనలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. బాధ్యతాయుతమైన ప్రభుత్వం ఆర్మీ జనరల్‌ను ప్రోత్సహించి రాజకీయ ప్రకటనలను చేయించదు. రాజకీయపార్టీలు చేసే ఆందోళనలు ఏవి సరైనవని నిర్వచించే బాధ్యతను ఇంతవరకు ఏ ఆర్మీ చీఫ్ నిర్వహించలేదు. ప్రస్తుత ఆర్మీ చీఫ్ అన్ని నిబంధనలు ఉల్లంఘించి రాజకీయ ప్రకటనలు చేస్తున్నాడు. జాతీయ భద్రత సలహాదారుగా గంభీరమైన పాత్ర నిర్వహించాల్సిన అజిత్‌కుమార్ దోవల్ పార్టీ కార్యకర్తగా ప్రవర్తిస్తున్నాడు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులను కూడా విమర్శిస్తున్నాడు.

(వ్యాసకర్త: సీనియర్ రాజకీయ విశ్లేషకులు, వాషింగ్టన్ డీసీ)

కశ్మీర్‌లో ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు ఆగస్టు నెల నుంచి విచారణ లేకుండా గృహ నిర్బంధంలో ఉన్నారు. రాజా హరిసింగ్ వైఖరికి వ్యతిరేకంగా కశ్మీర్‌ను భారతదేశంలో కలుపాలని ఆందోళన చేసి షేక్ అబ్దుల్లా జైలుకు వెళ్లాడు. ఆయన కొడుకు మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా, మనమడు మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా గృహనిర్బంధంలో ఉన్నారు. ఈ ప్రభుత్వం ఫరూఖ్ అబ్దుల్లా దేశభక్తిని శంకిస్తున్నది. ముస్లింలు భారత దేశభక్తులు కారనే అవివేకమైన సిద్ధాంతంతో ఈ ప్రభుత్వం విధానాలను రూపొందిస్తున్నది. 12 కోట్ల ముస్లిం ప్రజలను భారత జీవన విధానం నుంచి వేరుచేసి మత వైరుధ్యాలు సృష్టించి అధికారం కాపాడుకోవాలని ఆశిస్తే దేశ సమైక్యతకు సమగ్రతకు అనేక సవాళ్లు ఎదురవుతాయి. పొరుగున ఉన్న శ్రీలంకలో జాతుల పోరు వలన దశాబ్దాలుగా జరిగిన మారణహోమం నుంచి ఆ దేశం ఇంకా కోలుకోలేదు. కశ్మీర్‌లో కార్చిచ్చు ఆరకముందే పౌరసత్వ చట్టం తెచ్చి అగ్నికి ఆజ్యం పోశారు. పౌరసత్వ చట్టం రూపొందించడంలో కీలకపాత్ర పోషించిన వారిపైన ఆంక్షలు విధించడానికి అమెరికా చట్టసభలో ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# మగ్గిన భూగోళం

2019



జోసెఫ్ బెనెడిక్ట్

ప్రపంచవ్యాప్తంగా ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతున్నది. గత దశాబ్దకాలంగా ప్రభుత్వాలు నిరసనగళాలను అణిచివేసేందుకు అనేక ఎత్తుగడలకు పాల్పడుతున్నాయి. రాజకీయ సంస్కరణలు కావాలని, ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుచాలని కోరుతున్న వారిపై, నిరసన ఉద్యమకారులపై భద్రతాదళాలు విరుచుకుపడుతున్నాయి. పౌర సమాజాలకు విరాళాలు అందకుండా ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయి. వారిపై బురదజల్లే కార్యక్రమం సాగుతున్నది. 2019 సంవత్సరం కూడా ఇందుకు భిన్నంగా ఉండక పోవడం విషాదకరం. ఆసియా దేశాల్లో పౌరహక్కులకు భంగం కలుగుతున్నది. మీడియా సెన్సార్‌షిప్ సాగుతున్నది. ఉద్యమకారులు, పాత్రికేయులపై కేసులుపెట్టి వేధించ డం సాగుతున్నది. సివికస్ అనే సంస్థ ఇటీవల పీపుల్స్ పవర్ అండర్ అటాక్ అనే పేర 2019 పౌర హక్కుల వార్షిక నివేదికను విడుదల చేసింది. 196 దేశాల్లో ప్రాథమిక హక్కులకు సంబంధించిన పట్టికలో ఆయా దేశాలను స్థానాలను నిర్ణయిస్తుంది. గతేడాదితో పోలిస్తే, పౌరహక్కుల అణిచివేత పెరిగిపోయిందనీ, శాంతియు త సమావేశాలు, భావవ్యక్తీకరణపై దాడులు పెరిగాయని ఈ నివేదిక ద్వారా వెల్లడించింది. 2018లో 19 శాతం ప్రజానీకం అణిచివేత పరిస్థితుల్లో ఉండేది. ఇప్పుడు అణిచివేతకు గురవుతున్న జనాభా నలభై శాతానికి చేరింది.

2019 సంవత్సరంలో లక్షలాది మంది తమ హక్కుల పరిరక్షణ కోసం నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు. హాంకాంగ్ నిరసనలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. పాకిస్థాన్‌లో పష్తు జాతీయులు పాకిస్థాన్ ప్రభుత్వాన్ని హక్కుల కోసం నిలదీశారు. ఇండొనేషియాలో వివాదాస్పద క్రిమినల్ కోడ్‌కు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించారు. ప్రజలు నిరసనలు తెలిపినప్పుడు ప్రభుత్వం చర్చలకు దిగేబదులు అణిచివేతకు పూనుకుంటున్నది. ప్రపంచవ్యాప్తంగా 96 దేశాలప్రభుత్వాలు నిరసన వ్యక్తం చేసినవారిని నిర్బంధించాయి. ఊరేగింపులకు ఆటంకం కలిగించాయి. శాంతియుతంగా జరుపుకునే సమావేశాలకు అవరోధాలు కల్పించాయి. ఆసియాలో ఈ అణిచివేత పరిస్థితులు మరింత ప్రమాదకరంగా మారాయి. ఆసియా ఖండంలో 95 శాతం అణిచివేతలో మగ్గుతున్నారు. దక్షిణకొరియా, జపాన్ మాత్రమే ఇందుకు మినహాయింపు. తైవాన్ పరిస్థితి కూడా మెరుగ్గానే ఉన్నది.

చైనా ప్రధాన అణిచివేత దేశంగా కొనసాగుతున్నది. సోషల్‌మీడియాపై ఆంక్షలు సాగుతున్నాయి. తియాన్మన్ స్క్వేర్ ఊచకోత స్మారక దినం సందర్భంగా, హాంకాంగ్ నిరసనలపైనా సమాచారం వ్యాపించకుండా సెన్సార్‌షిప్‌కు పాల్పడ్డది. థాయిలాండ్‌లో సెన్సార్‌షిప్ భీకరంగా అమలవుతున్నది. మయన్మార్, ఆఫ్ఘనిస్థాన్, ఫిలిప్పీన్స్ దేశాల్లోనూ అణిచివేత సాగుతున్నది.

పద్దెనిమిది దేశాల్లో ప్రజాస్వామ్య, రాజకీయ హక్కులను అణిచివేయడానికి ప్రభుత్వాలు కఠినచట్టాలను సాధనంగా చేసుకుంటున్నాయి. పాత్రికేయులను పరువునష్టం దావాలతో వేధిస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో పాత్రికేయులను, విమర్శించేవారిని కఠినమైన డిజిటల్ సెక్యూరిటీ యాక్ట్‌కింద శిక్షిస్తున్నారు. వియెత్నాంలో అసమ్మతివాదులను జాతీయ భద్రతా చట్టాలతో వేధిస్తున్నారు. వందలాది మందిని నిర్బంధించారు. పాకిస్థాన్‌లో ప్రజలు నోళ్ళు మూయించడానికి ఉగ్రవాద వ్యతిరేకచట్టాలను వాడుతున్నారు. పౌరులపై నిఘా వేయడం, ప్రయాణాలపై నిషేధం, బురద జల్లడం, బెదిరింపులు, దాడులు సాగుతున్నాయి. అవినీతిని వ్యతిరేకించేవారిపై వ్యాపారవర్గం, ప్రభుత్వం ఉమ్మడిగా దాడికి పాల్పడుతున్నది.

ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామ్యమైన భారత్ ఒకప్పుడు చైనా ఆధిపత్యశక్తికి ప్రతిబంధకంగా గుర్తింపు కలిగి ఉండేది. కానీ ఇటీవలికాలంలో పౌర స్వేచ్ఛ తగ్గుతూ పోతున్నది. కఠిన దేశాల పట్టికలో కింది నుంచి రెండవ స్థానానికి చేరుకున్నది. క్రమంగా పాకిస్థాన్, ఇరాక్, టర్కీ తదితర దేశాల సరసన చేరింది. కొన్నేండ్లుగా మానవ హక్కుల కార్యకర్తలు, పాత్రికేయులు అణిచివేతకు గురవుతున్నారు. వీరిపై నేరస్థులుగా ముద్రవేసి శిక్షలు వేస్తున్నారు. ఒక్కోసారి వీరు ప్రాణాలను బలిపెట్టవలసి వస్తున్నది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవారిని కట్టడి చేసేందుకు ప్రభుత్వం విదేశీ విరాళాల నియంత్రణ చట్టాన్ని కూడా ఉపయోగిస్తున్నది. కశ్మీర్‌లో ప్రాథమిక హక్కులపై కూడా ఆంక్షలున్నాయి. వందలాదిమంది రాజకీయ కార్యకర్తలు నాయకులు నిర్బంధంలో ఉన్నారు. సమాచార కట్టడి కూడా సాగుతున్నది. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న వారిపై కూడా అణిచివేత సాగుతున్నది.

ఆసియా ప్రాంతమంతా విషాదభరితంగా కనిపించినప్పటికీ, ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించి విజయం సాధించారు. మాల్దీవ్స్‌లో పరువు నష్ట వ్యతిరేక చట్టాన్ని పౌర బృందాలు, పాత్రికేయులు ఎంతోకాలంగా వ్యతిరేకించారు. 2018లో ఏర్పడిన ప్రభుత్వం దానిని రద్దు చేసింది. మలేషియాలో అణిచివేత చట్టంగా గుర్తింపు పొందిన యాంటీ–ఫేక్ చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. హాంకాంగ్‌లో ప్రజల నిరసనలను టీవీలలో ప్రపంచమంతా చూసింది. పోలీసులు అత్యంత కఠినంగా అణిచివేత చర్యలు చేపట్టారు. అయినా ప్రజలు వెనుకకు తగ్గలేదు. చివరికి ప్రభుత్వం దిగివచ్చి చైనాతో పౌరుల అప్పగింత ఒప్పందాన్ని రద్దుచేసుకున్నట్టు ప్రకటించింది. కొత్త దశాబ్దిలోకి అడుగుపడుతున్న ప్రజలు ఇంకా ఎంతో మెరుగుపరుచుకోవలసి ఉన్నది. పౌర బృందాలు మళ్లా హక్కులను పొందేవిధంగా ప్రగతిశీల ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు ఒత్తిడి తేవాలె. ప్రజలు తమ భావ వ్యక్తీకరణ హక్కును కాపాడుకోవడానికి ఏర్పాట్లు చేసుకోవాలె. అన్నిరకాల సెన్సార్‌షిప్‌లను తొలిగించాలె. కఠినచట్టాలను తొలిగించడంలో, ప్రభుత్వాల జవాబుదారీతనాన్ని పెంచడంలోనూ పార్లమెంటేరియన్ల పాత్ర కీలకమైనది. దీనివల్ల పౌరహక్కుల ఉల్లంఘన తగ్గిపోతుంది.

(వ్యాస రచయిత కౌలాలంపూర్‌లోని ప్రపంచ పౌర భాగస్వామ్య సంఘటన - సివికస్‌లో మానవ హక్కుల పరిశోధకులు)

('ది డిప్లొమాట్' సౌజన్యంతో...)

మాల్దీవ్స్‌లో పరువు నష్ట వ్యతిరేక చట్టాన్ని పౌర బృందాలు, పాత్రికేయులు ఎంతోకాలంగా వ్యతిరేకించారు. 2018లో ఏర్పడిన ప్రభుత్వం దానిని రద్దుచేసింది. మలేషియాలో అణిచివేత చట్టంగా గుర్తింపు పొందిన యాంటీ-ఫేక్ చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. హాంకాంగ్‌లో ప్రజల నిరసనలను టీవీలలో ప్రపంచమంతా చూసింది. పోలీసులు అత్యంత కఠినంగా అణిచివేత చర్యలు చేపట్టారు. అయినా ప్రజలు వెనుకకు తగ్గలేదు.




దేశంలో అత్యంత ప్రమాదకరమైన టుక్డే టుక్డే గ్యాంగ్ ఇప్పుడు దేశంలో ఇద్దరు వ్యక్తులతోనే ఉన్నది. వారు దుర్యోధనుడు, దుశ్శాసనుడు. వీరిద్దరూ ఇప్పుడు బీజేపీలో ఉన్నారు. వారితో జాగ్రత్త!.

యశ్వంత్ సిన్హా




పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన ప్రదర్శనల్లో జాతీయ మువ్వన్నెల జెండా, మహాత్మాగాంధీ ఫొటో కనిపించాయి. కానీ సీఏఏ అనుకూల ప్రదర్శనల్లో మాత్రం జాతీయ జెండాతో పాటు, కాషాయ జెండాలున్నాయి. అంటే దానర్థం..!.

రాజ్‌దీప్ సర్దేశాయ్



ప్రధాని, రాష్ట్రపతి మధ్య వైరుధ్యాలు ప్రస్ఫుటమవుతున్నాయి. ఇది చాలా తీవ్ర విషయం. 2014 నుంచి మా ప్రభుత్వం ఎప్పుడూ ఎన్నార్సీ గురించి చర్చించలేదన్నాడు మోదీ. కానీ రాష్ట్రపతి మాత్రం మోదీ ప్రభుత్వం ఎన్నార్సీని అమలు చేసేందుకు నిర్ణయించిందని ప్రకటించారు!

సుధీంద్రకులకర్ణి



పాకిస్థాన్ వెళ్లిపోండి, టుక్డే టుక్డే గ్యాంగ్ లాంటి మాటలు రాజకీయ నాయకులు తమ విభేదాలను వెల్లడించటానికి ఉపయోగించే మాటలు కావు. ఈ మాటలను మీడియా మరింత మొరటుగా, విషపూరితంగా వాడకంలోకి తెచ్చింది.

బర్ఖాదత్

# ప్రజాస్వామ్యానికే ప్రమాదం

విశ్లేషణ



క్రిషాంక్ మన్నె

ప్రతీ ఆలోచన వెనుక ఒక ఆశయం, ఆ ఆలోచనను అనుసరించే ప్రక్రియలో కొన్ని ప్రధాన సూత్రాలు అసలైన ఉద్దేశాన్ని బయటపెడుతూ ఫలితాలనిస్తాయి. ఎన్‌పీఆర్–నేషనల్ పాపులేషన్ రిజిస్టర్, జాతీయ జనాభా పట్టిక ఒక అవసరమైన ప్రక్రియ. ఒక చోటు 6 నెలలు లేదా ఎక్కువ నివసించే ప్రతీ పౌరుని పేరు, తల్లిదండ్రుల పేర్లు, లింగ, పుట్టిన తేదీ సంవత్సరం, వైవాహిక స్థితి, జాతీయత, చిరునామా, వృత్తి, విద్యాభ్యాసం వంటి ప్రశ్నల వివరాలు సేకరించడం జరిగింది. వీటికి సంబంధించినంత వరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, అనుమానాలుండేవి కాదు. ఈ ప్రక్రియను యూపీఏ–2 ప్రవేశపెట్టి పదేండ్లకు ఒకసారి చేయడానికి శ్రీకారం చుట్టింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి 2014లో విభజన జరిగి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత తొలిరోజుల్లోనే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం సమగ్ర కుటుంబ సర్వే. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ ప్రక్రియను మొదలుపెట్టడానికి గల కారణాలను విశ్లేషించినప్పుడు స్పష్టంగా చెప్పారు. గతంలో జరిగిన సర్వేల్లో సరైన లెక్కలు ఉండకపోవడం, సమాచారం అందుబాటులోకి రాకపోవడం వల్ల ఎంతోమంది లబ్ధిదారులకు అన్యాయం జరుగుతున్నది. సంక్షేమ పథకాలు అందకపోవడంతో ఆ సర్వేలు తూతూ మంత్రంగానే మిగిలిపోయాయి. 2014లో తెలంగాణ ప్రభుత్వం అనుసరించిన సమగ్ర కుటుంబ సర్వే ఆశయం ఒక డాటా బ్యాంక్ ఏర్పరిచి, దానిని సరైన కార్యాచరణ, పథకాలను అమలుపరిచే విధానంతో, రీయింబర్స్‌మెంట్, రకరకాల పింఛన్లు, నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు విజయవంతంగా ప్రజలకు చేరాయి. దీంతోపాటు దేశవ్యాప్త మన్ననలను పొందిన రైతుబంధు, రైతు బీమా పథకాలు అసలైన లబ్ధిదారులకు చేరడానికి దోహదపడింది. ప్రజలు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనను స్వాగతించి సఫలం చేసి ఒకటేరోజులో సర్వే పూర్తిచేసి చరిత్రలో గుర్తుండేలా చేశారు.

అయితే 2014లో తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేపై కసరత్తు చేస్తున్న సమయంలో బీజేపీ నాయకులు కేంద్రాన్ని అడ్డుపెట్టుకొని చరిత్రాత్మక సర్వేను ఆపివేయాలని విశ్వప్రయత్నాలు చేశారు. అయినా సీఎం కేసీఆర్ ఏ మాత్రం వెనక్కి తగ్గలేదు. అప్పుడు మిత్రపక్షాలుగా ఉన్న తెలుగుదేశం పార్టీ ఎంపీలతో కలిసి బీజేపీ వారు అప్పటి హోం శాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు సమగ్ర కుటుంబ సర్వేను ఆపాలని వినతిపత్రం సమర్పించుకున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి అనిల్ గోస్వామి రాష్ట్ర ప్రభుత్వం సర్వేపై వివరాలు ఇవ్వాలని కోరారు.

అదే భారతీయ జనతా పార్టీ నేడు రకరకాల సర్వేలు, రిజిస్ట్రేషన్లకు ప్రయత్నాలు చేస్తున్నది. ఈ సర్వేలు, రిజిస్ట్రేషన్ల పట్ల దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. దానివెనుక బీజేపీ మార్క్ విడదీసే కుట్ర రాజకీయాలు ఉన్నాయి కాబట్టే ప్రజలు జాతీయ జనాభా పట్టికను (ఎన్‌పీఆర్), జాతీయ పౌరుల పట్టికను (ఎన్నార్సీ)లను అనుమానిస్తున్నారు. బహిరంగంగా వ్యతిరేకిస్తున్నారు. దానికితోడు ప్రధాని మోదీ, హోంశాఖా మంత్రి అమిత్ షాలు అబద్ధాలు మాట్లాడటం దేశ ప్రజలను అయోమయానికి, అనుమానానికి, భయానికి గురిచేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం పట్ల ఒక అపనమ్మకాన్ని ప్రజల్లో బలపరుస్తున్నాయి.

దేశవ్యాప్తంగా నిరసనలకు లొంగి ఒత్తిడిలో హోం మంత్రి అమిత్ షా జాతీయ జనాభా పట్టికకు జాతీయ పౌరుల పట్టికకు సంబంధం లేదన్నారు. రెండు వేర్వేరు అంశాలని కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో 26, నవంబర్ 2014 అప్పటి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిరణ్ రిజిజు జాతీయ పౌరుల పట్టిక (ఎన్నార్సీ)ను ప్రవేశపెట్టడంలో మొదటి మెట్టు జాతీయ జనాభా పట్టిక (ఎన్‌పీఆర్) అని ఏకంగా రాజ్యసభలోనే చెప్పడం అమిత్ షా మరిచారేమోనని ప్రజలు భావిస్తున్నారు.

కనీసం ప్రధాని మోదీ అయినా ప్రజలకు నమ్మకం కలిగించి వారి అపోహలను దూరం చేస్తారని ప్రజలు భావించారు. ఆయన ఇటీవల చేసిన ఉపన్యాసం శ్రద్ధగా దేశం మొత్తం వింటే, ఏకంగా రాజకీయాల కోసం ప్రధాన మంత్రి దేశ ప్రజలకు అబద్ధాలు చెప్పారు. ఒక దేశ ప్రధానినే స్వయంగా అబద్ధాలు మాట్లాడితే ఇంకా ప్రజలు ఎవ్వరిని నమ్ముతారు? మోదీ అక్రమ వలసదారులకు ఎలాంటి డిటెన్షన్ సెంటర్లు లేవని చెప్పి, సొంత హోం శాఖ సభలో ఎన్నోసార్లు మాట్లాడారు. ఖర్చుపై ఇచ్చిన లెక్కలు, డిటెన్షన్ సెంటర్లలో చనిపోయిన వారి సంఖ్య వంటి పార్లమెటులో అరడజన్ సమాధానాలు మరిచి సునాయాసంగా ప్రధాని నరేంద్ర మోదీ అబద్ధం చెప్పడం ప్రధాని పదవికే సిగ్గుచేటు. ఈరోజు ప్రజలు అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నమ్మడం లేదు. కేంద్రం ఎన్నార్సీ, ఎన్‌పీఆర్‌లను అమలుపరుస్తున్న వెనుక ఉన్న అజెండాను అనుమానిస్తున్నారు. ఇది కేవలం పౌరసత్వం, మతం మధ్యలో ఫోకస్ చేసి ముస్లింలను టార్గెట్ చేస్తున్నారని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యనే హోంశాఖ విడుదల చేసిన శాంపిల్ ప్రతుల్లో ఎన్‌పీఆర్‌కు సంబంధించిన ప్రశ్నల్లో 1.తల్లిదండ్రులు పుట్టిన తేదీ, ప్రదేశం 2.ముందు నివసించిన చిరునామా, 3.ఆధార్ కార్డు, 4.ఓటరు కార్డు, 5.మొబైల్ నంబర్ వంటి ప్రశ్నలున్నాయి. ఇలాంటి ప్రశ్నలేవి 2010లో జరిగిన ఎన్‌పీఆర్ ప్రక్రియలో లేవు నిరసనలు దేశవ్యాప్తంగా పెరుగుతూనే ఉన్నాయి. ప్రధానంగా రెండు అంశాలపై ఎక్కువ దృష్టిపెట్టడం జరుగుతుంది. ఒకటి, చొరబాటుదారులను ఏరివేయాలని జాతీయవాద చర్చ జరుగుతుంది. ఇంకొకటి ముస్లిం సంఘాలు ఇది వారి మతంపై దాడి అని భావిస్తూ నిరసనలు చేస్తున్నారు. అయితే , సీఏఏ, ఎన్‌పీఆర్, ఎన్ఆర్సీ కేవలం ముస్లింల సమస్యేనా? అలా అనిపించడం లేదు. ఈ దేశంలో జాతీయవాద–మతవాద చర్చల్లో, ఓట్ల కోసం సంఖ్యలో ఉండని ఒక్క భారీ సంఖ్య ఉన్నారు. ప్రతీ నగరంలో వారి అవసరం ఉంటుంది. వారే వలస కార్మికులు, వారుకూడా భారీ సంఖ్యలో ఎనార్సీ ప్రక్రియ బాధితులే.

2001లో కేంద్ర హోంశాఖ విడుదల చేసిన జనాభా లెక్కల్లో వలసదారుల సంఖ్య 31.45 కోట్లు. 2011లో ఆ సంఖ్య 45.36 కోట్లకు చేరింది. రిపోర్టు అధికంగా వలసదారులు గ్రామాల నుంచి పట్టణానికి 24.3 శాతం పనికోసం వెళ్తున్నారని స్పష్టంచేసింది. స్వల్పకాలిక పనుల కోసం దాదాపు 41.6 శాతం నిర్మాణం జరిగే వద్ద కూలీలుగా చేస్తుంటారు. ఇందులో 20 శాతం దళితులు 24 శాతం ఎస్టీలు రోజువారీ కూలీలుగా పనిచేస్తున్నారు. నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో నివసిస్తూ వీరు అవసరం వచ్చినప్పుడు ఒక నగరం నుంచి ఇంకో నగరం, రాష్ట్రాలు ప్రయాణం చేస్తునందున వారి వద్ద ఎలాంటి ఆధారాలు, డాక్యుమెంట్లు ఉండవు. వీరేకాదు, 2011 జనాభా లెక్కల ప్రకారం 1.77 మిలియన్ ప్రజలకు ఇళ్లు లేవు, పుట్‌పాత్‌లను ఇళ్లు చేసుకొని ఉంటున్నారు. అక్షరాస్యత ఇంకొక పెద్ద సమస్య, ఇవ్వన్నీ కారణాలు చర్చకు రాకపోవడం బాధాకరం. వీరందరు కూడా బలయ్యే అవకాశం ఉన్నది. ఇది కేవలం ముస్లిం సమస్యగా చూపించి మత రాజకీయాలు చేసే ప్రయత్నం జరుగుతున్నది. కానీ వాస్తవానికి ఇది ఇంకెందరి సమస్యనో. ఈ సమస్యను పరిష్కరించకుండా కేంద్రం ముందుకువెళ్లే ప్రయత్నంలో ప్రజలు ఎప్పటికీ ప్రభుత్వాలను నమ్మే పరిస్థితి లేకుండా చేస్తున్నది. ఒక ప్రధానమంత్రి, హోంమంత్రిని నమ్మలేకపోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు.

(వ్యాసకర్త: రిసెర్చ్ స్కాలర్, ఉస్మానియా యూనివర్సిటీ)

కనీసం ప్రధాని మోదీ అయినా ప్రజలకు నమ్మకం కలిగించి వారి అపోహలను దూరం చేస్తారని ప్రజలు భావించారు. ఆయన ఇటీవల చేసిన ఉపన్యాసం శ్రద్ధగా దేశం మొత్తం వింటే, ఏకంగా రాజకీయాల కోసం ప్రధాన మంత్రి దేశ ప్రజలకు అబద్ధాలు చెప్పారు. ఒక దేశ ప్రధానినే స్వయంగా అబద్ధాలు మాట్లాడితే ఇంకా ప్రజలు ఎవ్వరిని నమ్ముతారు? మోదీ అక్రమ వలసదారులకు ఎలాంటి డిటెన్షన్ సెంటర్లు లేవని చెప్పి, సొంత హోం శాఖ సభలో ఎన్నోసార్లు మాట్లాడారు. ఖర్చుపై ఇచ్చిన లెక్కలు, డిటెన్షన్ సెంటర్లలో చనిపోయిన వారి సంఖ్య వంటి పార్లమెటులో అరడజన్ సమాధానాలు మరిచి సునాయాసంగా ప్రధాని నరేంద్ర మోదీ అబద్ధం చెప్పడం ప్రధాని పదవికే సిగ్గుచేటు. ఈరోజు ప్రజలు అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నమ్మడం లేదు. కేంద్రం ఎన్నార్సీ, ఎన్‌పీఆర్‌లను అమలుపరుస్తున్న వెనుక ఉన్న అజెండాను అనుమానిస్తున్నారు. ఇది కేవలం పౌరసత్వం, మతం మధ్యలో ఫోకస్ చేసి ముస్లింలను టార్గెట్ చేస్తున్నారని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

Printed and Published by Damodar Rao Divakonda, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: Katta Shekar Reddy. Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.

epaper.ntnews.com

# రాజ్‌దీప్ సర్దేశాయ్ ఐఎస్ ఏజెంటా?

- ఆన్‌లైన్ పోల్ నిర్వహించిన బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ
- తీవ్రంగా మండిపడిన ఎడిటర్స్ గిల్డ్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** ప్రముఖ జర్నలిస్టు, ఎడిటర్స్ గిల్డ్ మాజీ అధ్యక్షుడు రాజ్‌దీప్ సర్దేశాయ్ 'ఇస్లామిక్ స్టేట్(ఐఎస్) ఉగ్రవాద సంస్థకు ప్రతినిధిగా ఉండాలా?' అంటూ బీజేపీ ఐటీ సెల్ అధ్యక్షుడు అమిత్ మాలవీయ ఆన్‌లైన్ పోల్ నిర్వహించారు. దీనిపై ఎడిటర్స్ గిల్డ్ శనివారం తీవ్రంగా మండిపడింది. వెంటనే ఈ పోల్‌ను ఉపసంహరించుకోవాలని, మాలవీయను గట్టిగా హెచ్చరించాలని బీజేపీని డిమాండ్ చేసింది. మాలవీయ శుక్రవారం ట్విట్టర్‌లో ఈ పోల్ నిర్వహించగా, ఈ చర్య అత్యంత గర్హనీయమైనదిగా ఎడిటర్స్ గిల్డ్ పేర్కొన్నది. 'ట్విట్టర్‌లో చేపట్టిన ఈ పోల్ అభ్యంతరకరమైనది. సీనియర్ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ సమగ్రతను, దేశభక్తిని ప్రశ్నించేలా ఉన్నది' అని ఓ ప్రకటనలో చెప్పింది. అసమ్మతి గళాలను అవమానించకుండా, ఆరోగ్యకరమైన చర్చలను ఆహ్వానించే విషయంలో బీజేపీ వైఖరిని ప్రశ్నించింది. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ సైతం మాలవీయ చర్యను ఖండించారు. తనకు లభించిన మద్దతు పట్ల రాజ్‌దీప్ సంతోషం వ్యక్తం చేశారు. మాలవీయపై తాను ఎలాంటి ద్వేషం పెంచుకోనని ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు.



దారాపురి కుటుంబసభ్యులను పరామర్శించడానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ప్రియాంక



దారాపురి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ప్రియాంక





మొగదిషులో పేలుడు అనంతరం భీతావహంగా మారిన ప్రాంతం

# సోమాలియాలో నరమేధం

## రాజధాని మొగదిషులో ఉగ్రదాడి

### అత్యంత రద్దీగా ఉండే సెక్యూరిటీ చెక్‌పాయింట్ వద్ద ట్రక్కు బాంబుపేలుడు

### 78 మంది దుర్మరణం.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

**మొగదిషు, డిసెంబర్ 28:** సోమాలియా రాజధాని మొగదిషులో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. అత్యంత రద్దీగా ఉండే సెక్యూరిటీ చెక్‌పాయింట్ వద్ద శనివారం ఉదయం ట్రక్కు బాంబు పేలుడుకు పాల్పడ్డారు. ఈ ఘటనలో కనీసం 78 మంది మృతి చెందినట్లు, 70 మంది గాయపడ్డట్టు అధికారులు వెల్లడించారు. అయితే, ఉగ్రదాడిలో కనీసం 90 మంది చనిపోయారని, 70 మంది గాయపడ్డారని ఆమిన్ అనే ప్రైవేట్ అంబులెన్స్ సర్వీసు డైరెక్టర్ అబ్దుల్‌ఖాదిర్ అబ్దిరహమాన్ హాజి తెలిపారు. పేలుడు తీవ్రత భారీగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. సెక్యూరిటీ చెక్‌పాయింట్ కావడం, పన్ను వసూలు కార్యాలయం కూడా అక్కడే ఉండటంతో ఆ సమయంలో రద్దీ ఎక్కువగా ఉన్నది. పేలుడు పదార్థాలు ఉన్న ట్రక్కు.. యూనివర్సిటీ విద్యార్థులు ప్రయాణిస్తున్న బస్సును ఢీకొట్టడంతో మృతుల్లో ఎక్కువ సంఖ్యలో స్థానిక యూనివర్సిటీ విద్యార్థులు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఉదయం వేళ రద్దీ ఎక్కువగా ఉంటున్నదని గమనించిన ఉగ్రవాదులు చెక్‌పాయింట్ వద్ద బాంబులను పేల్చినట్టు పోలీసులు గుర్తించారు. 'ఉగ్రదాడిలో కచ్చితంగా ఎంతమంది చనిపోయారన్న విషయాన్ని త్వరలోనే ప్రకటిస్తాం. అయితే, మృతుల సంఖ్య ఎక్కువగానే ఉండే అవకాశం ఉన్నది. చనిపోయిన వాళ్లలో ఎక్కువ మంది యూనివర్సిటీ విద్యార్థులు, సాధారణ పౌరులే' అని ఓమర్ మహమూద్ పేర్కొన్నారు. ఘటన జరిగిన అనంతరం క్షతగాత్రులను సమీప దవాఖానలకు తరలించారు. గాయపడిన వాళ్లకు రక్తాన్నివ్వడానికి మొగదిషు వాసులు పెద్దెత్తున ముందుకొచ్చారు. ఈ దుశ్చర్యను దేశ అధ్యక్షుడు అబ్దుల్లాహి మహమ్మద్ ఖండించారు. ఈ దాడికి బాధ్యత వహిస్తూ ఇంతవరకు ఏ ఉగ్రవాద సంస్థ కూడా ప్రకటన విడుదల చేయలేదు. అయితే సోమాలియా ప్రభుత్వానికి వ్యతిరేకంగా అల్‌ఖైదా అనుబంధ సంస్థ అల్-షబాబ్ గత దశాబ్దకాలంగా ఉగ్రదాడులకు తరుచూ పాల్పడుతున్నది. రెండేండ్ల క్రితం జరిగిన భారీ ట్రక్కు బాంబు పేలుడులో దాదాపు 512 మందికిపైగా మరణించగా, 295 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# ఇది నోట్ల రద్దు-2

- పెద్ద నోట్ల రద్దు కంటే ఎన్నార్సీ, ఎన్పీఆర్‌తో అధిక నష్టం
- కాంగ్రెస్ నేత రాహుల్ విమర్శలు
- స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకోనివారు జాతీయవాదం గురించి మాట్లాడుతున్నారు: ప్రియాంక
- పార్టీ 130వ దినోత్సవం సందర్భంగా సీఏఏ, ఎన్నార్సీ,ఎన్పీఆర్‌లకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసనలు





అసోంలోని గువాహటిలో నిర్వహించిన సభకు హాజరైన జనాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** జాతీయ పౌర జాబితా (ఎన్నార్సీ), జాతీయ జనాభా పట్టిక (ఎన్పీఆర్), పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)లపై అధికార బీజేపీపై కాంగ్రెస్ విరుచుకుపడింది. పార్టీ 130వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయా రాష్ట్రాల రాజధానుల్లో 'దేశాన్ని కాపాడండి, రాజ్యాంగాన్ని పరిరక్షించండి' అంటూ కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీలు నిర్వహించాయి. సీఏఏకు వ్యతిరేకంగా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న అసోం, ఉత్తరప్రదేశ్‌లలో నిర్వహించిన ర్యాలీల్లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ పాల్గొన్నారు.స్వాతంత్ర్యోద్యమంలో ఎలాంటి భాగస్వామ్యం లేని వారు (ఆరెస్సెస్‌ను ఉద్దేశించి) జాతీయవాదం పేరిట ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నారని విమర్శించారు. ఎన్నార్సీ, ఎన్పీఆర్‌ను నోట్లరద్దు-2గా అభివర్ణించిన రాహుల్‌గాంధీ.. అవి నోట్ల రద్దు కంటే విపత్కరమైనవని ధ్వజమెత్తారు. అసోంలోని గువాహటిలో పార్టీ శ్రేణులు నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రం, రాష్ట్రంలోని బీజేపీ విధానాలతో అసోం మళ్లీ హింసామార్గం వైపు మళ్లే ప్రమాదం తలెత్తిందని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న యువతపై కాల్పులు జరుపడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. దేశంలో బీజేపీ ఎక్కడ అడుగుపెట్టినా అక్కడ విద్వేషం, హింస, ప్రజల మధ్య చిచ్చు నెలకొంటాయని ధ్వజమెత్తారు. అసోం ప్రజల సంస్కృతి, గుర్తింపుపై బీజేపీ, ఆరెస్సెస్ దాడిని అనుమతించబోమన్నారు. అసోంలో ఆరెస్సెస్ చెడ్డీవాలా పాలన సాగబోదన్నారు. ఆందోళన సందర్భంగా రాష్ట్రంలో ఐదుగురు మృత్యువాతపడడం బాధాకరమని, ఆ కుటుంబాలను తాను పరామర్శిస్తానని పేర్కొన్నారు. నల్లధనాన్ని వెనక్కి తీసుకొస్తానని ప్రధాని మోదీ చెప్పారని, కానీ అందుకు బదులుగా తన మిత్రులైన పారిశ్రామిక వేత్తలకు రూ.3.5 లక్షల కోట్లు కట్టబెట్టారన్నారు.

**జాతీయవాదం పేరిట భయాందోళనలు సృష్టిస్తున్నారు...**

యూపీలోని లక్నోలో నిర్వహించిన ర్యాలీలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ సర్కారును పరోక్షంగా బ్రిటిష్ పాలనతో పోల్చారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో దేశం ఏ భావజాలంపైనైతే పోరాడిందో ప్రస్తుతం అలాంటి భావజాలంపైనే మనం పోరాటం చేస్తున్నామని పేర్కొన్నారు. 'దేశం ప్రమాదంలో ఉన్నది. దీనిపై మనం గొంతెత్తకపోతే, మనం పిరికిపందల కిందే లెక్క' అని పేర్కొన్నారు.

- ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, ఏకే ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు, 1885లో కాంగ్రెస్ ఆవిర్భావానికి బీజం పడిన మహారాష్ట్రలోని క్రాంతిమైదాన్ సమీపంలోఉన్న తేజ్‌పాల్ హాల్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే పార్టీ జెండాను ఆవిష్కరించారు.
- కేరళలోని తిరువనంతపురంలో కాంగ్రెస్ మహా ర్యాలీ నిర్వహించింది. ఇందులో కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం పాల్గొన్నారు.
- రాజస్థాన్‌లో జైపూర్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆ రాష్ట్ర సీఎం అశోక్ గెహ్లాట్ బీజేపీపై విరుచుకుపడ్డారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిషర్లకు ఇన్ఫార్మర్లుగా వ్యవహరించిన వారు నేడు కాంగ్రెస్ వారసత్వాన్ని ప్రశ్నిస్తున్నారని ధ్వజమెత్తారు.

# పోలీసులు నాపై దాడిచేశారు

- గొంతుపట్టుకుని కిందకు తోశారు
- ప్రియాంకాగాంధీ ఆరోపణలు
- దాడిని ఖండించిన కాంగ్రెస్
- యూపీలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్
- ఆరోపణలు అవాస్తవం: యూపీ పోలీసులు



చుట్టుముట్టిన పోలీసుల మధ్యలో ప్రియాంకాగాంధీ

**లక్నో, డిసెంబర్ 28:** ఉత్తరప్రదేశ్ పోలీసులు తనపై చేయిచేసుకున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ సంచలన ఆరోపణలు చేశారు. గొంతు పట్టుకుని కిందకు తోశారని పేర్కొన్నారు. సీఏఏ వ్యతిరేక నిరసనల సందర్భంగా అరెస్టయి ప్రస్తుతం జైల్లో ఉన్న విశ్రాంత ఐపీఎస్ అధికారి దారాపురి కుటుంబ సభ్యులను శనివారం సాయంత్రం భారీ హైడ్రామా నడుమ ఆమె పరామర్శించారు. దారాపురి నివాసానికి వెళ్తుండగా లక్నోలోని లోహియా క్రాస్ వద్ద ప్రియాంక వాహనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె వాహనం దిగి పార్టీ కార్యకర్తకు చెందిన ద్విచక్రవాహనంపై బయల్దేరారు. ఆ తర్వాత కూడా పోలీసులు అడ్డుకోవడంతో కాలినడకన వెళ్లేందుకు యత్నించారు. ఈ సందర్భంగా పోలీసులు తనతో అనుచితంగా వ్యవహరించారని ప్రియాంక ఆరోపించారు. దారాపురి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. 'అడ్డుకునేందుకు వారికి హక్కు లేదు. ఒక వేళ నన్ను అరెస్ట్ చేయాలనుకుంటే చేయవచ్చు' అని పేర్కొన్నారు. తనపై జరిగిన దాడిని ఆమె విలేకరులకు వివరించారు. 'దారాపురి నివాసానికి వెళ్తుండగా, అకస్మాత్తుగా పోలీస్ వాహనం మాకు అడ్డు వచ్చింది. మేం వెళ్లడానికి వీల్లేదని పోలీసులు అడ్డుకున్నారు. ఎందుకని ప్రశ్నించగా.. ముందుకువెళ్లడానికి అనుమతించబోమని బదులిచ్చారు. నేను వాహనం దిగి నడవడం మొదలుపెట్టా. పోలీసులు నన్ను చుట్టుముట్టారు. ఒక మహిళా పోలీసు నా గొంతు పట్టుకుంది. మరో పోలీసు నన్ను కిందకు నెట్టివేసింది. ఇంకో పోలీసు నా మెడ పట్టుకుని పైకి లేపింది. అయితే నేను నిశ్చయించుకున్నా. పోలీసు అణచివేతకు గురైన ప్రతి పౌరుడి తరపున నిలబడాలని. ఇది నా సత్యాగ్రహం' అని ప్రియాంక పేర్కొన్నారు. పోలీస్ చర్యతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిందని ఆమె మండిపడ్డారు. 'వారు ఇదంతా చేయాల్సిన అవసరం లేదు. మమ్మల్ని ఎందుకు అడ్డుకున్నారో దేవుడికే తెలియాలి. ఇది ఎస్పీజీతో సమస్య కాదు. యూపీ పోలీసులతో సమస్య. మమ్మల్ని అడ్డుకోవడానికి కారణమేంటి? ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పిరికితనంతో వ్యవహరిస్తున్నది. నేను కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిని. రాష్ట్రంలో నేను ఎక్కడికి వెళ్లాలో ప్రభుత్వం నిర్ణయించలేదు. నేను శాంతియుతంగా వెళ్తున్నాను. నా పర్యటన గురించి ఎవరికీ చెప్పలేదు. ముగ్గురి కంటే మించి నా వెంట లేరు. నన్ను అడ్డుకునే హక్కు వారికి లేదు' అని ధ్వజమెత్తారు. మరోవైపు, ప్రియాంక ఆరోపణలు అవాస్తవమంటూ లక్నో సీఐ అర్చనా సింగ్ తోసిపుచ్చారు. కాగా, ప్రియాంకపై దాడిని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. ఆ పార్టీ నేత సుస్మితాదేవ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. యూపీలో గూండారాజ్యం నడుస్తున్నదని, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్‌చేశారు. మరోవైపు, లక్నో సీఐ.. ప్రియాంక భద్రతా సిబ్బందిని బెదిరించారని ఆరోపిస్తూ ప్రియాంక కార్యాలయం సీఆర్పీఎఫ్ వీఐపీ సెక్యూరిటీ ఇంచార్జికి ఫిర్యాదుచేసింది. ఆ పోలీస్ అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసింది.

## వరంగల్‌లో ముస్లింల భారీ ర్యాలీ

**రెడ్డికాలనీ (వరంగల్):** సీఏఏ, ఎన్పీఆర్, ఎన్నార్సీకి వ్యతిరేకంగా ముస్లిం రబ్తా కమిటీ ఆధ్వర్యంలో శనివారం వరంగల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల నుంచి జక్రియ ఫంక్షన్ హాల్ వరకు ఈ ర్యాలీ సాగింది. అనంతరం జక్రియ హాల్లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం రబ్తా కమిటీ వరంగల్ అధ్యక్షులు ఖుస్రు షాషా మాట్లాడుతూ.. మతాల మధ్య చిచ్చుపెడుతున్న ప్రధాని మోదీని మూడేండ్లలో ఇంటికి పంపిస్తామని చెప్పారు. హిందువులను ముస్లింలను వేరుచేసే కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## పాక్‌కు వెళ్లిపొండి!

### నిరసనకారులపై ఎస్పీ వివాదాస్పద వ్యాఖ్యలు

**మీరట్:** ఆందోళనకారులపై యూపీలోని మీరట్ ఎస్పీ అఖిలేశ్ నారాయణ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. నిరసనకారులను ఉద్దేశిస్తూ.. 'మీకు ఈ దేశంలో ఉండటం నచ్చకుంటే పాక్‌కు వెళ్లిపోండి. ఇక్కడ తింటూ పరాయి దేశాన్ని పొగుడుతారా?' అని ఆయన వ్యాఖ్యానించిన వీడియో బయటకు వచ్చింది.. బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న అధికారి ఇలాంటి పదాలు వాడటం సరికాదని ప్రియాంకా గాంధీ విమర్శించారు. కొందరు యువకులు పాక్ అనుకూల నినాదాలు చేయడం వల్లే అలా మాట్లాడానని ఎస్పీ వివరణిచ్చారు.

# వెయ్యిమందిపై కేసులు

- యూపీలోని అలీగఢ్ వర్సిటీ విద్యార్థులపై పోలీసుల ఎఫ్ఐఆర్
- ఇప్పటికే దాదాపు 1300 మందిపై కేసులు
- దేశవ్యాప్తంగా కొనసాగుతున్న సీఏఏ వ్యతిరేక నిరసనలు

**అలీగఢ్:** పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ యూనివర్సిటీకి(ఏఎంయూ) చెందిన దాదాపు వెయ్యి మంది విద్యార్థులపై ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కేసులు నమోదు చేసింది. ఈ నెల 15న వర్సిటీ ఆవరణలో హింసకు పాల్పడటం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నారని అందులో పేర్కొన్నది. వర్సిటీకి చెందిన సుమారు 1300 మందిపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేశారు.

**రూ.6 లక్షల పరిహారం చెల్లించిన స్థానికులు**

యూపీలో బులంద్‌షహర్‌లో ఇటీవల జరిగిన హింసలో ఓ పోలీస్ వ్యాన్‌ను తగులబెట్టారు. ప్రభుత్వ ఆదేశం మేరకు అప్పర్‌కోట్ ప్రాంతానికి చెందిన స్థానికుల బృందం కలెక్టర్‌ను కలిసి రూ.6.27 లక్షల పరిహారం అందజేసింది.

- యూపీ బాటలో నడువాలని కర్ణాటక ప్రభుత్వం యోచిస్తున్నది. మంగళూరులో ఈ నెల 19న చెలరేగిన హింసలో భారీగా ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమయ్యాయి. వీటి పరిహారాన్ని నిరసనకారుల నుంచి వసూలు చేస్తామని, కర్ణాటక బీజేపీ శాఖ ట్వీట్ చేసింది. మరోవైపు మంగళూరు హింసలో మరణించిన ఇద్దరి కుటుంబాలకు తృణమూల్ కాంగ్రెస్ రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించింది.
- సీఏఏకు వ్యతిరేకంగా చెన్నైలో 'తమిళనాడు తౌహీద్ జమాత్' ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. వేలాది మంది తమ కుటుంబసభ్యులతో సహా ఈ నిరసనలో పాల్గొన్నారు.
- సీఏఏ, ఎన్నార్సీ, ఎన్పీఆర్‌కు అనుకూలంగా జపాన్ రాజధాని టోక్యోలోని భారత రాయబార కార్యాలయం ముందు ప్రదర్శన జరిగింది. ఈ చట్టాల లక్ష్యాలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని పలువురు ప్రవాస భారతీయులు పిలుపునిచ్చారు.
- కేరళలోని పతనంతిట్ట జిల్లా కోజెన్‌చెర్రిలోని మార్థోమా చర్చిలో కొందరు యువతులు హిజబ్ ధరించి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

**కావాలంటే నన్ను చంపండి**

యూపీలోని ఫిరోజాబాద్‌లో ఈ నెల 20న ఆందోళనకారులు అజయ్‌కుమార్ అనే కానిస్టేబుల్‌పై దాడిచేస్తుండగా పక్కనే మసీదులో పనిచేస్తున్న ఖాదిర్ అడ్డుకున్నారు. 'ముందు నన్ను చంపిన తర్వాతే ఆయన దగ్గరికి వెళ్లండి' అంటూ అడ్డుగా నిలబడ్డారు.



తమిళ నాడులో తౌహిద్ జమాత్ ఆధ్వర్యంలో సీఏఏకు వ్యతిరేకంగా జరిగిన భారీ ర్యాలీ

# కొత్త శిఖరాలకు సైన్స్

- తొలిసారిగా కృష్ణబిలం ఫొటో
- నిర్జీవ కణాల్లోకి మళ్లీ జీవం
- మూడువారాలపాటు జీవించిన కోతి కృత్రిమ పిండం
- సూపర్ కంప్యూటర్లనే తలదన్నే క్వాంటం కంప్యూటర్

**సైన్స్.. ఆది, అంతం లేని అద్భుతాల గని. నిరంతరం నవ్య ఆవిష్కరణలతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తుంది. విశ్వ రహస్యాలను శోధిస్తుంది. అందుకే ఏటికేడు సైన్స్ పరిశోధనలు కొత్త శిఖరాలను అందుకుంటున్నాయి. మరో నాలుగు రోజుల్లో నూతన ఏడాది ఆరంభమవుతున్న నేపథ్యంలో 2019 సంవత్సరంలో సైన్స్ పరిశోధనలను ఓసారి నెమరువేసుకుంటే.. మొట్టమొదటిసారిగా కృష్ణబిలం ఫొటోను తీసి అంతరిక్ష రంగంలో అపూర్వ విజయం సాధించడం నుంచి.. ప్రయోగశాలలో కృత్రిమ పిండాన్ని మూడువారాలపాటు పెంచి చరిత్రకెక్కడంతోపాటు భవిష్యత్తులో సాంకేతిక పరిజ్ఞాన స్వరూపాన్నే మార్చేయగల క్వాంటం కంప్యూటర్‌ను తయారుచేయడం వరకు ఎన్నో విశిష్ట ఆవిష్కరణలకు ఈ ఏడాది వేదికైంది.**





## నెరవేరిన దశాబ్దాల కల



కృష్ణబిలం(బ్లాక్ హోల్).. దశాబ్దాలుగా శాస్త్రవేత్తలకు అందని ద్రాక్ష. ఊహకందని స్థాయిలో గురుత్వాకర్షణ శక్తి కలిగి, కాంతి సహా ఏ పదార్థాన్నైనా తనలోకి శోషించుకోగల సామర్థ్యం ఉన్న ఈ కృష్ణబిలాలను మొదట్లో ఊహగానే భావించినా.. క్రమంగా వాటి ఉనికి వాస్తవమేనని తెలిసింది. అయితే నిర్ధారించే ఆధారాలు దొరకలేదు. ఈ ఏడాది ఏప్రిల్‌లో 'ఈవెంట్ హారిజన్ టెలిస్కోప్' అనే శాస్త్రవేత్తల బృందం తొలిసారిగా కృష్ణబిలం ఫొటోను తీసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రేడియో టెలిస్కోప్‌ల నుంచి వచ్చిన సమాచారాన్ని విశ్లేషించి.. దాదాపు పదేండ్ల పరిశోధన అనంతరం 5.4 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న 'మెస్సియర్-87' అనే నక్షత్రమండలంలో ఓ కృష్ణబిలం ఉన్నట్టు గుర్తించి దాని ఫొటోను తీసింది.

**■ చంద్రుడిపైకి చాంగే-4**

2019 జులై 20తో మనిషి చంద్రుడిపై పాదం మోపి 50 ఏండ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంలోనే అంతరిక్ష పరిశోధనల్లో మరో మైలురాయి పడింది. ఈ ఏడాది జనవరిలో చైనాకు చెందిన చాంగే-4 వ్యోమనౌక మొట్టమొదటిసారిగా చంద్రుడి ఉపరితలంపై చీకటి ప్రాంతంలో దిగింది. మరోవైపు చంద్రుడిపై సురక్షితంగా దిగేందుకు ఇజ్రాయెల్, భారత్ (చంద్రయాన్-2లోని విక్రమ్) చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

**■ అంగారకుడి ప్రకంపనలు**


అంగారకుడిపై పరిశోధనలు జరుపుతున్న నాసాకు చెందిన 'ఇన్‌సైట్' ల్యాండర్ ఈ ఏడాది ఏప్రిల్‌లో మొట్టమొదటిసారిగా 'మార్స్‌క్వేక్స్'ను(అంగారకుడిపై వచ్చే ప్రకంపలు)నమోదుచేసింది.ఇన్నాళ్లూ గాలివల్ల ఉపరితలం పైపొరల్లో కలిగిన కదలికలను మాత్రమే గుర్తించామని, ఉపరితలం లోతుల్లోనుంచి వచ్చిన ప్రకంపలను మొట్టమొదటిసారిగా గుర్తించినట్టు నాసా ప్రకటించింది.

## కణాలను మళ్లీ బతికించారు

ఈ ఏడాది ప్రయోగశాలల్లో అనేక అద్భుతాలు నమోదయ్యాయి. అమెరికాలోని యేల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన శాస్త్రవేత్తలు.. 32 పందులు చనిపోయిన నాలుగు గంటల తర్వాత వాటి మెదడులోని కణాల్లో తిరిగి జీవం తీసుకొచ్చారు. ఇది మెదడు సంబంధ వ్యాధుల్లో, బ్రెయిన్ డెడ్‌పై పరిశోధనల్లో సరికొత్త మైలురాయిగా నిలిచింది. తాము రూపొందించిన 'బ్రెయిన్ ఎక్స్' అనే పరికరం ద్వారా చనిపోయిన మెదడు కణాలకు ఆక్సిజన్, రక్తం సరఫరాను పునరుద్ధరించగలిగామని శాస్త్రవేత్తలు చెప్పారు.

**■ కృత్రిమ పిండాల వృద్ధిలో మరో విజయం**

ప్రయోగశాలలో కృత్రిమ పిండాలను సృష్టించి మూడు వారాల వరకు పోషించవచ్చని అమెరికాకు చెందిన మిచిగాన్ యూనివర్సిటీ పరిశోధకులు నిరూపించారు. ఇదో రికార్డు. వారు ఈ ఏడాది సెప్టెంబర్‌లో కోతుల పిండాలపై ఈ ప్రయోగాన్ని జరిపి విజయవంతమయ్యారు. గతంలో ప్రైమేట్స్ పిండాలను ప్రయోగశాలలో సృష్టించినా ఎక్కువ కాలం వృద్ధి చెందలేదు.



**■ కార్బన్ రింగ్ ఆవిష్కరణ**

వృత్తాకార కార్బన్ లేదా కార్బన్ రింగ్.. ప్రపంచవ్యాప్తంగా అనేక మంది రసాయన శాస్త్రవేత్తలు దాదాపు 50 ఏండ్లుగా కంటున్న కల. ఒక కార్బన్ పరమాణువు అనేక ఇతర పరమాణువులతో బంధం ఏర్పరుచుకోగలదు. అందుకే మనకు కార్బన్ అనేక రూపాల్లో దొరుకుతుంది. వీటి నిర్మాణం సంక్లిష్టంగా ఉంటుంది. అయితే కార్బన్ పరమాణువును కేవలం మరో రెండు కార్బన్ పరమాణువులతో జతచేసి 'వృత్తాకార' నిర్మాణాన్ని ఆవిష్కరించాలని శాస్త్రవేత్తలు ఎన్నో ఏండ్లుగా పరిశోధనలు చేస్తున్నారు. బంధన శక్తి తక్కువగా ఉండటంతో ప్రయోగాలు విఫలమవుతూ ఉన్నాయి. తాజాగా అమెరికాకు చెందిన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, ఐబీఎం సంస్థకు చెందిన పరిశోధకులు అటామిక్ ఫోర్స్ మైక్రోస్కోప్ సాయంతో దీర్ఘకాలం పాటు నిలిచి ఉండే వృత్తాకార కార్బన్‌ను ఆవిష్కరించి చరిత్ర సృష్టించారు.



## క్వాంటం కంప్యూటర్ సృష్టి

సాంకేతిక రంగంలో అగ్రగామి సంస్థ గూగుల్.. ఈ ఏడాది అక్టోబర్‌లో మొట్టమొదటి క్వాంటం కంప్యూటర్‌ను ఆవిష్కరించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. దీనికి 'సైకమోర్' అని పేరుపెట్టింది. ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన కంప్యూటర్. సామర్థ్యంలో సూపర్ కంప్యూటర్ల కన్నా లక్షల రెట్లు మెరుగైనది. ప్రపంచంలోనే శక్తివంతమైన సూపర్ కంప్యూటర్ పదివేల ఏండ్లపాటు కష్టపడితే తప్పు చేయలేని లెక్కలను సైకమోర్ కేవలం 200 సెకన్లలో సాధించింది. సైకమోర్ ఆవిష్కరణలో కాలిఫోర్నియా యూనివర్సిటీ కూడా పాలుపంచుకున్నది.

**■ మనిషిని గెలిచిన కృత్రిమ మేధస్సు**

ఈ ఏడాది జూలైలో మొట్టమొదటిసారిగా కృత్రిమ మేధస్సు.. మానవ మేధస్సును జయించింది. అమెరికాలోని కార్నెజీ యూనివర్సిటీ పరిశోధకుల బృందం ఫేస్‌బుక్ సహకారంతో 'ప్లురిబస్' అనే కృత్రిమ మేధస్సును రూపొందించింది. జూలైలో టెక్సాస్‌లో నిర్వహించిన పోకర్ పోటీలో.. ప్రపంచంలోని టాప్-6 ఆటగాళ్లను ప్లురిబస్ ఓడించింది.

ఎన్నార్సీ నిరసనలను వ్యతిరేకిస్తూ ఆర్మీ జనరల్ మాట్లాడటం సిగ్గుచేటు. బిపిన్ రావత్ జీ.. మీరు సైన్యానికి అధిపతి. మీరు మీ పని చూసుకోండి. మీ ఆలోచనల ప్రకారం యుద్ధం చేయండి. రాజకీయ నేతలు ఏం చేయాలో మాకు తెలుసు. మేము దేశ రాజకీయాలను చూసుకుంటాం.

**– పీ చిదంబరం, కాంగ్రెస్ నేత**

'మనం దేశానికి సేవ చేస్తున్నామే తప్ప రాజకీయ పార్టీలకు కాదు' అనే నియమం సైన్యంలో దశాబ్దాలుగా ఉన్నది. దీనిని రావత్ పాటించాలి. అత్యున్నత హోదాలో ఉన్న వ్యక్తి రాజకీయాల గురించి మాట్లాడటం తగదు.

**– అడ్మిరల్ ఎల్ రామ్‌దాస్, నౌకాదళ మాజీ అధిపతి**

గిరిజన పాఠశాలల్లో కూడా ఇంగ్లిష్ మీడియంలో బోధన సాగించడం సిగ్గుచేటు. మాతృభాష ద్వారా మాత్రమే విజ్ఞానాన్ని సంపాదించడం సాధ్యం. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఇంగ్లిష్ చదువుల మాయలో పడొద్దు. హిందీని జాతీయ భాష చేయాలి. హిందీని పలుకడంలో తప్పులు దొర్లే అవకాశమే లేదు.

**—బాలచంద్ర నెమడే, జ్ఞాన్‌పీఠ అవార్డు గ్రహీత, మరాఠీ రచయిత**

మన దేశంలో అత్యంత ప్రమాకరమైన తుక్డే.. తుక్డే గ్యాంగ్‌గా ఇద్దరికే పేరున్నది. వారే దుర్యోదనుడు, దుశ్శాసనుడు. ఇప్పుడు వారిద్దరూ బీజేపీలోనే ఉన్నారు. వారిపట్ల జాగ్రత్తగా ఉండాలి. (మోదీ-అమిత్‌షాను ఉద్దేశించి)

**– యశ్వంత్ సిన్హా, కేంద్ర మాజీ మంత్రి**

# ఎండీఆర్ చార్జీల్లేవ్

- జనవరి 1 నుంచి రూపే, యూపీఐ చెల్లింపులకు వర్తింపు
- నగదు రహిత లావాదేవీలకు ఊతం
- కొనుగోలుదారులకు, వ్యాపారులకు లాభం
- ప్రకటించిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** నగదు రహిత లావాదేవీలకు కేంద్ర ప్రభుత్వం మరింత ఊతమిచ్చింది. రూపే, యూపీఐ ద్వారా చేసే చెల్లింపులపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ల (ఎండీఆర్) ఫీజులను వచ్చే నెల నుంచి రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. శనివారం ఇక్కడ ప్రభుత్వ రంగ బ్యాంకుల అధిపతులు, ప్రైవేట్ రంగ బ్యాంకుల సారథులు, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ వ్యాపారులు, వినియోగదారులు ఇంకెంతో కాలం ఎండీఆర్ చార్జీలను భరించనవసరం లేదన్నారు. జనవరి 1 నుంచి వీటిని ఎత్తివేస్తున్నట్లు స్పష్టం చేశారు. రూపే, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా జరిగే లావాదేవీలకు ఎండీఆర్ చార్జీలు వర్తించవని పేర్కొన్నారు. ఈ మేరకు రెవిన్యూ శాఖ త్వరలోనే ఓ అధికారిక ప్రకటన చేస్తుందని వివరించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ), బ్యాంకులు ఈ భారాన్ని భరిస్తాయన్నారు. త్వరలోనే ఈ నిర్ణయాన్ని ప్రోత్సహించేలా అన్ని బ్యాంకులు.. రూపే డెబిట్ కార్డులు, యూపీఐకి ప్రాచుర్యాన్ని కల్పించే చర్యలు చేపడుతాయన్నారు. కాగా, ఈ నిర్ణయం దేశంలో ఆన్‌లైన్ లావాదేవీలను భారీగా ప్రోత్సహించనున్నది. రూ.50 కోట్లు అంతకంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ ఉన్న అన్ని సంస్థలు.. రూపే డెబిట్ కార్డు, యూపీఐ క్యూఆర్‌కోడ్ ద్వారా తమ కస్టమర్లకు చెల్లింపుల వెసులుబాటును కల్పించాలని, దీనివల్ల ఇటు కొనుగోలుదారులు, అటు వ్యాపారులు ఎండీఆర్ చార్జీల నుంచి మినహాయింపు పొందవచ్చని నిర్మలా సీతారామన్ తెలిపారు. 'భాగస్వాములు, బ్యాంకులతో విస్తృత సంప్రదింపుల తర్వాత ఈ నిర్ణయానికి వచ్చాం. ఈ ప్రకటనను చేయడానికి నాకు చాలా సంతోషంగా ఉన్నది. రూపే, యూపీఐ ద్వారా చేసే చెల్లింపులపై జనవరి 1, 2020 నుంచి ఎండీఆర్ చార్జీలు లేవు' అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2019-20)గాను జూలైలో పార్లమెంట్‌లో ప్రకటించిన బడ్జెట్‌లో ఈ చార్జీల ఎత్తివేతను నిర్మలా సీతారామన్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. చౌకగా లభించే భీమ్ యూపీఐ, యూపీఐ క్యూఆర్ కోడ్, ఆధార్ పే, డెబిట్ కార్డులు, నెఫ్ట్, ఆర్టీజీఎస్ వంటి డిజిటల్ విధానాలను తమ కస్టమర్లకు వ్యాపారులు అందుబాటులోకి తేవాలని నాడు నిర్మల అన్నారు.

### ఎండీఆర్ అంటే?

తమ దుకాణాల్లో కొన్న వస్తువులు, పొందిన సేవల కోసం చెల్లింపులకుగాను కస్టమర్లు వినియోగించే క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను అనుమతించినందుకుగాను బ్యాంకులకు వ్యాపారులు చెల్లించేవే ఎండీఆర్ చార్జీలు. లావాదేవీల ఆధారంగా ఈ చార్జీలుంటాయి. ఇక క్రెడిట్ కార్డు లావాదేవీలపై 0 నుంచి 2 శాతం వరకు ఎండీఆర్ చార్జీలు.. బ్యాంకులు, వ్యాపారులు, కార్డు కంపెనీల మధ్య పంపిణీ అవుతాయి.




### భయం ఎందుకు?

సీబీఐ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, కాగ్ దర్యాప్తులకు బ్యాంకర్లు భయపడవద్దని, తప్పు చేయకపోతే అసలు భయం ఎందుకని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. నిజాయితీగా తీసుకున్న నిర్ణయాలకు గౌరవం ఇస్తామని, వాటిపై ఎలాంటి వేధింపులూ ఉండవని చెప్పారు. ఈ సమావేశంలో బ్యాంకర్లతోపాటు ఆర్థిక, రెవిన్యూ, ఎలక్ట్రానిక్స్, ఐటీ కార్యదర్శులు, సీబీఐ డైరెక్టర్, ఆర్బీఐ ప్రతినిధులు, ఎన్‌పీసీఐ సీఈవో పాల్గొన్నారు.



## మార్చిలో జైట్లీ స్మారకోపన్యాస సదస్సు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** దివంగత బీజేపీ నేత అరుణ్ జైట్లీకి నివాళిగా వచ్చే ఏడాది మార్చి 20న 'అరుణ్ జైట్లీ స్మారకోపన్యాసం' సదస్సును కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్వహించనున్నది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ట్విట్టర్ ద్వారా తెలియజేశారు. జైట్లీ గతంలో భారత ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. అనారోగ్యం కారణంగా ఆయన ఈ ఏడాది ఆగస్టు 24న చనిపోయిన సంగతీ విదితమే.


www.avinashreddy.com

రెడ్డి వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: 690, RoadNo.3, BanjaraHills, Hyd.

Tuesday Holiday, Timings: 10 AM to 5 PM, avinash11818@gmail.com

93933 11818

వధువు కావలెను

★ Reddy MBBS, MS, 26, 5'11", PG Doctor, Rich. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Germany, BE IIT, MS 29, 6', Software, 3 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy (Now- Hyd) BE, MS, 27, 6'2", H1, 100K, 15 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818 www.avinashreddy.com

★ Reddy Widow, 42, 5'9", MS, USA, 250 K, Rich. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818.. www.avinashreddy.com

★ Reddy MBBS MS, 28, 5'9", PG Doctor, 10 Crores, Handsome. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818.. www.avinashreddy.com

★ Reddy BS, 29, 6'0", 300K USA 50 Crores, Handsome. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

వరుడు కావలెను

★ Reddy BE (IIT), M Tech (IIT), MBA, 25, 5'6", 21L P/A, Rich. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE, GRE, 22, 5'3", Hyd, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy Rayalseema, MBA, 24, 5'3", Rich Family, Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE, 27, 5'5", 80K, SWE, 20 Crores, Fair & slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy Citizen Residency Doctor, 26, 5'2", Rich USA Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy MBA, 22, 5'7", 4Crores, Hyderabad Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com



D.V. Koti Reddy

www.avinashreddy.com

అవినాష్ రెడ్డి మ్యారేజెస్

తెలంగాణ రెడ్డి వివాహ సంబంధాలకు సంప్రదించండి

690, Road No-3, BanjaraHills HYDERABAD

98480 11818

★ Reddy BE, MS, 29, 5'7", Software, 200 K, 4 Crores, USA, Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE, MS, 28, 5'11", 120 K, USA, H1, Software. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Canada, BE, MS, 30, 6' 100 K, Rich. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE (IIT), MS, PhD (MIT), 29, 5'11", 250 K, Rich. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Bengaluru, 26, BE. Sr. SWE, 16LP/A, 3 Crores, Cont: Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE.MS 27, 5'11" SWE, 170K H, USA ,4Crores, Cont: Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE (NIT), Australia, 29, 5'8" SWE, 160K, Handsome. Cont: Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Canada BE MS, 30, 6'1" 117K , 6 Crores. Cont: Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE, NIT, MS, 25, 5'4", 5 Crores, Hyd, Fair. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy Deloitte, BE, 24, 5' 6", SWE, 11L P/A, Fair. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE, MBA IIM, 27, 5'2", Manager, 10L P/A, Fair. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy MCA, 31, 5'4", 10 Crores, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE MS, 27, 5'5" H, SWE Rich USA. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE(NIT) MS,25, 5'4" 5Crores, Hyderabad, Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE MS, Australia 24, 5'4" 95k, Rich. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE MS, 27, 5'5" SWE H, 10 Crores, USA. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com


# ప్రతీ గంటకు రూ.2.45 కోట్ల నష్టం





**అల్లర్లు, ఆందోళనల మధ్య నిలిచిపోతున్న ఇంటర్నెట్ సేవలు.. భారీగా ఆదాయం కోల్పోతున్న టెలికం సంస్థలు**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** మూలిగే నక్క మీద తాటి పండు పడ్డ చందంగా తయారైంది భారతీయ టెలికం సంస్థల పరిస్థితి. అల్లర్లు.. ఆందోళనలు.. నిరసనల కారణంగా టెల్కోలు భారీగా ఆదాయాన్ని కోల్పోతున్నాయి. అల్లరి మూకల విధ్వంసాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం తీసుకునే ముందు జాగ్రత్తలు టెలికం కంపెనీలకు భీకర నష్టాల్నే తెచ్చిపెడుతున్నాయి. ఇటీవలికాలంలో వివిధ ప్రభుత్వ నిర్ణయాలపై వ్యతిరేకత పెరిగి తరచూ ఆందోళనలు చెలరేగుతున్న విషయం తెలిసిందే. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) నేపథ్యంలో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఉత్తరాది, ఈశాన్య రాష్ర్టాలు ప్రస్తుతం అట్టుడికిపోతున్న సంగతీ విదితమే. దీంతో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వదంతులు వ్యాపించకుండా కేంద్రం.. ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేస్తున్నది. దీనివల్ల టెల్కోలకు ప్రతీ గంటకు రూ.2.45 కోట్ల (3.5 లక్షల డాలర్లు) నష్టం వాటిల్లుతున్నదని భారతీయ మొబైల్ ఆపరేటర్ల సంఘం డైరెక్టర్ జనరల్ రాజన్ మాథ్యూస్ తెలిపారు. ఇప్పటికే సర్దుబాటు స్థూల వార్షిక ఆదాయం (ఏజీఆర్) అంశంలో సుప్రీం కోర్టు ఆదేశంతో టెలికం పరిశ్రమపై రూ.1.47 లక్షల కోట్ల భారం పడిందని, ఈ క్రమంలో ఇంటర్నెట్ సేవలు నిలిచి మరిన్ని నష్టాలు వాటిల్లుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్నెట్ నిలుపుదలతో టెలికం సంస్థలకు వాటిల్లుతున్న నష్టాలకు తోడు వ్యాపార రంగం నష్టాలనూ కలిపితే గంటకు రూ.3.67 కోట్ల నష్టం వస్తున్నదని మాథ్యూస్ చెప్పారు.

### అన్నీ ఇంటర్నెట్‌తోనే..

టెక్నాలజీ పెరుగుతున్నకొద్దీ.. ఇంటర్నెట్ వినియోగమూ విస్తృతమైపోతున్నది. నేడు ఇంటర్నెట్‌తో మనిషికి విడదీయరాని బంధమే ఏర్పడింది. నెట్ లేకుండా రోజు గడువని పరిస్థితి నెలకొన్నదంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వం సైతం డిజిటలైజేషన్‌ను ప్రోత్సహిస్తున్నది. అలాంటిది ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతుండటంతో అందరూ అనేక ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. కేవలం సమాచార రంగానికేగాక, ఇంటర్నెట్ ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. వాణిజ్య సేవల్లో ప్రధానమైపోయింది. పాత పెద్ద నోట్ల రద్దు జరిగిన తర్వాత ఆర్థిక లావాదేవీల్లో ఇంటర్నెట్ ముఖ్య పాత్ర వహిస్తున్న సంగతి విదితమే. ప్రతీ క్షణం దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయల నగదు రహిత లావాదేవీలు జరిగిపోతున్నాయి. ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడంతో వీటన్నిటికీ అంతరాయం ఏర్పడుతున్నది. ఫలితంగా టెలికం సంస్థలకేగాక, బ్యాంకులు, ప్రకటనదారులు ఇతరత్రా అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్నదని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



### మోదీ హయాంలోనే అధికం

గతంలో ఏ ప్రభుత్వ హయాంలో లేనంతగా.. ప్రస్తుత మోదీ సర్కారు పాలనలోనే ఇంటర్నెట్ సేవలు ఎక్కువసార్లు నిలిచిపోతున్నాయి. 2018లో 134సార్లు ఇంటర్నెట్ సేవలు ఆగిపోగా, 2019లో ఇప్పటిదాకా 104సార్లు నిలిచిపోయాయి. ఈ మేరకు ఇంటర్నెట్‌షట్‌డౌన్స్‌డాట్‌ఇన్ తెలియజేసింది. సాఫ్ట్‌వేర్ ఫ్రీడం లా సెంటర్ (ఎస్ఎఫ్ఎల్‌సీ) ఈ వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నది. దేశంలో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయిన సమాచారాన్ని ఇది నిక్షిప్తం చేస్తుంటుంది. ఈ ఏడాది ఆగస్టులో ఆర్టికల్ 370 రద్దుతో జమ్ము అండ్ కశ్మీర్‌లో అల్లర్లు చెలరేగినది తెలిసిందే. అత్యధికంగా ఇక్కడే మోదీ సర్కారు ఎక్కువగా ఇంటర్నెట్‌ను ఆపేసిందని, 140 రోజులు ఇక్కడ ఇంటర్నెట్ నిలిచిపోయిందని ఇంటర్నెట్‌షట్‌డౌన్స్‌డాట్‌ఇన్ తెలిపింది. దీంతో పరిస్థితులు చేయి దాటిపోయినప్పుడే ఇంటర్నెట్ సేవలను ఆపేయాలని, అప్పటిదాకా దాని జోలికి వెళ్లకపోతే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా ఇంటర్నెట్‌ను వినియోగిస్తున్నది భారతీయులే. సగటున నెలసరి వినియోగం 9.8 గిగాబైట్లుగా ఉన్నదని స్వీడన్ టెలికం సంస్థ ఎరిక్సన్ చెబుతున్నది. మరోవైపు ఈ నష్టాలపై వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో స్పందించేందుకు నిరాకరించాయి.

### రూ.21 వేల కోట్లు

ఇంటర్నెట్ సేవలను ఆపేయడం వల్ల ఐదేండ్లలో దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.21 వేల కోట్లకుపైగా (దాదాపు 3.04 బిలియన్ డాలర్లు) నష్టం వచ్చిందని గతేడాది ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్‌పై ఇండియన్ కౌన్సిల్ ఫర్ రిసెర్చ్ (ఐసీఆర్ఐఈఆర్) అధ్యయనం తెలిపింది. 2012 నుంచి 2017 మధ్య 16 వేల గంటలకుపైగా ఇంటర్నెట్ సర్వీసులు నిలిచిపోయాయని వెల్లడించింది. దిగువ, మధ్యస్థాయిలో ఇంటర్నెట్ సేవలను కలిగి ఉన్న దేశాల్లో ఇంటర్నెట్ అంతరాయం.. ప్రతీ కోటి మంది జనాభాకు రోజుకు దాదాపు 0.6 మిలియన్ డాలర్ల నుంచి 6.6 మిలియన్ డాలర్ల వరకు నష్టపరుస్తున్నదని డెలాయింట్ అంచనా వేసింది. అత్యధికంగా ఇంటర్నెట్‌ను వినియోగిస్తున్న దేశాలకు ఈ నష్టాన్ని 23.6 మిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. ఈ-కామర్స్ వ్యాపారం, క్యాబ్ సర్వీసులు, ఫుడ్ డెలివరీ యాప్‌లకు ఇంటర్నెట్ తప్పనిసరి అన్నది విదితమే. అదికాస్తా లేకపోవడంతో ఆయాచోట్ల వ్యాపారం దెబ్బతిన్నదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


వైష్ణవి ఆర్యవైశ్య మ్యారేజ్ బ్యూరో

అందమైన ఆర్యవైశ్య వధూవరులకు సంప్రదించండి:

G-7, B-Block, Alliance Building, Beside Natraj Theatre, Opp: Mahbub College, Secunderabad-500 003.

Ph: 040-66512299, Cell:98493 52215 9849234728, 9246182216, 9966002215

www.vaishnaviaryavysa.com

vaishnavi_marriage@yahoo.co.in

e-mail: srinivasguptaoo@gmail.com

వధువు కావలెను

★ ఆర్యవైశ్య: 30/5'10"/BHM/ Manager in Marketing/ 9 Laks PA/ Fair/ 3 Cr వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 29/5'10"/B.Tech (IT)/ Business/ Very Fair/70 Cr. వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 31/5'5"/MBBS DMO, Govt Doctor/Fair/15 Cr. వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 33/5'3"/MBBS, DNB, General Medicine/ Doctor/21 Lakhs PA/ Very Fair వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 40/5'7"/BS in Engineering Technology/ JTO in BSNL/ 64,000/- PM/Fair/ 3 Cr వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 26/5'8"/B.Tech (CSE)/ Software-Accenture (Hyd)/ 6 Laks PA/ Very Fair/1 Cr వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 28/6'0"/MS in (CS) USA/ Software Engineer-USA/ 100K PA/Very Fair/ 10 Cr. వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 31/5'7"/B.Tech, M.Tech /IIT-Madras Dual Degree Program Ph.D in USA/Linked in Near Ancestra Origin/220 KPA/Very Fair/H1B/10 Cr/ Present Boy in India వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 27/5'9"/BE, MBA, Hyd/ Business/ Very Fair/ 90 Cr. వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 33/5'7"/B.Tech,MS/ Software / 100 KPA/ 30 Cr./Fair Second Marriage వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

వరుడు కావలెను

★ ఆర్యవైశ్య అందమైన:27/5'1"/M.Tech/Bits Pillani/ Software/Banglore/18 Laks PA/Very Fair/1 Cr Well Educated Family వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 36/5'2"/MBA/IT/Business Process Analyst/ Pune Very Fair/ Smart Girl & Talented Persons వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 23/5'4"/B.Tech (IT)/ Working in Amazon/ADS/ 3 Laks PA/ Very Fair/ 2 Cr/Smiley Face వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 26/5'1"/B.Tech (Civil) From Kits/ Working in Amazon/3 Laks PA/ Fair/ Chubby Girl/ 1 Cr వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 25/5'3"/B.Com(Computer), MBA/Fair/Well Educated Family వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 31/5'4"/B.Tech (Information Technology)/Senior Software/18 Laks PA/Very Fair/ Highway Communication Skills వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728


★ ఆర్యవైశ్య: 27/5'1"/B.TECH/ Very Fair/ Cute & Smiley Face వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 28/5'0"/B.Com/ Job-Dupont/ Very Fair వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 26/5'1"/BDS/Doctor as Dentist/Very Fair/ Smart & Milkey White వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

★ ఆర్యవైశ్య: 32/5'5"/M.Tech, MS/ Software-USA/90 KPA/Fair Second Marriage వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

బాబురావు మ్యారేజ్ బ్యూరో



మాల, మాదిగ స్పెషల్: IAS, IPS, IRS, IES, Doctors, SWE, Govt.Job, విదేశీ, సంబంధాలకై సంప్రదించండి : H.No. 33-6-556, రంగశాయిపేట్, వరంగల్, జగిత్యాల, HYD. 7893013265.

వరుడు కావలెను

★మాల హిందూ: Age: 29, Ht: 5.'4", Group-I, RDO, Age: 24, Ht: 5.'4", MD.Pediatrics, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265

★మాదిగ హిందూ : Age: 26, Ht: 5.'1", B.Tech (IIT) MBA (IIM) SWE, 27 లక్షలు, Age: 27, Ht: 5.'3", Airport Officer వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ క్రిస్టియన్: Age: 25, Ht: 5.3", B.Tech, RWS A.E.E., Age: 25, Ht: 5.4", M.S. Gen. Surgeon, వధువులకు తగిన వరులు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ: Age: 25, Ht: 5.'4", B.Tech (IIT) MBA (IIM) SWE, 27 లక్షలు, Age: 29, Ht: 5.'4", MS, OBG, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265

★మాల హిందూ: Age: 25, Ht: 5.'4", Deputy M.R.O., Group-II, Age: 32, Ht: 5.'4", MA, IRS, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265

★మాదిగ హిందూ : Age: 27, Ht: 5'.3", Govt. Civil Judge, Age: 27, Ht: 5.3", GHMC A.E.E, Age: 30, Ht: 5.'4", Group-I Officer, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ: Age: 27, Ht: 5'.4", RWS - A.E.E, Age: 26, Ht: 5.3", GHMC, A.E.E, Age: 25, Ht: 5.3", BPCL Manager, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265

★మాదిగ హిందూ: Age: 26, Ht: 5'.5", MBBSm MD. Rediology, Age: 26, Ht: 5.4", B.Tech, MS USA H+1 Vissa, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265

★మాల క్రిస్టియన్ : Age: 27, Ht: 5'.4", LIC-AAO, Age: 28, Ht: 5'.4", SBI PO, Age: 28, Ht: 5'.6", Income Tax S.I, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ హిందూ: Age: 25, Ht: 5'.3", T.S. Genco A.E.E., Age: 26, Ht: 5.4", T.S. Transco A.E.E, Age: 27, Ht: 5.4", Irrigation A.E.E, వధువులకు తగిన వరులు కావలెను. ఫోన్: 7893013265.

వధువు కావలెను

★మాదిగ హిందూ : Age: 34, Ht: 5'.8", Group-I Officer, Age: 29, Ht: 5'.8", Group-II Officer, Age: 28, Ht: 5'.6", IOCL Manager, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ:- Age: 27, Ht: 5'.6", B.Tech (IIT), IRS, Age: 29, Ht: 5'.8", Deputy MRO, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ క్రిస్టియన్: Age: 32, Ht: 5.8", IAS Collector, Age: 30, Ht: 5.'11", BHEL Manager, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ: Age: 26, Ht: 5.11", BPCL Manager, 18 లక్షలు, Age: 28, Ht: 5.8", IAS, Collector, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల క్రిస్టియన్: Age: 30, Ht: 5.11", B.Tech (IIT), 47 లక్షలు, Age: 29, Ht: 5.11", MD, Gen. Medicine, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ హిందూ: Age: 27, Ht: 5.'11", B.Tech (IIT) BPCL Manager, 18 లక్షలు, Age: 29, Ht: 5.'11", MD Gen. MEdicine, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ క్రిస్టియన్:- Age: 30, Ht: 5'.8", IPS, SP, Age: 28, Ht: 5'.8", MBBS, M.S., ENT, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల క్రిస్టియన్: Age: 28, Ht: 5.11", IRS, Age: 29, Ht: 5.11", IES, Age: 30, Ht: 5.'11", MS Ortho, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ హిందూ : Age: 28, Ht: 5'.8", B.Tech, T.S. Transco A.E., Age: 29, Ht: 5'.8", GHMC, A.E.E., వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ:- Age: 30, Ht: 5'.11", M.Sc., FRO, Age: 29, Ht: 5'.6", IRTS Group-I, Age: 28, Ht: 5'.11", T.S. Genco A.E, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

OM SAI KRUPA MARRIAGE BUREAU

Registration Office, H.No. 1-8-604/2, Balasamudram, Beside: HDFC Bank Lane, Hanamkonda, Warangal. Prop: R. Ajay Kumar. Whatsapp No: 7382760670. H.O: Hyderabad: omsaikrupamb@yahoo.com

మమ్మల్ని సంప్రదించడం మీ వంతు, మీ యొక్క బాధ్యతలు మోయడం మా వంతు. అన్నికులముల, అన్ని మతముల దేశి, విదేశి (డాక్టర్స్ స్పెషలిస్ట్) వివాహ సంబంధాలకై సంప్రదించండి.

వరుడు కావలెను

★మాదిగ : Age: 32, Ht: 5'.4", M.Sc., B.Ed. Govt. Teacher, Age: 29, Ht: 5'.4", MPT, Doctor చేస్తున్న అందమయిన వధువులకు Govt.Officers, Engg, SWE గల Well Settled వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాదిగ హిందూ: Age: 28, Ht: 5'.4", M.Sc., B.Ed., గురుకులం టీచర్ అందమైన వధువుకు P.G. / Well Settled వరుడు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాల: Age: 26, Ht: 5'.2", BDS, Age: 29, Ht: 5'.2", MBBS, PG, Age: 30, Ht: 5'.4", MBBS, PG, అందమైన వధువుకు MBBS,PG, Well Swttled వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాల: Age: 28, Ht: 5'.4", MBBS, PG, Age: 29, Ht: 5'.3", MBBS, PG, Age: 30, Ht: 5'.2", MBBS, PG, Age: 34, Ht: 5'.6", MBBS, PG, అందమైన వధువులకు Well Settled వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాల: Age: 28, Ht: 5'.4", Group-I Officer, Age: 32, Ht: 5'.5", Central Govt.Officer, Age: 27, Ht: 5'.2", Govt.Officer, Age: 30, Ht: 5'.2", Bank Manager, Age: 29, Ht: 5'.4", M.Tech, SWE, Well Settled వధువులకు తగిన వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★ముదిరాజ్: Age: 26, Ht: 5'.4", MTCO, Age: 23, 5.4, BT co SWE, అందమైన వధువులకు Well Settled వరుడు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★గంగపుత్ర (బెస్త): Age: 30, Ht: 5'.4", MBA, ప్రైవేట్ ఉద్యోగి, Age: 30, Ht: 5'.4", గవర్నమెంట్ ఉద్యోగి, అందమైన అమ్మాయిలకు తగిన వరుడు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★బ్రాహ్మణ్: Age: 22, Ht: 5'.1", B.Tech NIIT MBA అందమైన Well Settled వధువుకు Govt., Engg/Govt Officers/SWE, Well Settled తగిన వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★ఎర్ర గొల్ల యాదవ: Age: 27, Ht: 5'.4", M.Pharm, Age: 28, Ht: 5'.2", MBA, Age: 26, Ht: 5'.2", B.Tech, MBA, Age: 21, Degree అందమైన Well Settled వధువులకు తగిన వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★రెడ్డి : Age: 29, Ht: 5'.2", Bank Employee Age: 28, Ht: 5'.4", B.Tech, SWE, Age: 32, Ht: 5'.4", B.Tech, SWE, 30 Lakhs / P.A. అందమైన Well Settled వధువులకు తగిన SWE/Govt. Employee Well Settled వరుడు కావలెను. Cell & Whatsapp: 9849943080.

వధువు కావలెను

★మాల: Age: 30, Ht: 5'.11", B.Tech, IPS Officer Well Settled వరుడికి, డాక్టర్స్, IPS (or) గ్రూప్ 1 ఆఫీసర్స్ స్టేట్ &సెంట్రల్ అందమైన వధువు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★బ్రాహ్మణ : Age: 25, Ht: 5'.10", BBM, MS కెనడాకు వెళ్ళే అబ్బాయి, Age: 27, Ht: 5'.6", B.Tech, MS, USA, SWE వరులకు అందమైన తగిన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాల: Age: 30, Ht: 5'.8", B.Tech, MBA, IAS Officer వరుడికి, Age: 32, Ht: 5'10", MBBS IRS Officer, IAS, IRS, Group-I అందమైన వధువు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాల : Age: 32, Govt Doctor MBBS/PG, Age: 35, Ht: 5'.7", MBBS/PG Employee, Age: 32, Ht: 5.5, MBBS/ Central Govt Doctors/ Well Settled వరులకు తగిన అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాల : Age: 32, Ht: 5'.6", DRDO Employee, Age: 29, Ht: 5'.10", MBA, Police-CP, Age: 39, Ht: 5.6, B.Tech, Govt.Engg, Age: 38, Ht: 5.5, B.Tech, Govt. Engg Well Settled వరులకు తగిన అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాదిగ: Age: 33, Ht: 5'.5", Central Govt A.O., Age: 30, Ht: 5'.5", Govt Engg., Age: 30, Ht: 5.7, APSEP Govt Employee, Age: 35, Ht: 5.5., HAL-Engg, Well Settled వరులకు తగిన Only Govt అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★మాదిగ : Age: 28, Ht: 5'.7", BDS, Doctor, Age: 30, Ht: 5'.6", MBA/Govt/Employee Well Settled వరులకు తగిన Govt Employees అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★గౌడ్: Age: 32, Ht. 5.5, B.Tech, SWE, TCS-బెంగుళూర్ Age: 29, Ht. 5.10, B.Tech, SWE/Hyd. Well Setteled వరులకు తగిన అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★రెడ్డి : Age: 29, Ht: 5'.8", B.Pharm, Govt Emp. Age: 29, Ht: 5'.6", B.Tech, Pvt Emp. Age: 29, Ht: 5'.10", B.Tech/SWE/Hyd., Well Settled గల వరులకు తగిన అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

★పద్మశాలి : Age: 32, Ht: 5'.6", B.Sc, Computer Web.Designer, Age: 30, Ht: 5'.6", B.Tech, SWE, Age: 28, Ht: 5'.6", B.Tech, MBA, SWE / Pune, Well Settled వరులకు అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.


## బీఎస్ఎన్ఎల్-ఎంటీఎన్ఎల్ కోసం..

**పునరుద్ధరణ ప్రణాళిక అమలుపై మంత్రుల బృందం ఏర్పాటు**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** ప్రభుత్వ రంగ టెలికం సంస్థలు బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌ల కోసం కేంద్రం ప్రకటించిన రూ.69 వేల కోట్ల పునరుద్ధరణ ప్రణాళిక అమలును పరిశీలించడానికి, దాన్ని వేగవంతం చేయడానికి ఏడుగురు సభ్యులతో కూడిన మంత్రుల బృందం ఏర్పాటైంది. ఈ క్యాబినెట్ మంత్రుల బృందం.. బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ పునరుద్ధరణ కోసం ఇటీవల తీసుకున్న నిర్ణయాలను సజావుగా, త్వరగా అమలయ్యేలా చూస్తుందని సంబంధిత వర్గాలు పీటీఐకి తెలిపాయి. ఈ బృందంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఐటీ, టెలికం మంత్రి రవి శంకర్ ప్రసాద్, హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య మంత్రి పియూష్ గోయల్, చమురు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తదితరులున్నారు. లాభదాయకమైన వ్యాపారం,






ఉద్యోగులు, బాండ్ల జారీ, ఆస్తుల నగదీకరణ, 4జీ స్పెక్ట్రం కేటాయింపుల వంటి కీలకమైన అంశాలను మంత్రుల బృందం పరిశీలించనున్నది. పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయిన బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌ల కోసం ఈ ఏడాది అక్టోబర్‌లో రూ.69 వేల కోట్ల పునరుద్ధరణ ప్యాకేజీని మోదీ సర్కారు ప్రకటించిన విషయం తెలిసిందే.

## ఫ్చ్.. ఈసారికింతే

**నిరాశపరిచిన ఎగుమతులు**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** దేశీయ ఎగుమతులు ఈ ఏడాది నిరాశపరిచాయి. పెట్రోలియం, ఇంజినీరింగ్, రత్నాలు, ఆభరణాలు వంటి కీలక ఎగుమతులు పడిపోవడంతో ఆగస్టు నుంచి ప్రతికూల జోన్‌లోనే నమోదవుతున్నాయి. ముఖ్యంగా పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతి గణనీయంగా క్షీణించిందని వాణిజ్య కార్యదర్శి అనుప్ వాధవాన్ తెలిపారు. మొత్తం భారతీయ ఎగుమతుల్లో పెట్రోలియం ఉత్పత్తుల వాటానే 13.42 శాతమని గుర్తుచేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పతనం.. దేశీయ ఎగమతులను దెబ్బ తీసిందని పీటీఐకి చెప్పారు. కార్పెట్లు, రెడీమేడ్ దుస్తులు, హ్యాండ్లూమ్, తోలు ఉత్పత్తుల ఎగుమతీ తగ్గిపోయిందన్నారు. ఎలక్ట్రానిక్ గూడ్స్, డ్రగ్స్-ఫార్మాస్యూటికల్స్, కర్బన, అకర్బన రసాయనాలు వంటి ఎగుమతులు వృద్ధిని సాధించినా స్థూలంగా ఎగుమతులు కోలుకోలేకపోయాయని వివరించారు.





### రక్షణాత్మక ధోరణి

పెరుగుతున్న రక్షణాత్మక ధోరణి, అంతర్జాతీయ విపణిలో అనిశ్చితి కారణంగానే భారతీయ ఎగుమతులు వృద్ధిపథంలో సాగడం లేదని భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) 2019 ఎగుమతుల రంగాన్ని విశ్లేషిస్తున్నది. ప్రధానంగా అగ్రరాజ్యాల రక్షణాత్మక విధానాలు సవాళ్లను విసురుతున్నాయని ఎఫ్ఐఈవో డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం కూడా గ్లోబల్ మార్కెట్‌ను దెబ్బతీసిందని, ఆ ప్రభావం అన్ని దేశాలుసహా భారత్‌పైనా కనిపించిందని చెబుతున్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) వివరాల ప్రకారం అంతర్జాతీయ వాణిజ్య వ్యాపారం ఈ ఏడాది 1.2 శాతం మాత్రమే పెరుగనుంది. ఏప్రిల్‌లో ఈ అంచనా 2.6 శాతంగా ఉండటం గమనార్హం.

### వచ్చే ఏడాదిపైనే ఆశలు

వచ్చే ఏడాది దేశీయ ఎగుమతులు పుంజుకోవచ్చన్న ఆశాభావం పరిశ్రమ నుంచి వ్యక్తమవుతున్నది. ప్రథమార్ధం (జనవరి-జూన్)లో పరిస్థితులు మెరుగుపడవచ్చని అజయ్ సహాయ్ విశ్వాసం వెలిబుచ్చుతున్నారు. డబ్ల్యూటీవో సైతం 2020లో భారత ఎగుమతులు 2.7 శాతం వృద్ధి చెందగలవని అంచనా వేస్తున్నది. ఈ క్రమంలో వచ్చే ఆర్థిక సంవత్సరం (2020-21) దేశీయ ఎగుమతులు 15 శాతం వృద్ధి సాధించగలవని అజయ్ సహాయ్ ధీమా కనబరుస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2019-20) ఏప్రిల్-నవంబర్‌లో భారతీయ ఎగుమతులు గతంతో పోల్చితే 2 శాతం దిగజారి 212 బిలియన్ డాలర్లుగా నమోదైయ్యాయి. గత ఆర్థిక సంవత్సరం (2018-19) 9 శాతం పెరిగి 331 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.


శనివారం హైదరాబాద్‌లో టెన్నిస్ క్రీడాకారిణి సామ సాత్వికను అభినందిస్తున్న రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

## సాత్వికకు క్రీడా మంత్రి అభినందన

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి:** నేపాల్ రాజధాని కఠ్మాండు వేదికగా జరిగిన దక్షిణాసియా గేమ్స్‌లో తెలంగాణకు చెందిన సామ సాత్విక లాన్‌టెన్నిస్‌లో ఆకట్టుకుంది. భారత్ తరపున బరిలోకి దిగిన సాత్విక టెన్నిస్‌లో వేర్వేరు విభాగాల్లో రెండు స్వర్ణ పతకాలు సాధించింది. ఈ సందర్భంగా శనివారం రాష్ట్ర క్రీడా, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్..సాత్వికను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, సాత్విక తండ్రి రవీందర్ పాల్గొన్నారు.

## పాలమూరులో రగ్బీ టోర్నీ ప్రారంభం

**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్:** పాలమూరు జిల్లా కేంద్రంలోఎస్‌జీఎఫ్ అండర్-17 బాల, బాలికల రగ్బీ టోర్నీ శనివారం ప్రారంభమైంది. ఏఎంవో హేమచంద్రుడు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడా జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. తెలంగాణలో క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉందన్నారు. టోర్నీలో 10 జిల్లాల నుంచి 240 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకుడు నిరంజన్ రావు, 40 మంది కోచ్‌లు, పీఈటీలు పాల్గొన్నారు.




# నిఖత్‌కు నిరాశ

మేరీ కోమ్ చేతిలో ఓడిన జరీన్.. ఒలింపిక్ క్వాలిఫయింగ్ ట్రయల్స్

**పదునైన పంచ్‌ల ముందు.. యువ సత్తా నిలువలేదు. అపార అనుభవం ముందు.. నిన్నమొన్నటి జోష్ సరిపోలేదు. నేర్పు ముందు.. దూకుడు పనిచేయలేదు. దిగ్గజ బాక్సర్ ధాటికి ఎదురు నిలిచినా.. పైచేయి సాధించడం మాత్రం సాధ్యపడలేదు. ఒలింపిక్ క్వాలిఫయర్స్ కోసం నిర్వహించిన ట్రయల్స్‌లో ఆరుసార్లు ప్రపంచ చాంపియన్ మేరీకోమ్‌తో పోటీకి దిగిన తెలంగాణ యువ బాక్సర్ నిఖత్ జరీన్.. తన పోరాటంతో ఆకట్టుకున్నా.. దిగ్గజాన్ని ఓడించడంలో మాత్రం విఫలమైంది. ఇటీవల కాలంలో బాగా హైప్ క్రియేట్ అయిన బౌట్‌లో నిజామాబాద్ బాక్సర్ మంచి ప్రదర్శన కనబర్చినా.. ప్రత్యర్థి పవర్‌ఫుల్ పంచ్‌లతో విరుచుకుపడి ఒలింపిక్ ట్రయల్స్‌కు దూసుకెళ్లింది.**

**న్యూఢిల్లీ:** ఒలింపిక్ క్వాలిఫయర్స్ కోసం నిర్వహించిన ట్రయల్స్‌లో నిఖత్ జరీన్‌కు నిరాశ ఎదురైంది. శనివారం జరిగిన 51 కేజీల పోరులో నిఖత్ 1-9తో మేరీకోమ్ చేతిలో ఓడింది. మునుపటితో పోల్చుకుంటే జరీన్ పంచ్‌లు పదునెక్కినా.. దిగ్గజ బాక్సర్‌కు విజయాన్ని మాత్రం దూరం చేయలేకపోయాయి. పట్టుబట్టి మరీ బౌట్ నిర్వహించేలా చేసిన 23 ఏండ్ల నిఖత్ తీవ్ర ఉత్కంఠ మధ్య జరిగిన పోరులో ఫర్వాలేదనిపించగా.. ఈ విభాగంలో భారత చాంపియన్ తానేనని 36 ఏండ్ల మేరీ మరోసారి నిరూపించుకుంది. ఫలితంగా ఫిబ్రవరి 3 నుంచి 14 వరకు చైనాలో జరిగే ఒలింపిక్ క్వాలిఫయర్స్ టోర్నీకి మేరీ కోమ్ ఎంపికైంది. బౌట్ అనంతరం ఇద్దరు బాక్సర్లు షేక్‌హ్యాండ్ ఇచ్చుకొని కౌగిలించుకోవడం సంప్రదాయం కాగా.. మేరీ మాత్రం నిఖత్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోవడం చర్చనీయాంశం అయింది.

'విజేతను నిర్ణయించాల్సింది నాలుగు గోడల మధ్య కాదు. ప్రత్యక్ష ప్రసారం చేస్తే అసలు గెలుపెవరిదో జనం తెలుస్తారు'అని అన్న ప్రపంచ మాజీ జూనియర్ చాంపియన్ నిఖత్ పంచ్‌ల్లోనూ అదే పదును కనబర్చింది. అయితే పోరు సాగినంత సేపు కసిగా కనిపించిన మేరీ.. తన అనుభవాన్నంతా రంగరిస్తూ పిడిగుద్దులతో విరుచుకుపడింది. ఆరంభంలో ఇద్దరు ధాటిగానే ఆడినా.. చివరి మూడు నిమిషాల్లో విరుచుకుపడ్డ మేరీ విజేతగా నిలిచింది.



> నా ప్రదర్శనతో సంతృప్తిగా ఉన్నా. బౌట్ అనంతరం మేరీ కోమ్ వ్యవహార శైలి మాత్రం నచ్చలేదు. సీనియర్ బాక్సర్‌గా నా ప్రదర్శనను మెచ్చుకుంటుందనుకున్నా. కానీ అలా జరగలేదు. ఈ అంశంపై ఇంతకుమించి మాట్లాడదల్చుకోలేదు. పోటీ తర్వాత ఆమె నన్ను దూషించింది. కానీ నేను దాన్ని పెద్దగా పట్టించుకోలేదు.
> **-నిఖత్ జరీన్**

> **అనవసరంగా** నన్ను వివాదంలోకి లాగారు. ట్రయల్స్‌లో పాల్గొనను అని నేనెప్పుడూ చెప్పలేదు. బౌట్ అనంతరం నేను ఆమె (నిఖత్)ను కౌగిలించుకోలేదు నిజమే. ఇందులో తప్పేముంది. నేను కూడా మనిషినే నాకూ ఫీలింగ్స్ ఉంటాయి. ఈ గందరగోళం నాకు చిరాకు తెప్పించింది. భారత బాక్సింగ్‌లో ఎవరూ సాధించలేనన్ని ఘనతలు నమోదు చేసినా.. ప్రతిసారి నాతో ఇలాగే వ్యవహరిస్తున్నారు. ఆటలో అదరగొట్టి నా స్థానాన్ని దక్కించుకోండి.. మిమ్మల్ని ఎవరు ఆపుతున్నారు. అంతే కానీ ఇలా రింగ్ బయట రచ్చ చేయకండి. మీరు మాటల దాడి చేస్తే.. నేను రింగ్‌లో పంచ్‌లతో బదులిస్తా.
> **-మేరీకోమ్**

### మూడు కిలోలతో.. ముదిరిన సమస్య

కెరీర్ ఆరంభం నుంచి 48 కేజీల విభాగంలో పోటీపడుతూ వస్తున్న మేరీకోమ్.. టోక్యో (2020) ఒలింపిక్స్‌లో ఈ కేటగిరీ లేకపోవడంతో 51 కేజీలకు మారింది. అయితే ఈ విభాగంలో మెగా టోర్నీ బరిలో దిగాలని ఎన్నో కలలు కన్న నిఖత్‌కు మేరీ నిర్ణయం శరాఘాతంగా మారింది. ఇటీవల ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌నకు జట్టును ఎంపిక చేసే సమయంలో నిఖత్ పేరు కనీసం పరిగణనలోకి తీసుకోకుండా.. మేరీని పోటీలకు పంపారు. ఒలింపిక్స్‌లో కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకోనుండటంతో.. ఆవేదనకు గురైన నిఖత్ ఈ అంశాన్ని కేంద్ర క్రీడల మంత్రి కిరణ్ రిజిజు దృష్టికి తీసుకెళ్లింది. ప్రదర్శన ఆధారంగానే క్వాలిఫయర్స్‌కు ఎంపిక చేయాలని పట్టుబట్టింది. దీనిపై ఆమెకు మద్దతు లభించడంతో ఎట్టకేలకు వీరిద్దరి మధ్య బౌట్ నిర్వహించేందుకు భారత బాక్సింగ్ సమాఖ్య(బీఎఫ్ఐ) ముందుకు వచ్చింది.

# గురి అదుర్స్




2019లో భారత షూటర్ల అద్భుత ప్రదర్శన
ఒలింపిక్స్‌లో 15 బెర్తులు

**భారత షూటర్లు ఈ ఏడాది అదరగొట్టారు. అడుగుపెట్టిన టోర్నీల్లో పతకాల పంట పండించారు. సీనియర్లు, జూనియర్లు సమిష్టిగా అంతర్జాతీయ వేదికలపై త్రివర్ణ పతకాన్ని రెపరెపలాడించి... 2020 టోక్యో ఒలింపిక్స్‌లో 15బెర్తులను దక్కించుకొని చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది జరిగిన షూటింగ్ ప్రపంచకప్‌లో 21 స్వర్ణ, ఆరు రజత, మూడు కాంస్య పతకాలతో భారత్‌ను అగ్రస్థానాన నిలిపారు. ఇక మన షూటర్ల గురంతా రానున్న ఏడాది జరిగే విశ్వక్రీడల పైనే. 2019 ప్రదర్శననే పునరావృతం చేస్తూ లండన్‌లో వచ్చిన రెండు పతకాల రికార్డును టోక్యోలో భారీ తేడాతో బద్దలు కొట్టాలని పట్టుదలగా ఉన్నారు. వారి ఆకాంక్ష నెరవేరి జపాన్ గడ్డపై మన షూటర్ల పతకాలగురి నెరవేరాలని ఆశిద్దాం..**

నమస్తే తెలంగాణ క్రీడా విభాగం

2019.. భారత షూటింగ్ చరిత్రలో చిరస్మరణీయ సంవత్సరంగా నిలిచిపోతుంది. పతకాలతో పాటు సాధించిన రికార్డులు, ఘనతలు విశ్వక్రీడల్లో పతకాల అంచనాలను అమాంతం పెంచేశాయి. టోక్యో 2020 ఒలింపిక్స్‌లో 15 బెర్తులు దక్కించుకున్న మన షూటర్లు.. లండన్ ఒలింపిక్స్‌లో వచ్చిన రెం డు పతకాల రికార్డును సునాయాసంగా బద్దలుకొట్టేయగలరన్న విశ్వాసాన్ని శిఖరాగ్రానికి చేర్చారు. ముఖ్యంగా టీనేజీ షూటర్లు అదిరే ప్రదర్శనతో భవిష్యత్తు ఉజ్వలంగా ఉండబోతున్నదన్న భరోసా వ చ్చింది. షూటర్ల కఠోర కృషితో పాటు భారత జాతీయ రైఫిల్ సంఘం(ఎన్ఆర్ఏఐ) తీసుకున్న కఠిన నిర్ణయాలూ సత్ఫలితాలనిచ్చాయి.

### యువ షూటర్ల హవా

ఈ ఏడాది భారత యువ షూటర్లు తిరుగులేని ప్రదర్శనలతో అదరగొట్టారు. మను బాకర్, సౌరభ్ చౌద రి, దివ్యాన్ష్ పన్వ ర్, ఎలావెనిల్ వలరివాన్, ఈషా సింగ్ జోరుకు తిరుగే లేకుండా పోయింది. చదువును కొనసాగిస్తూనే షూటింగ్ రేంజ్‌లో అడుగుపెట్టిన యువ కెరటాలు దుమ్ముదులిపారు. జరిగేది దేశవాళీ టోర్నీయా అనే రీతిలో అంతర్జాతీయ వేదికలపై రెచ్చిపోతూ ఎదురు లేకుండా ముందుకు సాగారు. సీనియర్లతో పాటు వీరి జోరుతో ఈ ఏడాది జరిగిన ఎయిర్ - రైఫిల్ ప్రపంచకప్ సహా ఫైనల్స్‌లో భారత్‌కు తిరుగేలేకుండా పో యింది. మొత్తం 30 పతకాలతో(21స్వర్ణ, ఆరు రజత, మూడు కాంస్యాలు) మెగాటోర్నీల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది.

### కొత్తవాళ్లు వచ్చేస్తున్నారు..

మరికొందరు యువ షూటర్లు సైతం జాతీయ స్థాయిలో రాణించి, అంతర్జాతీయ టోర్నీలకు కోసం ఎదురుచూస్తున్నారు. నేషనల్స్‌లో అపూర్వి, మెహుల్ ఘోష్‌ను వెనక్కినెట్టి 18ఏండ్ల హిమాచల్ షూటర్ జీనా ఖిట్టా స్వర్ణంతో అదరగొట్టింది. అలాగే దోహాలో జరిగిన ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్ 50మీటర్ల రైఫిల్ 3పొజిషన్స్‌లో రజతంతో ఆయూషి పొడ్డెర్ రాణించింది. తెలంగాణ యువ షూటర్ ఇషా సింగ్ సైతం జాతీయ స్థాయి పోటీల్లో పతకాలతో అదరగొడుతున్నది.




### కఠిన నిర్ణయాలు.. నూతన విధానాలు

ఈ ఏడాది మన షూటర్ల అద్భుత ప్రదర్శన వెనుక భారత జాతీయ షూటింగ్ సమాఖ్య(ఎన్ఆర్ఏఐ)నూతన విధానాలు, కఠిన నిర్ణయాలు ఎంతో కీలకపాత్ర పోషించాయి. రియో ఒలింపిక్స్‌లో ఎదురైన చేదు అనుభవాన్ని దృష్టిలో ఉంచుకున్న ఎన్ఆర్ఏఐ టోక్యోలో అది పునరావృతం కాకూడదని గట్టిగా నిశ్చయించుకుంది. స్వలాభం, దృష్టి మరల్చే అంశాల నుంచి షూటర్లను దూరంగా ఉంచేలా పక్కా పాలసీలు, నిర్ణయాలు తీసుకుంది. షూటర్లు కొత్తగా కమర్షియల్ ఒప్పందాలు చేసుకోకుండా నిబంధన విధించింది. అలాగే ఆర్థిక లాభం కోసం షూటర్ల దృష్టిని మరల్చే చర్యలు చేయబోమంటూ వారి తల్లిదండ్రుల నుంచి హామీ పత్రాలపై సైతం సంతకాలు చేయించుకోవాలని ఎన్ఆర్ఏఐ అధ్యక్షుడు రణిందర్ సింగ్ నిర్ణయించారు. అలాగే లండన్ స్వర్ణ పతక విజేత అభినవ్ బింద్రా నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం పాలసీలు, పద్ధతులు మార్చుకొని అనుకున్న ఫలితాలను సాధిస్తున్నది.

### ఫలించిన వేట

రియో ఒలింపిక్స్‌లో నిరాశాజనక ఫలితం తర్వాత ఎట్టిపరిస్థితుల్లో షూటింగ్‌ను గాడిలో పెట్టాలనుకున్న ఎన్ఆర్ఏఐ ప్రతిభావంతమైన యువ షూటర్లను గుర్తించేందుకు తీవ్రమైన ప్రయత్నాలు చేసింది. జస్పాల్ రానా, సమరేశ్ జంగ్ నేతృత్వంలో జూనియర్ షూటర్ల కోసం నిర్వహించిన కార్యక్రమాలు ఫలించాయి. మను బాకర్, సౌరభ్, దివ్యాన్ష్, ఎలావెనిల్ వంటి మెరికల్లాంటి షూటర్లు అలా వచ్చిన వారే. అలాగే మరింత మంది కొత్తవారు ఇప్పటికే సిద్ధమయ్యారు. సీనియర్ సంజీవ్ రాజ్‌పుత్ దిశానిర్దేశం సైతం ప్రపంచకప్‌లో మన షూటర్లకు ఎంతో తోడ్పడింది.

### టాప్-3లో మనోళ్లే..

ఎయిర్ రైఫిల్ 10మీటర్ల విభాగంలో భారత్‌కు తిరుగే లేకుండా పోయింది. ఈ విభాగాల్లో భారత్‌కు ఈ ఏడాది పతకాల పంట పండింది. అపూర్వి చండీలా, అంజుమ్ మౌద్గిల్, వలరివాలన్ 10మీటర్ల విభాగంలో వరుసగా ప్రపంచ ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులను అధిష్ఠించారంటేనే మన వారి ఆధిపత్యం సుస్పష్టమవుతున్నది.

### కామన్వెల్త్ దెబ్బ

పతకాల వేటలో సఫలీకృతులైన భారత షూటర్లను కామన్వెల్త్ గేమ్స్ సమాఖ్య(సీజీఎఫ్) తీసుకున్న నిర్ణయం నిర్ఘాంతపరిచింది. బర్మింగ్‌హామ్‌లో జరిగే 2022 కామన్వెల్త్ గేమ్స్ నుంచి షూటింగ్‌ను తొలగిస్తూ సీజీఎఫ్ చేసిన ప్రకటన షూటర్లలోనే కాకుండా భారత క్రీడారంగాన్ని షాక్‌కు గురి చేసింది.



## తెలంగాణ షాన్
# ఇషా సింగ్

**పువ్వు** పుట్టగానే పరిమళించింది అన్నట్లు ఊహ తెలియని వయసు నుంచే ఎంచుకున్న క్రీడలో పతకాల పంట పండిస్తున్నది. పోటీకి దిగిందంటే పతకం పక్కా అన్న రీతిలో చెలరేగుతూ ప్రత్యర్థులకు దీటైన సవాలు విసురుతున్నది. తెలంగాణ ఖ్యాతిని దశదిశలా ఇనుమడింపజేస్తున్న ఆ యువ షూటింగ్ సంచలనం మరెవరో కాదు ఇషా సింగ్. తాను ఎంచుకున్న క్రీడలో అంచలెంచెలుగా ఎదుగుతూ ప్రపంచస్థాయి షూటర్లకు సవాలు విసురుతున్న ఇషా అనతి కాలంలోనే అత్యుత్తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నది. తొలుత బ్యాడ్మింటన్, గోకార్టింగ్ వైపు ఆసక్తి కనబరిచినా ఎనిమిదేండ్ల ప్రాయంలో నిత్యం సవాళ్లు ఎదురయ్యే షూటింగ్‌ను ఎంచుకున్న ఇషా వెనుదిరిగి చూడలేదు. పుణెలో హీరేన్ జైస్వాల్ దగ్గర ఈ అమ్మాయి షూటింగ్‌లో ఓనమాలు దిద్దింది. ఆ తర్వాత లండన్(2012) ఒలింపిక్స్ కాంస్య విజేత గగన్ నారంగ్ అకాడమీ 'గన్ ఫర్ గ్లోరీ' అకాడమీలో చేరిన తర్వాత ఇషా..తన ఆటకు మరింత మెరుగులు అద్దుకుంది. గతేడాది జరిగిన 62వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో స్టార్ షూటర్లు హీనా సిద్ధు, మను బాకర్‌కు దీటైన పోటీనిస్తూ మూడు స్వర్ణ పతకాలతో మెరిసింది. ఈయేడాది షుల్(జర్మనీ) వేదికగా జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ షూటింగ్ ప్రపంచకప్‌లో రజత పతకంతో మెరిసింది. మిక్స్‌డ్ ఎయిర్ పిస్టల్‌లో గౌరవ్ రానాతో కలిసి కాంస్య పతకం దక్కించుకుంది. ఇక ఇటీవల దోహాలో జరిగిన 14వ ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్‌లో మూడు స్వర్ణాలు సొంతం చేసుకుంది. ప్రస్తుతం సికింద్రాబాద్ బోల్టన్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఇషా..అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలన్న పట్టుదలతో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం తన కూతురుకు మరింత ఆర్థిక సహాయమందిస్తే అద్భుతాలు సృష్టిస్తుందని తండ్రి సచిన్ సింగ్ అన్నారు. ర్యాలీ డ్రైవర్ అయిన సచిన్ కూతురు కోసం తన కెరీర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టి ఆమెకు అన్ని రకాలుగా వెన్నంటి నిలుస్తున్నారు.


క్రికెట్ నుంచి కాస్త విరామం దొరకడంతో టీమ్‌ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ భార్య అనుష్క శర్మతో కలిసి స్విట్జర్లాండ్ విహారానికి వెళ్లాడు. మంచు అందాల మధ్య తీసుకున్న ఫొటోలను విరాట్ సోషల్ మీడియాలో శనివారం పోస్ట్ చేశాడు.

# యశస్వి ఆల్‌రౌండ్ షో

దక్షిణాఫ్రికాపై సిరీస్ నెగ్గిన యువ భారత్




**ఈస్ట్ లండన్ (దక్షిణాఫ్రికా):** అండర్-19 ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా దక్షిణాఫ్రికాలో అడుగుపెట్టిన భారత యువ జట్టు.. వరుస విజయాలతో అదరగొడుతున్నది. సఫారీలతో జరుగుతున్న అనధికారిక మూడు వన్డేల సిరీస్‌ను మన జట్టు 2-0తో కైవసం చేసుకుంది. యంగ్ తరంగ్ యశస్వి జైస్వాల్ (4/13; 56 బంతుల్లో 89 నాటౌట్, 14 ఫోర్లు, 3 సిక్సర్లు) ఆల్‌రౌండ్ ప్రదర్శనతో విజృంభించడంతో శనివారం జరిగిన రెండో వన్డేలో భారత అండర్-19 జట్టు 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. శనివారం 18వ పుట్టిన రోజు జరుపుకున్న యశస్వి తన స్పిన్ బౌలింగ్‌తో రెచ్చిపోవడంతో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 29.5 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. జొనాథన్ బర్డ్ (25) టాప్‌స్కోరర్. మన బౌలర్లలో ఆకాశ్, అంకొలేకర్, రవి తలా 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య ఛేదనలో జైస్వాల్ బౌండ్రీలతో వీరవిహారం చేయడంతో యువ భారత్ 16.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 120 పరుగులు చేసింది. జొరెల్ (26 నాటౌట్) రాణించాడు.

## ఓటముల హ్యాట్రిక్

**న్యూఢిల్లీ:** దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీలో హైదరాబాద్ జట్టు పరాజయాల హ్యాట్రిక్ నమోదు చేసింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయిన మన జట్టు.. మూడో మ్యాచ్‌లోనూ ఢిల్లీ చేతిలో 7 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. 84 పరుగుల లక్ష్యంతో నాలుగోరోజు రెండో ఇన్నింగ్స్ బరిలో దిగిన ఢిల్లీ 27.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి టార్గెట్ ఛేదించింది. ఓవర్‌నైట్ స్కోరు 24/0తో శనివారం ఆట కొనసాగించిన ఢిల్లీ.. మరో 20 ఓవర్లలో లాంఛనాన్ని ముగించింది. అంతకుముందు ఢిల్లీ తొలి ఇన్నింగ్స్‌లో 284 పరుగులు చేయగా.. హైదరాబాద్ 69 రన్స్‌కే ఆలౌటై ఫాలోఆన్ ఆడింది. ఈ సారి కెప్టెన్ తన్మయ్ శతకం బాదడంతో 298 పరుగులు చేసి ప్రత్యర్థికి ఆ మాత్రం లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. టీమ్ ఇండియా బెంగాల్, ఆంధ్ర మధ్య జరిగిన మరో మ్యాచ్ 'డ్రా'గా ముగిసింది.

# ధోనీ వారికి చెప్పే ఉంటాడు

**న్యూఢిల్లీ:** తన భవిష్యత్ ప్రణాళికలపై మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ ఇప్పటికే టీమ్ ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ, సెలెక్టర్లతో మాట్లాడి ఉంటాడని బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ అభిప్రాయపడ్డాడు. శనివారం ఓ టీవీ కార్యక్రమంలో పాల్గొన్న దాదా పలు అంశాలపై మాట్లాడాడు. 'కెప్టెన్, సెలెక్టర్లతో ధోనీ మాట్లాడే ఉంటాడని నేను కచ్చితంగా చెప్పగలను. ఏం చేయాలన్నది మహీ నిర్ణయమే. అదేంటో నాకు తెలియదు. అతడితో నేను మాట్లాడలేదు. కానీ ధోనీ భారత క్రికెట్‌లో ఓ సంపూర్ణ చాంపియన్' అని గంగూలీ చెప్పాడు. అలాగే టీ20ల్లో మొదట బ్యాటింగ్ చేయాల్సి వస్తే టీమ్‌ఇండియా తడబడుతున్నదని, దీనిపై తనకు కొన్ని అభిప్రాయాలు, ఆలోచనలు ఉన్నాయని దాదా చెప్పాడు. వీటిని కోహ్లీతో వ్యక్తిగతంగా చర్చిస్తానన్నాడు. ఈ ఏడాది జూలైలో జరిగిన వన్డే ప్రపంచకప్ సెమీస్ తర్వాత క్రికెట్ నుంచి ధోనీ నిరవధిక విశ్రాంతిలో ఉన్న సంగతి తెలిసిందే.




**ఆసీస్‌ను ఓడించడం సవాలే..**

ఆస్ట్రేలియా గడ్డపై 2020 టెస్టు సిరీస్‌లో ఆ జట్టును ఓడించడం టీమ్‌ఇండియాకు పెద్ద సవాలేనని గంగూలీ అభిప్రాయపడ్డాడు. 'వారి దేశంలో ఆస్ట్రేలియాను ఓడించగల పూర్తి సామర్థ్యం కోహ్లీసేనకు ఉంది. 2018లో సిరీస్ గెలిచినప్పుడు ఆసీస్‌లో ప్రధానమైన ప్లేయర్లు(స్మిత్, వార్నర్) లేరన్న విషయం కోహ్లీకి తెలుసు. కానీ ఇప్పుడు ఆ జట్టు పూర్తి సామర్థ్యంతో ఉంది. అందుకే అప్పటి కంటే వచ్చే ఏడాది అక్టోబర్‌లో జరిగే సిరీస్ టీమ్‌ఇండియాకు పెద్ద సవాల్' అని దాదా చెప్పాడు.

## ఆసీస్‌కు భారీ ఆధిక్యం

**మెల్‌బోర్న్:** వరుస విజయాలతో జోరుమీదున్న ఆస్ట్రేలియా జట్టు సొంతగడ్డపై మరో సిరీస్ ఒడిసి పట్టేందుకు మార్గం సుగమం చేసుకుంది. తొలి టెస్టులో న్యూజిలాండ్‌ను చిత్తుచేసిన కంగారూలు.. రెండో టెస్టులోనూ పూర్తి ఆధిక్యంలో నిలిచారు. కంగారూ పేసర్లు పాట్ కమిన్స్ (5/28), పాటిన్సన్ (3/34), స్టార్క్ (2/30) ధాటికి బాక్సింగ్ డే టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 148 పరుగులకు ఆలౌటైంది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ శనివారం ఆట ముగిసే సమయానికి 4 వికెట్లు కోల్పోయి 137 పరుగులు చేసింది. వార్నర్ (38), బర్న్స్ (35) ఫర్వాలేదనిపించారు. చేతిలో 6 వికెట్లు ఉన్న ఆస్ట్రేలియా ప్రస్తుతం 456 పరుగుల ఆధిక్యంలో ఉంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 44/2తో మూడో రోజు ఆట కొనసాగించిన న్యూజిలాండ్ ఏ దశలోనూ ఆకట్టుకోలేకపోయింది.

## లిఫ్టర్ సీమపై నాలుగేండ్ల నిషేధం



**న్యూఢిల్లీ:** భారత మహిళా వెయిట్ లిఫ్టర్ సీమపై నాలుగేండ్ల సస్పెన్షన్ వేటు పడింది. ఉత్ప్రేరకాలు వాడినందుకు గాను ఆమెపై నిషేధం విధిస్తున్నట్లు జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) వెల్లడించింది. విశాఖలో జరిగిన మహిళల జాతీయ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ సందర్భంగా సీమ నుంచి సేకరించిన శాంపిల్స్‌లో నిషేధిత ఉత్ప్రేరకాలు వాడినట్లు నిర్ధారణ కావడంతో ఆమెపై చర్యలు తీసుకున్నారు. 'నమూనాల్లో ఆమె (సీమ) నిషేధిత ఉత్ప్రేరకాలు వాడినట్లు స్పష్టమైంది. ఇది జాతీయ డోపింగ్ నిరోధక నిబంధనలకు విరుద్ధం కావడంతో ఆమెపై చర్యలు తీసుకున్నాం' అని శనివారం నాడా ఒక ప్రకటనలో పేర్కొంది.

## కేరళ, నార్త్‌ఈస్ట్ మ్యాచ్ డ్రా

**కొచ్చి:** ఐఎస్‌ఎల్ ఆరో సీజన్‌లో భాగంగా శనివారమిక్కడ కేరళ బ్లాస్టర్స్ - నార్త్‌ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సీ మధ్య జరిగిన మ్యాచ్ 1-1తో సమమైంది. మ్యాచ్ ఆసాంతం హోరాహోరీ పోరు సాగగా... ఇరు జట్లు పెనాల్టీ సాయంతోనే చెరో గోల్ సాధించడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. కేరళ తరపున బర్తలోమే ఓగ్బెచే (43వ ని.లో) ఓ గోల్ చేయగా రెండో అర్ధభాగం మొదలైన కాసేపటికి నార్త్‌ఈస్ట్ స్టార్ ఆటగాడు అషిమో గ్యాన్ (50వ నిమిషం) కేరళ గోల్‌కీపర్‌ను బోల్తా కొట్టించి మ్యాచ్‌ను డ్రా చేశాడు.

## విజయం దిశగా ఇంగ్లండ్

లక్ష్యం 376; ప్రస్తుతం 121/1

**సెంచూరియన్:** దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టు రసవత్తరంగా సాగుతున్నది. ఒక దశలో ఇంగ్లండ్‌కు పరాజయం ఖాయం అనిపించిన ఈ పోరు.. అనూహ్య మలుపులు తిరుగుతున్నది. 376 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లిష్ జట్టు మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ కోల్పోయి 121 పరుగులు చేసింది. చేతిలో 9 వికెట్లు ఉన్న రూట్ సేన విజయానికి ఇంకా 255 పరుగులు చేయాల్సి ఉంది. ప్రస్తుతం బర్న్స్ (77), డెన్లీ (10) క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాట్స్‌మెన్ సమిష్టిగా విఫలమవడంతో తక్కువ పరుగులకే పరిమితమైన ఇంగ్లండ్.. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా పుంజుకుంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 72/4తో శనివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా 272 పరుగులకు ఆలౌటైంది. డసెన్ (51), నోర్జే (40), డికాక్ (34), ఫిలాండర్ (46) తలా కొన్ని పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్‌కు 5 వికెట్లు దక్కాయి.



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలో నిర్వహిస్తున్న శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాల్లో భాగంగా శనివారం స్వామివారు కూర్మావతారంలో భక్తులకు దర్శనమి చ్చారు. అర్చకులు స్వామివారికి ప్రత్యేక నివేదన చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీసీతారామచంద్ర స్వామివారితోపాటు 12 ఆళ్వార్ విగ్రహా లకు ఈ సందర్భంగా పూజలు నిర్వహిం చారు. కూర్మావతారంలో స్వామివారిని అందంగా అలంకరించి పల్లకీపై మిథిలా ప్రాంగణానికి తీసుకొచ్చారు. అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం స్వామివారు వరాహావతా రంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.
- భద్రాచలం, నమస్తేతెలంగాణ

## నేరెళ్ల వేణుమాధవ్‌కు ఘన నివాళి




నేరెళ్ల వేణుమాధవ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ బండా ప్రకాశ్

**సిద్ధార్థనగర్(వరంగల్):** ప్రపంచ ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు నేరెళ్ల వేణుమాధవ్ జయంతి సందర్భంగా పలువురు ఘన నివాళుల ర్పించారు. శనివారం వరంగల్ నగరం హన్మకొండ పబ్లిక్‌గార్డెన్‌లో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నేరెళ్ల వేణుమాధవ్ 88వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నేరెళ్ల విగ్రహాన్ని రాజ్యసభ సభ్యులు బండా ప్రకాశ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాకారులకు పుట్టినిల్లు ఓరుగల్లు గా అభివర్ణించారు. నేరెళ్ల వేణుమాధవ్ తన మిమిక్రీ కళతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండా ప్రకాశ్‌రావు, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెట్లకు జీవం పోసిన గీతకార్మికులు

**వీర్నపల్లి:** దశాబ్ద కాలంగా తమకు ఉపాధినిచ్చిన ఈత చెట్లను ఒకచోటు నుంచి మరో చోటికి తరలించి గీత కార్మికులు వాటికి జీవం పోశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లిలో సుమారు 20 గీత కార్మిక కుటుంబాలు ఈత చెట్లతో ఉపాధి పొందుతున్నాయి. గౌడ సంఘానికి సంబంధించిన స్థలాన్ని విక్రయించడంతో అక్కడ ఉన్న సుమారు 50 ఈత చెట్లను మరో ప్రాంతానికి తరలించారు. ఈత చెట్లే తమ జీవనాధారమని, వాటికి పునర్జీవం పోసి కాపాడే ప్రయత్నం చేస్తున్నామని పలువురు గీత కార్మికులు పేర్కొన్నారు.



వీర్నపల్లిలో ఈత చెట్టును మరోచోటికి తరలిస్తున్న గీత కార్మికులు






నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి. చిత్రంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఉన్నారు.

## ప్రజలంతా టీఆర్‌ఎస్ వైపే..

- గులాబీ జెండా ఎగిరితేనే పట్టణాల అభివృద్ధి
- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

**మిర్యాలగూడ టౌన్:** సీఎం కేసీఆర్ వేసే ప్రతి అడుగు ప్రజల కోసమేనని, అందుకే రాష్ట్రంలో ఏ ఎన్నికలొచ్చినా ప్రజలంతా టీఆర్‌ఎస్ వైపే నిలుస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి మాట్లాడారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అందుతున్న సంక్షేమ ఫలాలను గుర్తించి మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చా రు. సమావేశంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి నందికొండలో నాగార్జు సాగర్ ఎమ్మెల్యే నోముల నర్సింహ అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించి కార్యకర్తలకు ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు.



మహబూబ్‌నగర్‌లో టీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



పెద్దపల్లిలో కాంగ్రెస్ ఎంపీటీసీ రుక్కమ్మను టీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

# టీఆర్‌ఎస్‌లో చేరికల జోష్

- పెద్ద సంఖ్యలో చేరుతున్న ఇతర పార్టీల నాయకులు
- స్వాగతిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు



మిర్యాలగూడలో మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

**నమస్తేతెలంగాణ నెట్‌వర్క్:** గులాబీ పార్టీలోకి చేరికలు జోరందుకున్నాయి. శనివారం ఆయా జిల్లాల్లో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టీఆర్‌ఎస్ గూటికి చేరారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై గులాబీ జెండా కప్పుకొంటున్నట్టు పలువురు నాయకులు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో టీఆర్‌ఎస్ గెలుపుతో ప్రజలంతా సీఎం కేసీఆర్ వైపున్నట్టు నిరూపించారని మంత్రి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి అనంతరెడ్డితోపాటు వంద మంది నాయకులు, కార్యకర్తలు ఎక్సైజ్ శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసే వివిధ పార్టీల నాయకులు టీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ టీడీపీ నాయకుడు కట్టా సతీశ్‌తోపాటు మునగాల మండలం కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం, కోదాడకు చెందిన 250 మంది, అనంతగిరి మండలం పాలవరం సర్పంచ్ బెల్లంకొండ నాగేంద్రమ్మ ధనమూర్తితోపాటు సుమారు 100 మంది ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ అనంతమ్మతోపాటు దాదాపు 500 మంది ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో టీఆర్‌ఎస్ కండువా కప్పుకొన్నారు. నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో జరిగిన టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 30 మంది నాయకులు, కార్యకర్తలు కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామ కాంగ్రెస్ ఎంపీటీసీ జక్కుల రుక్కమ్మతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు.

## పంచాయతీ కార్యదర్శి, ఇద్దరు ఎఫ్‌ఏల సస్పెన్షన్

**నవాబ్‌పేట :**

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఓ పంచాయతీ కార్యదర్శితోపాటు ఇద్దరు ఫీల్డ్‌అసిస్టెంట్లపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జరిగిన సమీక్షకు హాజరైన కలెక్టర్ రొనాల్డ్‌రోస్ పలు అభివృద్ధి పనుల పురోగతిపై వెంకటేశ్వరతండా పంచాయతీ కార్యదర్శి జావేద్, కొల్లూర్ ఫీల్డ్‌అసిస్టెంట్ శివప్రసాద్, మరికల్ ఫీల్డ్ అసిస్టెంట్ చిన్నయ్యలను ప్రశ్నించారు. వారి నుంచి సరైన సమాధానాలు రాకపోవడం.. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నారన్న ఆరోపణలు ఉండటంతో ముగ్గురిని సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## బాలికపై విద్యావలంటీర్ లైంగిక వేధింపులు

**కొత్తగూడెం క్రైం:** ఐదో తరగతి బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఓ విద్యావలంటీర్‌పై పోక్సోతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన ఘటన కొత్తగూడెంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతకొత్తగూడెంలోని జెడ్పీఎస్‌ఎస్‌లో అదే ప్రాంతానికి చెందిన ఓ బాలిక ఐదో తరగతి చదువుతున్నది. ఇదే పాఠశాలలో గణేశ్ బస్తీకి చెందిన పీవీకే ఆనంద్ విద్యావలంటీర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 20న ఆనంద్ సదరు బాలికను పాఠశాల ఆవరణలోని టాయ్‌లెట్ దగ్గరకు తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించాడు. కూతురి ప్రవర్తనలో మార్పు కనిపించడంతో శుక్రవారం తల్లిదండ్రులు ఆమెను ఆరా తీశారు. బాలిక అసలు విషయం తెలుపడంతో సాయంత్రం వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.



మయూరి పార్క్‌లో నిర్వహించిన వనభోజన కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి టీ తాగుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## ఆర్టీసీ ఉద్యోగులను కాపాడుకుంటాం

- ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మయూరి పార్క్‌లో ఆర్టీసీ ఉద్యోగుల వనభోజనం

**మహబూబ్‌నగర్, నమస్తేతెలంగాణ:** ఆర్టీసీ ఉద్యోగులను కాపాడుకుంటామని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ సమీపంలోని మయూరి పార్క్‌లో ఆర్టీసీ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నా రు. ఆర్టీసీని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు అండగా ఉండేందుకుగాను సమ్మె కాలానికి కూడా వేతనాన్ని సీఎం కేసీఆర్ అందిస్తున్నారని చెప్పారు. గతంలో ఉద్యోగులకు వనభోజన కార్యక్రమాలు చేపట్టలేదని, ఉద్యోగులంతా ఒక రోజు ఆహ్లాదకర వాతా వరణంలో గడపడం చాలా ఆనందంగా ఉన్న దన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం అశోక్‌రాజు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ‘పల్లెప్రగతి’తో నూతన ఒరవడి

- 70 ఏండ్లలో చూడని ప్రగతిని చూస్తున్నాం
- ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- రెండో విడుత పల్లెప్రగతిపై అవగాహన సదస్సు




మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో ఎమ్మెల్యేలు క్రాంతికిరణ్, భూపాల్‌రెడ్డి , తదితరులు

**సంగారెడ్డి, నమస్తేతెలంగాణ ప్రధానప్రతినిధి:** సీఎం కేసీఆర్ ముందుచూపుతో చేపట్టిన ‘పల్లె ప్రగతి’ నూతన ఒరవడి సృష్టిస్తున్నదని, ఈ కార్యక్రమం దేశానికే స్ఫూర్తిగా నిలువనున్నదని ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మొదటి విడుతలో 30 రోజుల ప్రణాళిక పేరుతో గ్రామాలను బాగు చేసుకున్నామని, అదే స్ఫూర్తితో ఇప్పుడు పల్లెప్రగతితో గ్రామాల్లో మిగిలిపోయిన పనులు చేపట్టాలన్నారు. జనవరి 2 నుంచి 11 వరకు చేపట్టనున్న పల్లెప్రగతిపై జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులకు సంగారెడ్డి శివారులోని ఎంఎన్‌ఆర్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడారు. పల్లెప్రగతితో సర్పంచ్‌లకు మంచి పేరొచ్చిందన్నారు. ఏన్నో ఏండ్ల తరువాత గ్రామానికి వచ్చిన వారు.. బాగుపడిన ఊరిని చూసి ఆశ్చర్యపోతున్నారన్నారు. పంచాయతీ కార్యదర్శి నుంచి కలెక్టర్ వరకు, జెడ్పీ చైర్మన్ నుంచి జెడ్పీటీసీ వరకు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడంతోనే మంచి ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు. రెండో విడుతలోనూ అదే స్ఫూర్తితో విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి నిధుల కొరత లేదని, ఈజీఎస్ నుంచి మెటీరియల్ కంపొడ్స్ కింద సీఎం కేసీఆర్ రూ.100 కోట్లు విడుదల చేశారని.. పంచాయతీలకు ప్రతి నెలా రూ.339 కోట్లు ప్రభుత్వం విడుదల చేస్తున్నదన్నారు. గ్రామాల్లో శ్మశానవాటికలు, డంప్‌యార్డుల నిర్మాణం పూర్తి చేయాలని, పంచాయతీలకు వెంటనే ట్రాక్టర్లు అందించాలని అధికారులను ఆదేశించారు.

**తాలెల్మ గ్రామస్థులకు ఫోన్ చేసిన మంత్రి..**

గ్రామాల్లో ఉదయం కూడా వీధిలైట్లు వెలగడం వల్ల బిల్లుల భారం పంచాయతీలపై పడుతుందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. అన్ని పంచాయతీల్లో వీధిలైట్లకు ఆన్ ఆఫ్ సిస్ట మ్ అమర్చాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఉదయం వీధిలైట్లు వెలుగుతున్నాయా..? అని సమావేశంలో మంత్రి అడుగగా.. అందోలు మండలం తాలెల్మ సర్పంచ్ లింగం లేచి తమ గ్రామంలో ఉదయం ఆఫ్ చేస్తున్నామని చెప్పారు. అతడు చెప్పింది నిజమేనా? అని తెలుసుకోవడానికి అదే గ్రామానికి చెందిన ఏఎన్‌ఎం రాజుకు మంత్రి వేదికపై నుంచే ఫోన్ చేసి తెలుసుకున్నారు. గ్రామంలో ఉంటే విద్యుత్ స్తంభంపై లైటు వెలుగుతుందా..? చూసి చెప్పాలన్నారు. వెలగడం లేదని చెప్పడంతో మంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు. సర్పంచ్‌లు పంచాయతీకి సంబంధించిన విద్యుత్ బిల్లులు చెల్లించి అధికారులతో సహకరించాలని కోరారు. ఈ సదస్సులో ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు చంటి క్రాంతికిరణ్, భూపాల్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వాకీటాకీలు చేరవేస్తూ..

పోలీసులకు పట్టుబడిన వ్యాపారి

**భద్రాచలం, నమస్తే తెలంగాణ:** మావోయిస్టులకు వాకీటాకీలు చేరవేస్తూ భద్రాచలం పట్టణానికి చెందిన ఓ వ్యాపారి పోలీసులకు చిక్కాడు. పోలీసుల కథనం ప్రకారం.. భద్రాచలం పట్టణంలోని విజయ్‌భాస్కర్ సినిమాహాల్ పక్కన వ్యాపారం నిర్వహిస్తున్న వివేకానంద నాలుగు వాకీటాకీలను మావోయిస్టులకు చేరవేసే క్రమంలో శుక్రవారం సాయంత్రం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ వద్ద భద్రాచలం ఏఎస్పీ, సీఐల నేతృత్వంలో తనిఖీలు చేయగా వివేకానంద దొరికాడు. ఆన్‌లైన్‌లో ఈ వాకీటాకీలను తెప్పించాడని, వీటిని మావోయిస్టులకు చేరవేస్తున్నాడనే పక్కా సమాచారం ఉన్నదని, అతని వద్ద నాలుగు వాకీటాకీలను స్వాధీనం చేసుకొన్నామని తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనలో మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.




సాగర్ డ్యాం ప్రధాన జల విద్యుత్ కేంద్రంలో లిఫ్ట్‌ను ప్రారంభిస్తున్న జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు

## విద్యుదుత్పత్తిలో తెలంగాణ నంబర్‌వన్

జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు

**నందికొండ:** విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, సరఫరాలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నదని టీఎస్‌జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు అన్నారు. శనివారం నాగార్జునసాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు. రూ.25 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన లిఫ్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ నిరంతరాయంగా అందిస్తున్నామని తెలిపారు. గతంలో కంటే ఈ ఏడాది జల విద్యుదుత్పత్తి గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఈసారి హైడల్‌లో 4,020 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడంతో రాష్ట్రానికి రూ.700 కోట్ల ఆదాయం సమకూరిందని వెల్లడించారు. సీఎం కేసీఆర్ ఆదేశానుసారం రాష్ట్రంలో కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం అందిస్తున్నామన్నారు. నాగార్జునసాగర్‌లోని జల విద్యుత్ కేంద్రంలో జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం టీఎస్ జెన్‌కో ఇంటర్ ప్రాజెక్టు కబడ్డీ, టెబుల్‌టెన్నిస్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో హైడల్ డైరెక్టర్ వెంకట్‌రాజన్, సీఈలు ఉపేంద్ర, ఎల్లయ్య, ఎస్‌ఈలు రాజనర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌కుమార్, వెంకట్‌రమణ, వినోద్‌కుమార్, ఈఈ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో శనివారం రాత్రి గూడ్స్ పట్టాలు తప్పింది. రైల్వే జంక్షన్ పరిధిలోని యార్డు నుంచి రాత్రి గూడ్స్ బయలు దేరగా అదుపుతప్పి రెండు వ్యాగన్లు పట్టాలు తప్పాయి. సైరన్ మోగడంతో ఎమర్జెన్సీ సిబ్బంది వచ్చి వ్యాగన్లను పట్టాలపైకి తీసుకొచ్చారు.
- కాజీపేట

## గర్భం దాల్చిన డిగ్రీ విద్యార్థిని

ఘటనపై ఆర్డీవో విచారణ

**ఆసిఫాబాద్, నమస్తే తెలంగాణ:**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఓ విద్యార్థిని గర్భం దాల్చినట్లు వచ్చిన ఆరోపణలపై శనివారం ఆర్డీవో సిడాం దత్తు విచారణ చేపట్టారు. కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఇటీవల సిర్పూర్(టి) దవాఖానకు తరలించి పరీక్షలు చేయించారు. వీరిలో ఒకరు గర్భం దాల్చినట్టు తెలియడంతో ఆమెను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించి చికిత్స అందించినట్టు సమాచారం. దీనిపై ఆర్డీవో సిడాం దత్తు విచారణ చేపట్టారు. ఇదిలాఉండగా ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత, గిరిజన ఆదివాసీ సంఘాల నాయకులు శనివారం ఆందోళనకు దిగారు. కాగా, ప్రిన్సిపాల్‌కు ఈ విషయంలో ఎలాంటి సంబంధం లేదని, కొందరు కావాలనే అలా చేస్తున్నారని ప్రిన్సిపాల్‌కు మద్దతుగా విద్యార్థులు కళాశాల ఎదుట బైఠాయించారు. ఆర్డీవో దత్తు, డీఎస్పీ సత్యనారాయణ, జీసీడీవో శకుంతల విద్యార్థులకు నచ్చజెప్పి తరగతులకు పంపించారు.

## అందోల్ ఎమ్మెల్యేపై ఫేస్‌బుక్‌లో తప్పుడు పోస్టులు

నిందితుడి అరెస్టు


**అందోల్, నమస్తే తెలంగాణ:** అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌పై ఫేక్ ఐడీతో ఫేస్‌బుక్‌లో తప్పుడు పోస్టులు పెట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. జోగిపేట ఎస్సై వెంకటరాజాగౌడ్ కథనం ప్రకారం.. జోగిపేటకు చెందిన కట్టెల సంజీవ్ ఫేక్ ఐడీతో ఫేస్‌బుక్‌లో ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పోస్టులు పెడుతున్నాడు. ఈ క్రమంలో చంటి హృదయ్‌కిరణ్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన పోలీసులు సంజీవ్‌పై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు.

### చలికాలం

| జిల్లా | కనిష్ఠం | గరిష్ఠం | జిల్లా | కనిష్ఠం | గరిష్ఠం |
|---|---|---|---|---|---|
| | | | మెదక్ | 15.1 | 29.3 |
| | | | నల్లగొండ | 15.2 | 28.4 |
| | | | వికారాబాద్ | 15.6 | 32.4 |
| ఆదిలాబాద్ | 7.1 | 24.8 | నిజామాబాద్ | 15.9 | 25.3 |
| కుమ్రంభీం ఆసిఫాబాద్ | 8.0 | 28.0 | సంగారెడ్డి | 15.9 | 27.9 |
| కామారెడ్డి | 11.0 | 27.0 | రంగారెడ్డి | 16.0 | 26.0 |
| ములుగు | 11.0 | 29.0 | మహబూబాబాద్ | 16.0 | 27.0 |
| సిద్దిపేట | 12.0 | 24.0 | వనపర్తి | 16.6 | 31.4 |
| పెద్దపల్లి | 12.0 | 25.0 | నిర్మల్ | 17.0 | 27.0 |
| జగిత్యాల | 12.0 | 28.0 | భద్రాద్రి కొత్తగూడెం | 17.0 | 28.0 |
| మంచిర్యాల | 12.2 | 28.8 | సూర్యాపేట | 17.0 | 29.0 |
| రాజన్న సిరిసిల్ల | 13.0 | 26.0 | మేడ్చల్ | 18.0 | 26.6 |
| జయశంకర్ భూపాలపల్లి | 13.0 | 27.0 | హైదరాబాద్ | 18.0 | 26.6 |
| వరంగల్ రూరల్ | 13.0 | 27.0 | ఖమ్మం | 18.0 | 29.0 |
| కరీంనగర్ | 14.0 | 24.0 | నాగర్‌కర్నూల్ | 18.0 | 29.1 |
| వరంగల్ అర్బన్ | 14.0 | 26.5 | జోగులాంబ గద్వాల | 19.0 | 26.1 |
| జనగామ | 14.1 | 25.0 | మహబూబ్‌నగర్ | 20.0 | 30.0 |
| యాదాద్రి భువనగిరి | 15.0 | 27.0 | నారాయణపేట | 20.0 | 30.0 |

## 30 కిలోల గంజాయి పట్టివేత

- నలుగురు నిందితుల అరెస్టు
- వివరాలు వెల్లడించిన డీసీపీ శ్రీనివాస్



పట్టుబడ్డ గంజాయి, నిందితులను చూపిస్తున్న పోలీసులు

**కరీంనగర్ క్రైం :** విద్యార్థులు, యువకులను లక్ష్యంగా చేసుకుని గంజాయి రవాణా చేస్తున్న నలుగురు నిందితులను కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కమిషనరేట్ కేంద్రంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ నిందితులను మీడియా ఎదుట హాజరుపరిచి వివరాలు వెల్లడించారు. అక్రమ సంపాదనే ధ్యేయంగా గంజాయి పండించి సరఫరా చేస్తూ యువతను ఆ మత్తులోకి దింపుతున్నారన్న పక్కా సమాచారం మేరకు విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ క్రమంలో శనివారం తెలంగాణచౌక్‌లో టాస్క్‌ఫోర్స్, టూటౌన్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి రవాణా చేస్తున్న నలుగురు పట్టుబడ్డారని తెలిపారు. పట్టుబడిన నిందితులను విచారించగా కుమ్రంభీం జిల్లాకు చెందిన జంగె జనార్దన్, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన పూసల హరికృష్ణ, ధర్మారానికి చెందిన రేగుల శ్రీధర్, వంగర నవీన్‌గా గుర్తించారు. నిందితుల నుంచి 30 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించి విచారించినట్లు తెలిపారు. నిందితులు నలుగురు ఓ ముఠాగా ఏర్పడి సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి అడవుల్లో సాగు చేసిన గంజాయిని సంచుల్లో నింపుకుని ఆర్టీసీ బస్సులు, మోటార్ సైకిళ్ల ద్వారా కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌కు సరఫరా చేస్తున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. నిందితులపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు డీసీపీ తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్, టూటౌన్ పోలీసులను డీసీపీ అభినందించారు. సమావేశంలో సీఐలు దేవారెడ్డి, ప్రకాశ్, శశిధర్‌రెడ్డి, ఎస్‌ఐ వంశీ, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ

# జిందగీ

ఆదివారం 29 డిసెంబర్ 2019 WWW.NTNEWS.COM /nt.zindagi

**కుటుంబ కథలు, వాస్తవిక ఇతివృత్తాలతో 2019 ఏడాది తెలుగు ప్రేక్షకులకు నవ్యమైన అనుభూతిని మిగిల్చింది. ప్రయోగాలకు పెద్దపీట వేస్తూ రూపొందిన చిన్న సినిమాలు అంచనాలకు మించి రాణించి అద్భుతమైన విజయాల్ని అందుకున్నాయి. కుటుంబ కథాంశాలతో తెరకెక్కిన సినిమాలు నవ్విస్తూనే మనసుల్ని కదిలించాయి. తెలంగాణ నేపథ్య కథాంశాలతో సినిమాల్ని తెరకెక్కించే ట్రెండ్ ఈ ఏడాది పెరిగింది. తెలంగాణ భాష, సంస్కృతులకు కమర్షియల్ హంగులు అద్దుతూ రూపొందిన పలు సినిమాలు థియేటర్లలో సందడి చేశాయి. తెలంగాణ కథాంశాలతో మరిన్ని మంచి సినిమాలు రూపొందించడానికి స్ఫూర్తిని అందించాయి. 2019 ఏడాది భిన్నమైన అనుభూతుల సమాహారంగా తెలుగు ప్రేక్షకులకు మధురజ్ఞాపకాల్ని మిగిల్చింది.**











# వాస్తవికతకు పట్టం


Rewind 2019

2019లో నవ్యతకు పెద్దపీట వేస్తూ ప్రయోగాత్మక కథాంశాలతో దర్శకనిర్మాతలు చేసిన చిరు ప్రయత్నాలు ప్రేక్షకుల ఆదరాభిమానాల్ని సొంతం చేసుకున్నాయి. రొటీన్‌కు భిన్నమైన ప్రయత్నంగా 'మత్తు వదలరా' చిత్రం సినీప్రముఖుల ప్రశంసల్ని సొంతం చేసుకుంటున్నది. కొత్త నటీనటులు, సాంకేతిక నిపుణులతో పరిమిత బడ్జెట్, వనరులతో కథను నమ్మి నిజాయితీగా తెరకెక్కించిన ఈ చిత్రం మంచి వసూళ్లను సాధిస్తున్నది. ఈ సినిమాతో అగ్ర సంగీత దర్శకుడు కీరవాణి తనయులు శ్రీసింహా హీరోగా, కాల భైరవ సంగీత దర్శకుడిగా అరంగేట్రంతోనే ప్రతిభను చాటుకున్నారు. డెలివరీ బాయ్‌గా పనిచేసే ఓ యువకుడికి ఎదురయ్యే పరిణామాలతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా దర్శకుడు రితేష్‌రానా ఈ సినిమాను తెరకెక్కించారు. స్నేహం, క్రైమ్, మర్డర్ మిస్టరీ, థ్రిల్లర్ అంశాల సమ్మిళితంగా నిర్మాతలు చెర్రి, హేమలత ఈ చిత్రాన్ని నిర్మించి విజయాన్ని అందుకున్నారు. డిటెక్టివ్ సినిమాలు తెలుగులో కొంత అరుదనే చెప్పాలి. గతంలో చిరంజీవి, మోహన్‌బాబు లాంటి అగ్రనటులు డిటెక్టివ్ పాత్రలతో ప్రేక్షకుల్ని రంజింపజేశారు. డిటెక్టివ్ జోనర్‌తో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చిన ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ప్రేక్షకాదరణను పొందింది. నవీన్ పొలిశెట్టి కథానాయకుడిగా ఆర్.ఎస్.జె స్వరూప్ తెరకెక్కించిన ఈ చిత్రం కొత్త ప్రయత్నంగా నిలిచింది. శవాలతో వ్యాపారం చేసే ఓ ముఠా ఆచూకీని కనిపెట్టే క్రమంలో ఓ ప్రైవేటు డిటెక్టివ్‌కు ఎదురైన పరిణామాలకు మదర్ సెంటిమెంట్, వినోదాన్ని మేళవిస్తూ సినిమాను రూపొందించారు. కథ, కథనాల్ని దర్శకుడు నడిపించిన విధానం, నవీన్ పొలిశెట్టి అభినయం వెరసి సినిమా బాక్సాఫీస్ వద్ద విజయ ఢంకా మోగించింది. 'మళ్లీ రావా' తర్వాత ఈ సినిమాతో నిర్మాతగా రాహుల్‌యాదవ్ నక్కా మరో పెద్ద సక్సెస్‌ను అందుకున్నారు. శ్రీవిష్ణు, సత్యదేవ్, నివేదా థామస్ ప్రధాన పాత్రల్లో వినూత్న ఇతివృత్తంతో తెరకెక్కిన 'బ్రోచేవారెవరురా' మంచి సినిమాగా నిలిచింది. కిడ్నాప్ డ్రామాకు వినోదాన్ని జోడిస్తూ తెరకెక్కించిన ఈ చిత్రం చక్కటి వినోదాన్ని పంచింది. ఇంటర్‌మీడియట్ చదివే నలుగురు మిత్రులకు, ఓ ఔత్సాహిక దర్శకుడు, స్టార్ హీరోయిన్‌లకు మధ్య సంబంధాన్ని ముడిపెడుతూ దర్శకుడు వివేక్ ఆత్రేయ ఉత్కంఠభరితమైన మలుపులతో స్క్రీన్‌ప్లే ప్రధానంగా కొత్త పంథాలో సినిమాను తెరకెక్కించారు. స్పానిష్ చిత్రం 'ఇన్విజిబుల్ గెస్ట్' ఆధారంగా రూపొందిన 'ఎవరు' చిత్రం ఊహకందని మలుపులతో, విభిన్నమైన పాత్ర చిత్రణలతో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసింది. మర్డర్ మిస్టరీ కథాంశంతో దర్శకుడు వెంకట్ రామ్‌జీ ఈ చిత్రాన్ని రూపొందించారు. ఓ హత్య వెనకున్న రహస్యాన్ని తెలుసుకోవడం కోసం అవినీతి పరుడైన పోలీస్ అధికారి సాగించిన పరిశోధనతో మొదలైన కథలో చోటుచేసుకునే పరిణామాలు ఉత్కంఠభరితంగా సినిమాను తీర్చిదిద్దారు. పోలీస్ అధికారిగా, తండ్రి చంపిన వారిపై ప్రతీకారం తీర్చుకునే కొడుకుగా అడివి శేష్, ప్రతినాయిక ఛాయలున్న పాత్రలో రెజీనా, నవీన్‌చంద్ర నటన సినిమా విజయానికి దోహదం చేసింది.

## తెలంగాణ కథలకు పట్టం

ఈ ఏడాది తెలుగు చిత్రసీమలో తెలంగాణ యాస, భాష, సంస్కృతులకు పెద్దపీట వేస్తూ రూపొందిన సినిమాలన్నీ అద్భుతమైన విజయాల్ని అందుకున్నాయి. విశ్వక్‌సేన్ కథానాయకుడిగా నటిస్తూ దర్శకత్వం వహించిన 'ఫలక్‌నుమా దాస్' చిత్రం బాక్సాఫీస్ వద్ద సందడి చేసింది. ఫలక్‌నుమా ప్రాంత గల్లీలను, అక్కడి వాతావరణాన్ని, వేషభాషల్ని, యాసల్ని వాస్తవిక కోణంలో ఆవిష్కరిస్తూ విశ్వక్‌సేన్ ఈ సినిమాను రూపొందించారు. తెలంగాణ చేనేతకారుడు, ఆసుయంత్రం రూపకర్త చింతకింది మల్లేశం జీవితం ఆధారంగా తెరకెక్కిన 'మల్లేశం' చిత్రం అభినందనీయ ప్రయత్నంగా విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల మెప్పును పొందింది. తెరమరుగున పడిన సామాన్య చేనేతకారుడి స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని హృదయానికి హత్తుకునేలా ఈ సినిమాలో చూపించారు దర్శకుడు రాజ్.ఆర్. ఆసుయంత్రం రూపకల్పనలో చింతకింది మల్లేశానికి ఎదురైన అవరోధాల్ని వాస్తవికంగా ఆవిష్కరించారు. తెలంగాణ పల్లె జీవనాన్ని, సామాజిక పరిస్థితుల్ని కళ్లకు కట్టినట్లుగా ఈ సినిమాలో చూపించారు. దొరసానితో ప్రేమలో పడిన సామాన్యుడి కథతో తెరకెక్కిన 'దొరసాని' చిత్రంలో 1970-80ల కాలం నాటి తెలంగాణ పరిస్థితుల్ని, దొరల ఆధిపత్యాన్ని, సాంఘిక అసమానతల్ని అద్భుతంగా ఆవిష్కృతం చేశారు చిత్రబృందం. వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కె.వి.ఆర్ మహేంద్ర తెరకెక్కించిన ఈ చిత్రం మంచి సినిమాగా నిలిచింది. ఈ సినిమాతో విజయ్ దేవరకొండ సోదరుడు ఆనంద్ దేవరకొండ, రాజశేఖర్ జీవితల తనయ శివాత్మిక తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసి ఆకట్టుకున్నారు. 'ఎఫ్-2' సినిమాలో బోరబండ కుర్రాడిగా వరుణ్‌తేజ్ హైదరాబాదీ యాసతో వైవిధ్యాన్ని చాటుకున్నారు. 'ఇస్మార్ట్‌శంకర్'సినిమాలో పాతబస్తీ యువకుడిగా రామ్ మాస్ ప్రేక్షకుల్ని మెప్పించారు. ఈ సినిమాలో వరంగల్ యువతిగా నభా నటేష్ తెలంగాణ శైలి సంభాషణలతో చలాకీ నటనను కనబరిచింది. బిత్తిరి సత్తి కథానాయకుడిగా నటించిన 'తుపాకిరాముడు' మంచి ప్రయత్నంగా నిలిచింది. అలాగే రాజశేఖర్ నటించిన 'కల్కి', వరుణ్‌తేజ్ 'గద్దలకొండ గణేష్' చిత్రాలు తెలంగాణ నేపథ్య ఇతివృత్తాలతో రూపొందాయి.






## సకుటుంబ సపరివార సమేతంగా..








ఈ ఏడాది కుటుంబ విలువలు, అనుబంధాలు, ఆప్యాయతలు ప్రధానంగా తెరకెక్కిన చిత్రాలు నిర్మాతలకు లాభాల పంటను పండించాయి. 'ఎఫ్-2' చిత్రం ఈ ఏడాది అతిపెద్ద విజయాల్లో ఒకటిగా నిలిచింది. భర్తతో పాటు ప్రియుడిని చెప్పుచేతల్లో పెట్టుకోవాలని ప్రయత్నించే అక్కాచెల్లెళ్లు, వారి కారణంగా తోడల్లుళ్లైన ఇద్దరు వ్యక్తులు ఎదుర్కొన్న ఇబ్బందుల్ని వినోదాత్మక పంథాలో ఆవిష్కరించిన దర్శకుడు అనిల్‌రావిపూడి కుటుంబ ప్రేక్షకుల్ని థియేటర్లకు రప్పించడంలో సఫలమయ్యారు. ఈ సినిమాలో భార్యాబాధితుడిగా వెంకటేష్ తనదైన కామెడీ టైమింగ్‌తో అలరించగా వరుణ్‌తేజ్ తెలంగాణ యాసతో మెప్పించారు. 'వెంకీమామ'తో ఈ విజయ పరంపరను కొనసాగించారు వెంకటేష్. మేనల్లుడు నాగచైతన్యతో తొలిసారి ఆయన కలిసి నటించిన ఈ చిత్రం మంచి కలెక్షన్స్‌ను సాధిస్తున్నది. విధిని జయించే శక్తి ప్రేమకు ఉందనే కథాంశంతో దర్శకుడు కె.ఎస్. రవీంద్ర ఈ సినిమాను రూపొందించారు. కథ, కథనాల కంటే మామ అల్లుళ్లైన వెంకటేష్, నాగచైతన్యల కాంబినేషన్‌పై ఆశలు పెట్టుకొని రూపొందించిన ఈ చిత్రం మంచి లాభాలను తెచ్చిపెట్టింది. 'ఓ బేబీ' తో ఈ ఏడాది తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించారు సమంత. డెబ్బై ఏళ్ల బామ్మ ఇరవై నాలుగేళ్ల యువతిగా మారి తాను కోల్పోయిన జీవితాన్ని తిరిగి ఎలా అనుభవించిందనే కథాంశంతో దర్శకురాలు నందిని రెడ్డి హృద్యంగా ఈ సినిమాను రూపొందించారు. కొరియన్ చిత్రం 'మిస్ గ్రానీ' ఆధారంగా రూపొందిన ఈ చిత్రం కుటుంబ ప్రేక్షకుల మనసుల్ని గెలుచుకున్నది. క్రికెటర్ కావాలనే కలతో పాటు ప్రేమలో ఓడిపోయి ఆ జ్ఞాపకాలతో బతికే ఓ భర్త, అతడి ప్రేమను పొందడానికి అనుక్షణం తపించే భార్య మధ్య సంఘర్షణ మనసుల్ని కదిలించేలా 'మజిలీ' సినిమాలో చూపించారు దర్శకుడు శివనిర్వాణ. సాయితేజ్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందిన 'ప్రతిరోజూ పండగే' చిత్రాన్ని కుటుంబ ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. అంతిమ ఘడియల్లో ఉన్న తాతయ్యను ఆనందంగా ఉంచడం కోసం ఓ మనవడు చేసే ప్రయత్నాలతో వినోదం, సెంటిమెంట్ సమ్మిళితంగా రూపొందిన ఈ చిత్రం మంచి సినిమాగా నిలిచింది.






## అమ్మో బొమ్మా..!



**మీ పిల్లలు ఎక్కువసేపు బొమ్మలతో ఆడుకుంటున్నారా? అయితే జాగ్రత్త! అలాంటి పిల్లలు అనారోగ్యం బారినపడే అవకాశాలు చాలా ఎక్కువ. మన దేశంలోకి దిగుమతి అవుతున్న 66.90 శాతం బొమ్మలు చాలా ప్రమాదకరమని భారత నాణ్యతా కౌన్సిల్ (క్యూసీఐ) తెలిపింది.**

చాలామంది తల్లిదండ్రులు 'బొమ్మల వల్ల పిల్లలకు ఏం ప్రమాదం ఉంటుందిలే' అనుకుంటూ ఉంటారు. పిల్లల ఇష్టం, బొమ్మల క్వాలిటీ చూసి వాటిని కొనుగోలు చేస్తుంటారు. ఆ బొమ్మలు ఎంత ప్రమాదకరమో పరిశీలించడానికి సరైన పద్ధతులేమీ ఉండవు. భారత నాణ్యతా కౌన్సిల్( క్యూసీఐ) రిపోర్ట్ ప్రకారం.. భారత్‌లోకి దిగుమతి అవుతున్న 66.90 శాతం బొమ్మలు పిల్లలకు ప్రమాదకరం. ఇక్కడ దిగుమతి అయిన వాటిలో చాలా బొమ్మలు మెకానికల్, కెమికల్, మిగతా పరిశోధనల్లో విఫలమైనట్లు క్యూసీఐ సర్‌ప్రైజ్ పద్ధతిలో చేసిన ఒక అధ్యయనంలో తేలింది. క్యూసీఐ వివరాల ప్రకారం ఈ బొమ్మల్లో రసాయనాలు నిర్ధారిత మోతాదు కంటే ఎక్కువగా ఉన్నాయి. వాటివల్ల పిల్లలకు చాలా రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కానీ, సామాన్యులకు దాని గురించి పెద్దగా తెలీదు. చిన్న పిల్లల బొమ్మల్లో కొన్నింటిపై టాక్సిక్, నాన్ టాక్సిక్ అని రాసుంటుంది. అదేంటో కొనేవారికి సరిగా తెలీదు. వేర్వేరు కేటగిరీల్లో మొత్తం 121 రకాల బొమ్మలపై పరిశోధనలు చేశారు క్యూసీఐ సిబ్బంది. పరిశోధనా ఫలితాల్లో బొమ్మల్లో హానికారక రసాయనాల మోతాదు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. వాటివల్ల పిల్లలు గాయపడవచ్చు, చర్మ సంబంధ వ్యాధులకు గురికావచ్చు. విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ (డీజీఎఫ్‌టీ) ఒక నోటిఫికేషన్ ప్రకారం మన దేశంలోకి విదేశాల నుంచి వచ్చే బొమ్మలను ఎన్ఏబీఎల్ ల్యాబ్‌కు పంపిస్తారు. అవి సరిగా లేకుంటే ఆ సరుకును భారత్‌లోకి రానివ్వరు. దీంతో కొందరు అక్రమ మార్గంలో వాటిని దేశంలోకి చేరవేస్తున్నారు. భారత్‌లోకి వచ్చే బొమ్మల్లో అత్యధికంగా చైనా నుంచే వస్తున్నాయి. పిల్లలు ఆడే బొమ్మలతో జరభద్రం. కెమికల్ ఎక్కువగా ఉన్న బొమ్మలను వారిని దూరంగా ఉంచండి.

## తలనొప్పిగా ఉందా?



**తలనొప్పితో నేటితరం సతమతమవుతున్నారు. కారణం ఏదైనా తలకు పనిపడుతుంది. అందుకు సరైన కళ్లద్దాలు వాడుతున్నా ఒక్కోసారి పరిష్కారం దొరకడం లేదు. అసలు తలనొప్పి ఎందుకు వస్తుంది? ఏ భాగంలో వస్తుందో కనుక్కోండి.**

- మైగ్రేన్ తలనొప్పి ఆత్మహత్యకు కూడా ప్రేరేపించేంత శక్తిమంతమైంది. ఇది ఒకసారి మొదలైతే కొన్నిరోజుల వరకు వెంటాడుతుంటుంది. తల కుడి, ఎడమ భాగంలో వస్తుంది. చిన్న శబ్దాలకు, కాంతికి ప్రభావం చూపుతుంది. దీంతో వికారం, వాంతులు మొదలవుతాయి. నొప్పి తీవ్ర స్థాయికి చేరకముందే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.
- టెన్షన్లు, పనిఒత్తిడి వల్ల కూడా తలనొప్పి వస్తుంది. అయితే ఇది ఎక్కువసేపు ఉండదు. అలా అని ఆ కొన్ని నిమిషాలు భరించలేని తలనొప్పిని తట్టుకునేందుకు దగ్గర్లోని దుకాణానికి వెళ్లి టాబ్లెట్ తీసుకొని వేసుకోవాలి. అయినా తగ్గకుంటే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.
- సైనస్ తలనొప్పి ముక్కు, నుదిటి వెనుక (కళ్ల కింద), కంటి దిగువ భాగంలో ఎముకల వెనుక నొప్పిని కలిగిస్తుంది. అదనంగా పొత్తి కడుపులో నొప్పి, కొరికేటప్పుడు పై దంతాలలో సలుపు, ఆ సమయంలో వాసన కూడా పసిగట్టలేకపోవచ్చు.
- చప్పట్లు కొట్టినప్పుడు శబ్దం, విస్ఫోటనం చెందుతున్నప్పుడు పిడుగు తలనొప్పి ఆకస్మాత్తుగా బాధాకరమైన తలనొప్పిగా అదృశ్యమవుతుంది. దీంతో పక్షవాతం, మెదడులో రక్తస్రావం, రక్తనాళాల చీలిక, మెదడులో ఇన్ఫెక్షన్, మెదడులో రక్తప్రవాహాన్ని అడ్డుకోవడం లాంటివి జరుగుతాయి.
- సాధారణంగా క్లస్టర్ తలనొప్పి కళ్లవెనుక భాగంలో కనిపిస్తుంది. నొప్పి ఉన్నప్పుడు కళ్లు ఎర్రబడడం, రెప్పపాటు, చెమట, కండ్లవాపు కనిపిస్తాయి. ముక్కునుంచి, కళ్లనుంచి నీరు కారుతుంది. కొంతమందిలో ఇది రోజుకు నాలుగు సార్లు కనిపిస్తుంది. ఇది మహిళలకంటే పురుషుల్లో ఎక్కువగా కనిపిస్తుంది.


### వంటింటి చిట్కాలు



- వెండి వస్తువుల్ని టూత్‌పేస్టుతో తోమితే అవి మెరుస్తాయి.
- కరివేపాకును ఎండబెట్టి పొడి చేసుకోవాలి. దీన్ని డబ్బాలో భద్రపరిచి రోజూ వంటల్లో వాడితే కూరలు రుచిగా ఉంటాయి.
- టీ ఫ్లాస్కు ఎంత శుభ్రం చేసినా దుర్వాసన పోకపోతే మజ్జిగతో శుభ్రం చేస్తే సరి.
- బొంబాయి రవ్వతో ఉప్మా చేసేటప్పుడు ఉండలు కట్టకుండా ఉండాలంటే వండే ముందు బొంబాయి రవ్వలో చెంచాడు నూనె వేసి కలపాలి.
- వంటకాల్లో కారంతో పాటు చిటికెడు ఉసిరి పొడిని వేస్తే మరింత రుచిగా ఉంటాయి.
- ఆమ్లెట్ మరింత రుచిగా ఉండాలంటే కోడిగుడ్డు సొనకు కాస్త కొబ్బరి పొడిని కలపండి.
- తరిగిన బంగాళదుంపలు రంగు మారకుండా ఉండాలంటే ఆ ముక్కలపై కాస్త వెనిగర్ చల్లితే చాలు.

## సిరిముగ్గు

18 చుక్కలు
4 వరుసలు
4 వచ్చేవరకు



**ముగ్గులు పంపాల్సిన మా చిరునామా:**

సిరి ముగ్గు, నమస్తే తెలంగాణ,
8-2-603/1/7,8,9,
కృష్ణాపురం, బంజారాహిల్స్,
రోడ్ నం-10, హైదరాబాద్
-500034.
zindagi.nt@gmail.com



సి రాజ్యలక్ష్మి
ఏ.ఎస్. రావ్ నగర్,
హైదరాబాద్

ధర్మసందేహం

■ నుదుట బొట్టు ఎందుకంటే?

## జ్ఞానకేంద్రం!




ప్రతి మనిషికీ కనుబొమల మధ్య భ్రుకుటి ప్రదేశం జ్ఞానసాధనకు కేంద్రస్థానమని భారతీయ ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ప్రత్యేకించి, కుండలినీ శక్తి యోగంలోని ఆజ్ఞాచక్రం అక్కడే కొలువుదీరి ఉంటుంది. శివుడి మూడోకన్ను స్థానం కూడా అదే. ఇది మాత్రమే కాదు, ప్రతి జీవి (మానవుని) జ్యోతి స్వరూపునిగా అక్కడే కేంద్రీకృతమవుతాడనీ వారంటారు. అందుకే, వైదిక మతంలో ఎరుపు రంగు కుంకుమను అక్కడ బొట్టుగా దిద్దుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.

**- సావధానశర్మ**

నీతిసూత్రం

మాతా శత్రు: పితా వైరీ
యేన బాలో న పాఠిత:
శోభతే సభామధ్యే
హంసమధ్యే బకో యథా ॥

**- చాణక్య నీతి**



## తల్లిదండ్రులు శత్రువులా?

'**పిల్లలను** కన్నంత మాత్రాన తల్లిదండ్రుల బాధ్యత తీరిపోతుందా?' అంటే 'లేదనే' అంటారు భారతీయ ధార్మికులు. తమ పిల్లల్ని చక్కగా ప్రయోజకులను చేయవలసిన కర్తవ్యం వారిదే. చాణక్యుని నీతిసూత్రాల్లోని ఈ శ్లోకం ఇదే చెబుతున్నది. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పని తల్లిదండ్రులు వారిపట్ల శత్రువులతో సమానమని ఇందులోని గూడార్థం. బతుకు తెరువుకు కావలసిన చదువును నేర్పకపోతే, ఆ సంతానం హంసల మధ్య కాకివలె ఉండడమేకాక సభలో విద్వాంసులతో కూడా తిరస్కరణకు గురవుతారు. తమ పిల్లలకు విద్య, ధర్మ- నీతి సూత్రాలు, సభ్యతా సంస్కారం, ప్రేమ మర్యాదలు, న్యాయవిధులు వంటివన్నీ నేర్పించడం తల్లిదండ్రుల ప్రాథమిక విధి. దీనిని వారు తమ విద్యుక్తధర్మంగా భావించాలి.

# సంకల్పబలమే సుముహూర్తం!

■ మన అదృష్ట, దురదృష్టాలకు కాలంతో పని లేదు! ■ కర్మలు చేస్తూ జీవించడమే మన పని ■ మంచో, చెడో ఫలితాల్ని ప్రసాదించేది భగవంతుడే!

తత్వజ్ఞానం



**కాలాన్ని బుద్ధిపూర్వకంగా ఉపయోగించుకోవాలి. మన చేతికి వాచీ ఉంటుంది కానీ, మన చేతిలో కాలం ఉండదు.**

**'ముహూర్తానికి బలముంటుందా?' అన్న సందేహం చాలామందికి కలుగుతుంటుంది. ఎందుకంటే, లోకంలో దాదాపు అందరూ ముహూర్తాలను నమ్ముతారు కనుక. అందుకే, ముహూర్తానికి వున్న బలమేమిటో శాస్త్రీయంగా తెలుసుకొందాం. 'టైమ్ ఈజ్ గోల్డ్' అని ఆంగ్లంలో ఒక సూక్తి ఉంది. 'సమయం బంగారం వంటిదని' దీనర్థం. అలాగే, సంస్కృతంలోనూ 'అమృత ఘడియలు' అనే మాట ఒకటుంది. దీని అర్థం నిజానికి ప్రతీ ఘడియా అమృత సమానమేనని! భగవంతుడిని కాలపురుషుడని అంటాం కదా. దాని అర్థం 'కాలమనే పురుషుడని' కాదు. ఎవరి చేతిలో కాలం ఉంటుందో అతడే 'కాలపురుషుడు'. అదే విధంగా 'ఆదిత్య పురుషుడ'నే మాటకు 'సూర్యదేవుడనే' అర్థం కాక 'అంతటా వ్యాపించి, ఆదిత్యుని (సూర్యుడు)లోనూ ఉన్న పరమేశ్వరుడని' అర్థం. చాలావరకు సంస్కృత శబ్దాలకు మనం అనుకొనే అర్థాలు సరిపోవు. 'కాలపురుషుడ'నే మాట 'భగవంతుని చేతిలో కాలముంటుందనే విషయాన్ని' వెల్లడిస్తుంది.**

**ఆ క్షణంలో** అది జరుగుతుందంటే దానికి ఎంతో మహిమ ఉన్నట్లే కదా! అని చెప్పుకొంటాం. కాని, కాలం గురించి తెలిస్తే మనం అనుకొన్నది నిజం కాదని అర్థమవుతుంది. 'వైశేషిక దర్శనం' ప్రకారం పదార్థాలు ఆరు. ద్రవ్య గుణ కర్మ సామాన్య విశేష సమవాయాలు. ఇందులో ద్రవ్యాలు తొమ్మిది. 'పృథి వ్యాపస్తే జోవాయురాకాశం/ కాలో దిగాత్మా మన ఇతిద్రవ్యాణి' (వైశేషికం: 1.1.5). పృథ్వి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం, కాలం, దిక్కు, ఆత్మ, మనస్సు. ఈ ద్రవ్యాలలో మొదటి మూడు అనిత్యమైనవి. వాయువు మొదలుకొని మనస్సు వరకు నిత్యమైనవి. వీనిలో ఆత్మ రెండు విధాలు. జీవాత్మ, పరమాత్మ. జీవాత్మ, పరమాత్మలతోపాటు పృథివ్యాదులకు మూలకారణమైన ప్రకృతి మొత్తం ఈ మూడు కూడా పరమార్థ నిత్యాలు. అంటే, ఉత్పత్తి వినాశాలు లేనివని తెలుసుకోవాలి. వాయువు, ఆకాశం, కాలం, దిక్కు, మనస్సు- ఈ అయిదు చాలాకాలం ఉండడం వల్ల 'నిత్యమైనవి'గా పేర్కొన బడుతున్నాయి. వీటిని 'వ్యవహార నిత్యాలని' కూడా పిలుస్తారు. వీటిలో వాయువు, ఆకాశం, కాలం, దిక్కు అనే నాలుగు ద్రవ్యాలు ప్రళయం వరకూ ఉంటాయి. మనస్సు మాత్రం మోక్ష పర్యంతం ఉంటుంది. కాలం అనేది అనిత్య పదార్థాలన్నింటికీ సాధారణమైన కారణం. ఆత్మ, పరమాత్మలు 'నిత్య పదార్థాలు' కనుక, వాటికి కాలం వర్తించదు. కాలానికి లొంగి ఉన్నవే అనిత్య పదార్థాలు. లొంగనివి నిత్య పదార్థాలు. కాలమహిమను గుర్తించటానికి సూర్యోదయాస్తమయాలు, పగలు రేయి, శైశవాది దశలు, అనిత్య వస్తువుల ఆవిర్భావ వినాశాలు తోడ్పడుతాయి. అనుకోకుండా సుఖం కలిగితే అదృష్టమని, దు:ఖం కలిగితే దురదృష్టమని చెప్పడం కూడా కాలాన్నిబట్టే జరుగుతుంది. కాని, కాలం అనేది సుఖదు:ఖాలకు కారణం కాదన్న సంగతి చాలామందికి తెలియదు. నిమిత్త కారణాలలో అదొకటి మాత్రమే. 'అతనికి కాలం కలిసి వచ్చింది. కాలం అనుకూలించలేదు' అని చెప్పడం వల్ల కాలమే అన్నింటికీ కారణమనే భావన కలుగుతుంది. కానీ, మన జీవితంలో కాలం కూడా ఒక పనిముట్టు లాంటిదేనని గ్రహించాలి.

మనం ఏ పని ఆరంభించినా ఒక సమయాన్ని ఎన్నుకొంటాం. ఆ పని సఫలం కాకపోతే 'కాలం అనుకూలించలేదని' కాలాన్ని నిందించటానికి కూడా వెనుకాడం. కాని, 'మన పని సఫలం కావటానికి కాని, దుష్ఫలితాన్ని ఇవ్వటానికి కాని కాలం కారణం కాదని, కేవలం అదొక నిమిత్త కారణం మాత్రమేనని' తెలుసుకోవాలి. అందుకే, కాలాన్ని బుద్ధిపూర్వకంగా ఉపయోగించుకోవాలి. కాలాన్ని అధిగమించడం మానవునికి సాధ్యం కాదు. మన చేతికి వాచీ ఉంటుంది కానీ, మన చేతిలో కాలం ఉండదు. మరి, 'మనం కాలం చెప్పినట్లు వినవలసిందేనా?', 'అది మనం చెప్పినట్లు వినటానికి మనం చేయవలసిన పనేమైనా ఉన్నదా?' కాలాన్ని మితంగా వాడుకోవాలని, ఏ వేళకు ఏ పని చేయాలో అది చేయాలని, కాలాన్ని విస్మరించి లేదా ధిక్కరించి ఉండరాదని, ఫలితం దొరికేదాకా నిగ్రహం కలిగి ఉండాలని పెద్దలు చెప్పిన మాటలు మరవరాదు.

దేనికైనా సమయం ఉండాలంటాం. ఈ సమయానికే 'కాలమని' పేరు. ఏ సమయంలో ఏం జరగాలో అది జరుగుతుందని చెప్పడం సులభమే కాని, అలా జరగటం వెనుక ఒక బలమైన శక్తి పని చేస్తుంది. అదే భగవంతుడు! మనం లోకంలో సుఖదు:ఖాలను అనుభవించవలసిన కర్మలు మూడు విధాలు. 1. ప్రారబ్ద కర్మలు 2. సంచిత కర్మలు 3. క్రియామాణ కర్మలు. నేడు అనుభవిస్తున్నవి ప్రారబ్దకర్మలు. ఇంకా అనుభవించవలసినవి సంచిత కర్మలు. ఎప్పటికప్పుడు అనుభవిస్తున్నవి క్రియామాణ కర్మలు. ఏ కర్మఫలాన్ని ఏ ముహూర్తంలో మనం అనుభవించవలసి వస్తుందో మనకు తెలియదు. అలాగే, ఏ కర్మను ఎప్పుడు ఆరంభించి, ఎప్పుడు ముగిస్తామో కూడా తెలియదు. కేవలం సమయమే ఫలాన్ని నిర్ణయిస్తే చేసే కర్మకు విలువే లేదు. ఈ కర్మ చేయదగిందా? లేక, చేయరానిదా? అని ఆలోచించి బుద్ధిపూర్వకంగా చేసినప్పుడే అది ఫలవంతమవుతుంది. కనుక, కాలానికి ఫలం గురించి తెలియదు.

కర్మ ఫలవంతం కావడానికి కర్తతోపాటు కాలం కూడా ఉపయోగపడుతుంది. కేవలం కాలమే కర్మఫలాన్ని నిర్ణయిస్తే కర్త లేకుండానే కర్మ జరగవలసి ఉంటుంది. కాని, కర్త అనే వాడు లేకుండా కర్మ జరగదు. సృష్టికర్త లేకుండా సృష్టి జరగనట్లే, చేసేవాడు లేకుండా పని అనేది జరగదు. కర్మ చేయడానికి సంకల్పంతోపాటు నైపుణ్యం ప్రాధాన్యం వహిస్తుంది. కేవలం కాలమే కర్మఫలాన్ని నిర్ణయిస్తే మనం ఇంట్లో కూర్చున్నా బయట పని జరగాలి. కాని, అది ఎన్నటికీ సాధ్యం కాదు కదా! కాబట్టి, చేసే వాడినిబట్టి కర్మ ఉంటుంది. కర్మనుబట్టి ఫలం సిద్ధిస్తుంది. అంతే!

కర్మకు కర్త మానవుడైతే కర్మ ఫలప్రదాత భగవంతుడే! అందుకే, ఏ పని చేసినా మొదట భగవంతుణ్ణి తలచుకోవాలని 'తైత్తిరియోపనిషత్తు' చెబుతున్నది. 'ఓమితి బ్రాహ్మణ: ప్రవక్ష్యన్నాహ బ్రహ్మోపాప్నవానీతి'- వేదవిదుడైన ఆచార్యుడు ఓం కారాన్ని జపించి పనిని ఆరంభించాలని ఉపనిషత్ ప్రబోధిస్తున్నది. 'కర్మ యోగం కంటే జ్ఞాన యోగమే శ్రేష్ఠమైనప్పుడు నన్నెందుకు యుద్ధం చేయమంటున్నావు?' అని కృష్ణుణ్ణి సూటిగా అడుగుతాడు అర్జునుడు. జ్ఞానులే కర్మయోగాన్ని ఆరంభించడానికి తగినవారని, లోకంలో కర్మ చేయకుండా ఎవరు కూడా ఒక్క క్షణమైనా ఉండరని కృష్ణుడు సమాధానం ఇచ్చాడు. 'న హికశ్చిత్ క్షణమపి/ జాతు తిష్ఠతి అకర్మకృత్' (కర్మ యోగం: 3-5). దీన్నిబట్టి ప్రతి ప్రాణి ఏదో ఒక కర్మ చేస్తూనే ఉంటాడని తెలుస్తున్నది. అయితే, అలాంటప్పుడు ఈ క్షణం మంచిది, ఈ క్షణం చెడ్డది అని, ఇది సుముహూర్తం, ఇది దుర్ముహూర్తం అని నిర్ణయించి కార్యాచరణకు పూనుకోవడం కష్టం.

సత్కర్మలు చేస్తూ కర్మ ఫలాలను భగవంతునికి అర్పించేవాడు ముహూర్తాల కోసం ఎదురుచూడడు. కర్మఫలాలను ఈశ్వరార్పణ చేయాలని సంకల్పించడమే సుముహూర్తం. ధైర్యంగా కార్యరంగంలోకి దూకడమే సుముహూర్తం. నిజానికి మనిషిగా తల్లిగర్భంలోంచి నేలమీద పడడమే సుముహూర్తం. అంతేకాని, సుముహూర్తమంటూ, వర్జ్యమంటూ కాలాన్ని వ్యయిస్తూ బుద్ధిమంతుడు అకర్ముడై, జీవితాన్ని వ్యర్థం చేసుకోడు. ఇదే కాలానికి సంబంధించిన శాస్త్రీయ వివేచన. 'కుర్వన్నే వేహ కర్మాణి జిజీవిషేత్ శతస్సమ:' అన్న వేదవాక్యాన్నిబట్టి కర్మలు చేస్తూ నూరేళ్లు జీవించడమే శ్రేష్ఠమానవుని పని.



**ఆచార్య మసన చెన్నప్ప**
సెల్: 98856 54381

### కాలమే లేకపోతే..?

*ఒక వ్యక్తిని యువకునిగాను, వృద్ధునిగాను లెక్కించటానికి కాలమే కారణం. ఒక చెట్టు చిగురించడానికి, పుష్పించి ఫలించడానికి కాలమే కారణం. అయితే, ఇక్కడ ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. చెట్టు దాని స్వభావాన్నిబట్టీ, బీజగతమైన ఏర్పాటునుబట్టి అది చిగిర్చడం, పుష్పించడం గాని జరుగుతుంది. అందుకు కొంత సమయం పడుతుంది. ఆ సమయాన్ని కొలిస్తే అది కొన్ని దినాలుగా, నెలలుగా, సంవత్సరాలుగా తేలుతుంది. దీనినంతా కాలంగానే వ్యవహరించాలి. భగవంతుడు కాలాన్ని సృష్టించకపోతే జనన మరణాలను, ఆయుష్షును మనం గుర్తించే వాళ్లం కాదు. సృష్టి ప్రళయాలకూ గుర్తింపే ఉండదు. సుఖాన్నిగాని, దు:ఖాన్నిగాని ప్రాణికోటికి అనుభవించే అవకాశమే ఉండదు కూడా.*


### 'ముహూర్తం' అంటే ఒక్క 'క్షణం' కాదు!

*సెకనులో వెయ్యవ వంతుకు 'తృటి' అని పేరు. 100 తృటులైతే ఒక 'వేద'. 3 వేదలైతే ఒక 'లవం'. 3 లవాలైతే ఒక 'నిమేశం' (రెప్పపాటు కాలం). 3 నిమేశాలైతే ఒక్క 'క్షణం'. 5 క్షణాలైతే ఒక 'కష్టం'. 15 కష్టాలైతే ఒక 'లఘువు' (ఒక మాత్రా కాలం). 15 లఘువులైతే ఒక 'దండం'. 2 దండాలైతే ఒక 'ముహూర్తం'. దీన్నిబట్టి, ఎన్నో క్షణాలైతేగాని అది ఒక ముహూర్తం కాదు. 'ముహూర్తం' అంటే ఒక్క సెకనో, నిమిషమో కాదు. పది, పదిహేను నిమిషాల మధ్య ఉండే కాలమే ముహూర్తం. కాని, చాలామంది ముహూర్తాన్ని క్షణకాలంగా భావిస్తారు.*


వేళా విశేషం

## మనిషి దేవుడెలా అవుతాడు?

**మనిషి దేవుడవుతాడా? 'దైవం మానవ రూపంలో..' అన్న అద్వైత సారం ప్రకారం ప్రతి మనిషిలోనూ దేవుడున్నాడు. అందరినీ, ఆ మాటకొస్తే సమస్త సృష్టిలోని జీవరాశులన్నింటినీ దైవస్వరూపాలుగా భావించి, సేవించవచ్చు. కానీ, 'భగవద్గీత'లో శ్రీకృష్ణ పరమాత్మ ప్రబోధించినట్లు, ఉత్కృష్టమైన మానవజన్మను పొందిన వారు అచంచలమైన భక్తి జ్ఞాన కర్మాది యోగాలతోనే జీవన్ముక్తులవుతారు. సాక్షాత్ పరమాత్మ అవతారాలుగా జన్మించే మహానుభావులూ కొందరుంటారన్న జ్ఞానవాక్కూ ఉంది. మరి, ఎవరు వాళ్లు? ప్రత్యేకించి భగవాన్ రమణ మహర్షి దేవుడెలా అయ్యారు?**



**శ్రీరాముడు** తాను దేవుణ్ణని ఎక్కడా ప్రకటించుకోలేదు. భగవాన్ రమణ మహర్షి కూడా తనను ప్రజలు దైవంగా భావించడాన్ని ఎంతమాత్రం ఇష్టపడలేదు. ఒక్క శ్రీకృష్ణుడు మాత్రమే 'తానే సర్వాంతర్యామినని' వెల్లడించినట్లు ఐతిహాసిక సాహిత్యం చెబుతున్నది. ఈ నేపథ్యంలోనే 'ఒక సాధారణ మనిషి దేవుడవుతాడా?' అన్నది ఆసక్తికరమైన ప్రశ్న. 'దేవుని అవతారాల' విషయమలా ఉంచి, కనీసం 'జీవన్ముక్తి' సాధన ఎందరికి సాధ్యమవుతున్నది? రమణుల జీవనసారాన్ని గ్రహించగలిగితే ఈ విషయంతోపాటు ప్రతి ఒక్కరికీ పనికివచ్చే అనేక జీవితసత్యాలు బోధపడతాయి. వెంకటరామన్ (ఇది పూర్వనామం, ఇంకా దానికంటే ముందు వేంకటేశ్వర అన్న పేరున్నట్టు వినికిడి) రమణ మహర్షిగా మారడంలోని గొప్పతనం, రమణులను భగవాన్‌గా భావించడంలోని మహనీయత.. ఈ రెండింటి మధ్య వున్న రహస్యం తెలిస్తే మనలో ఏ కొందరైనా వారి అడుగుజాడలలో నడవడానికి ప్రయత్నిస్తారు.



**భగవాన్ రమణ మహర్షి 140వ జయంతి సందర్భంగా..**

రమణ మహర్షి జీవితం పూర్తిగా తెరిచిన పుస్తకం. భారతీయ ధార్మికబద్ధమైన జీవన విధానాన్నే వారు అవలంభించారు. పదిహేనేండ్ల వయసునుంచి అయిదు దశాబ్దాలకు పైగా కాలాన్ని (తాను తనువు చాలించే దాకా) అత్యంత నిరాడంబరంగా, లౌకిక సౌకర్యాలు, భౌతిక సుఖాలకు అన్నింటికీ అతీతంగానే గడిపారు. మానవత్వానికి, ఆత్మాన్వేషణా తత్వానికే వారు పూర్తిగా, ప్రగాఢంగా అంకితమైనారు. చిన్నతనంలోనే మానవ జీవిత పరమార్థాన్ని గ్రహించగలిగారు. తినే తిండి నుంచి కట్టుకొనే బట్టల దాకా అతి సామాన్యతనే పాటించారు. పదహారేండ్ల వయసులోనే మృత్యువు చేరువకు వెళ్లారు. కేవలం కొద్ది వారాలపాటు దైవసన్నిధిలో గడిపి, తనను తానే మరిచిపోయేంత దీర్ఘ సమాధి స్థితికి చేరుకొన్నారు. అప్పుడే యోగ జ్ఞాన సాధనకు కావలసిన పునాది పడింది. ఒక ఆధునిక ఋషికి ఉండవలసిన లక్షణాలన్నింటినీ రమణ మహర్షి పుణికి పుచ్చుకొన్నారు. వ్యక్తిగత జీవితంలో ఎంతగా వేదాంతనిష్ఠను పాటించారో అంతేస్థాయిలో నిర్మల, నిశ్చలమైన ఆత్మాన్వేషణా మార్గంలోనే వారు జీవిత పర్యంతం కొనసాగారు. ఆయన స్థితప్రజ్ఞత ఆశ్రమంలోని భక్తులందరికీ తెలిసిందే.

### అది దైవ నిర్ణయం!


*రమణ మహర్షి సాధారణ మానవుడే అయినా ఆయనలోని దైవాంశ అనేక సందర్భాలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పలువురి దృష్టిలో అసాధారణరీతిలో వ్యక్తమవుతూనే వచ్చింది. అలాంటి వారిలో ఒకరే సుందరం అయ్యార్. తదనంతరం 'సాధు త్రివేణిగిరి స్వామి'గా ప్రసిద్ధులైన ఆయన, రమణ మహర్షి ఆశ్రమవాసిగా స్థిరపడడానికి ముందు తిరుచ్చెందూర్‌లోని సుబ్రహ్మణ్యస్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఆయన అక్కడి స్వామిని ప్రార్థిస్తున్న వేళ నమ్మశక్యం కాని విధంగా సాక్షాత్తు షణ్ముకుడే స్వయంగా తనతో మాట్లాడినట్టు సుందరం అయ్యర్‌కు వినిపించింది. ''ఇక్కడ నేను పలికే దేవుణ్ణి కాను. నువు తిరువణ్ణామలై వెళ్లు. అక్కడ పలుకుతుంటాను, కదులుతుంటాను కూడా'' ఇదీ ఆ దైవవాక్కు. తర్వాత ఆయన రమణాశ్రమానికి వెళ్లడం, వారిని చూడడం, తన్మయత్వంతో అక్కడే వుండిపోవడం వంటివన్నీ జరిగిపోయాయి. దీనిని త్రివేణిగిరి స్వామివారే స్వయంగా వెల్లడించారు. అలాగే, సూరి నాగమ్మ కూడా తాను ఆశ్రమానికి రాక ముందు తనకు కలలో కానవచ్చిన 'మహాదివ్య పురుషుడు' రమణులేనని నిర్ధారించుకొని, అక్కడే స్థిరపడిపోయిన విషయం తెలిసిందే. ఇలాంటి సందర్భాలు భగవాన్ రమణ మహర్షిలోని గొప్పతనాన్ని చెప్పకనే చెబుతాయి.*

అనేకమంది కండ్లారా చూసినవారే. ఐతే, 'దేవుడి'లా తానెప్పుడూ అద్భుతాలు చేయలేదు. అసలు తనను దేవుడిలా చూడవద్దని ఆయన అనేకమందికి ఆయా సందర్భాలలో కరాఖండిగా చెప్పేసినట్లు ఆయా రచనలు చదివితే అర్థమవుతుంది.

ఒక సామాన్య మానవుడిగానే తనంత తాను ప్రకటితమవుతూ ఎందరికో మార్గదర్శకులైన రమణ మహర్షి వంటివారు యావత్ భారతావనిలో అత్యంత అరుదు. తోటి భక్తులకు మాత్రం చాలా చిత్రంగా ఆయన గొప్పయోగిలానే కనిపించే వారు. దేవుడంటే నమ్మకం లేని అనేకమంది సైతం రమణులను, వారి తత్వాన్ని, తాను పాటించిన జీవితపు విలువలను ఇష్టపడి ఆరాధించడం మొదలుపెట్టారు. చాదస్తపు భావా లు, మూర్ఖ భక్తిని ఆయన స్పష్టంగా వ్యతిరేకించారు. మౌనాన్నే ఎక్కువగా ఆశ్రయించే వారు. చాలా ఆశ్చర్యకరంగా అనేకమంది దృష్టిలో ఆయన 'దేవుడ'య్యారు. వారి శిష్యులు సూరి నాగమ్మ, సుందరం (సాధు త్రివేణిగిరి) వంటి ఎందరికో రమణులు సాక్షాత్ భగవత్ అవతారంగానే దర్శనమిచ్చారు. లేకపోతే, మనలాంటి సామాన్య మానవుడే తానైతే, అంతటి కఠోరనిష్ఠతో కూడిన జీవితం వారికెలా సాధ్యమవుతుంది!

**దోర్బల బాలశేఖరశర్మ**

మంచిమాట



**జీవితం జీవితమే. పిల్లికైనా, కుక్కకైనా, మనిషికైనా. ఒక పిల్లికి, ఓ మనిషికి మధ్య ఈ విషయంలో తేడా ఏమీ ఉండదు. ఉన్న ఒకే ఒక భేదభావన ఏమిటంటే, 'మనిషి తన బాగుకోసం స్వార్థపూరితంగా ఆలోచిస్తాడు, అంతే'.**

**- అరబిందో ఘోష్**


వర్ధంతి: 5 డిసెంబర్,
జయంతి: 15 ఆగస్టు
జీవితకాలం: 1872- 1950

# ఆధ్యాత్మిక జ్ఞానాస్త్రం!

హస్తభూషణం

**'ముల్లును ముల్లుతోనే తీయాలన్న' ప్రాథమిక సూత్రాన్ని జ్ఞాన మీమాంసకు వర్తింపజేయడం ఎంతో సముచితమే కాక అనివార్యం కూడా. ఎందుకంటే, ఏది నిజమైన జ్ఞానమో, మరేది అబద్ధపు ప్రచారమో తెలియజేసే బాధ్యత దీనివల్ల నెరవేరుతుంది కాబట్టి. భారతీయ పౌరాణిక జ్ఞాన సమాచారం గత కొన్నేండ్లుగా పెడదారి పడుతున్న సంగతి తెలిసిందే. చాలామందికి ఏది వాస్తవమో తెలిసినా నిజమేమిటో ప్రజలకు చెప్పే ప్రయత్నాలను అక్షరబద్ధం చేసే అవకాశం రాదు. ఇలాంటి ధర్మాచరణ మానవాళికి మేలు చేసేదిగానూ ఉంటుంది.**

**'విలయ విన్యాసం'** శీర్షికన సీనియర్ జర్నలిస్టు, కవి, రచయిత కోవెల సంతోష్‌కుమార్ ఇటీవల వెలువరించిన పుస్తకం ఆపాదమస్తకం ఒక 'ఆధ్యాత్మిక జ్ఞానాస్త్రం' వలె పని చేస్తుందనడంలో సందేహం లేదు. దారి తప్పి, వికృత మార్గం పట్టిన కొందరు నాస్తికుల ఆలోచనలకు, వారు చేసిన వికారపు ప్రచారాలకు చికిత్స చేసే రీతిలోనే ఇందులోని ప్రతీ రచనా సాగింది. వైదిక సాహిత్య ముఖచిత్రంపై పడిన మరకలు, అపోహలను తొలగించే ప్రయత్నమే పుస్తకంలో అడుగడుగునా కనిపిస్తుంది. 'భారతీయ పౌరాణిక విజ్ఞానమంతా వట్టి కట్టుకథని, అందులో జ్ఞానమే లేదన్న భావన శుద్ధ తప్పు' అని ఈ వ్యాసాలు చదివిన వారికి అర్థమవుతుంది. వాల్మీకి తాను రాయని 'ఉత్తర రామాయణ' భాగాన్ని ఆయనే రాసినట్లుగా ఆపాదింపజేస్తూ సాగిన ప్రచారం నుంచి ఆర్యద్రావిడ సిద్ధాంతంలో పెద్ద చారిత్రిక వక్రీకరణకు పాల్పడిన మాక్స్ ముల్లర్‌కు కండ్లు తెరిపించిన వివేకానంద స్వామి అనుభవం వరకూ అనేక వక్రీకృత అంశాలు తాను ఈ పుస్తకం రాయడానికి పురికొల్పినట్లుగా రచయిత చెప్పుకొన్నారు. భౌతిక సత్యాలనే తప్ప పదార్థాతీతమైన పారమార్థిక జ్ఞానం వైపు కనీసం కండ్లు తెరిచి చూడడానికీ అయిష్టపడే ఆధ్యాత్మిక వ్యతిరేకుల అప్రాకృత్రిక ప్రచారం ఎక్కడిదాకా వచ్చిందంటే, 'సాక్షాత్తు శివలింగం, పానవట్టాలను పురుష-స్త్రీ జననావయవాలకు ప్రతీకలుగా చిత్రీకరించడం' వరకూ (శివలింగం: పే-23)! దీనికంతటికీ దృష్టిలోపమే ప్రధాన కారణంగా చెప్పాలి. జ్ఞానం, సత్యం ఎక్కడున్నా అంగీకరించాలన్న ప్రాథమిక సూత్రం ఎవరికైనా ఆచరణీయమే.





ఇందులో మొత్తం పాతిక వ్యాసాలుండగా, ప్రతిదీ చారిత్రిక కోణంలో, ఆధ్యాత్మిక అంతరార్థంతోనే సాగింది. తేదీలతోసహా సందర్భాలకు తగ్గట్టుగా రచయిత ఆయా సన్నివేశాలు, ఘటనలను ఉటంకించడం వల్ల ఆయా విషయాలకు ప్రామాణికత, విశ్వసనీయతా సిద్ధించాయి. దైవభక్తిపరులను వ్యాసాలన్నీ ఏకబిగిన చదివింపజేస్తాయి. అరుదైన అయిదు తలల శివధ్యాన చిత్రంతో కూడిన ముఖచిత్రం పుస్తకానికి అదనపు ఆకర్షణగా నిలిచింది.

(విలయ విన్యాసం: Power of The Great Destroyer, రచన: కోవెల సంతోష్‌కుమార్, పేజీలు: 162, వెల: రూ.100/-, ప్రచురణ: సాహితీ ప్రచురణలు, విజయవాడ, ప్రతులకు రచయిత చిరునామా: ఇం.నం.4-48/12, రోడ్ నం: 3, బాబానగర్, నారాపల్లి, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్ జిల్లా, హైదరాబాద్-500088. సెల్: 9052116463).

# నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం —

## ఎన్ఐఐలో పీహెచ్‌డీ

**న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ (ఎన్ఐఐ) 2020-21 విద్యా సంవత్సరానికి కింది ప్రోగ్రాముల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదల చేసింది.**

- **ప్రోగ్రామ్:** పీహెచ్‌డీ
- **విభాగాలు:** ఇమ్యునాలజీ, ఇన్ఫెక్టియస్ అండ్ క్రానిక్ డిసీజ్ బయాలజీ తదితరాలు.
- **అర్హతలు:** సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ, ఎంటెక్, ఎంబీబీఎస్, ఎంవీఎస్సీ, ఎంఫార్మసీ ఉత్తీర్ణత/ తత్సమాన అర్హత ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **ఎంపిక విధానం:** ప్రవేశ పరీక్ష, షార్ట్ లిస్టింగ్, ఇంటర్వ్యూ ద్వారా
- **చివరితేదీ:** 2020, జనవరి 31
- **వెబ్‌సైట్:** http://www.nii.res.in

## షార్‌లో సైంటిస్టులు

**శ్రీహరికోటలోని ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) పరిధిలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లో కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.**

- **పోస్టులు:** సైంటిస్ట్/ఇంజినీర్, మెడికల్ ఆఫీసర్
- **పేస్కేల్:** సైంటిస్ట్/ఇంజినీర్, మెడికల్ ఆఫీసర్ ఎస్‌సీ పోస్టులకు రూ.56,100-1,77,500/-
- మెడికల్ ఆఫీసర్ ఎస్‌డీ పోస్టుకు రూ. 67,700-2,08,700/-
- **మొత్తం ఖాళీలు:** 21.
- **పోస్టులు:** సైంటిస్ట్/ ఇంజినీర్-19
- **విభాగాలు:** కెమికల్ ఇంజినీరింగ్, ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్, పవర్ సిస్టమ్స్ ఇండస్ట్రియల్ సేఫ్టీ, మెషిన్ డిజైన్/ఇంజినీరింగ్ డిజైన్, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/ బీటెక్, ఎంఈ/ఎంటెక్ లేదా తత్సమాన అర్హత.
- **పోస్టు:** మెడికల్ ఆఫీసర్-2
- **అర్హతలు:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, స్పెషలైజేషన్‌లో ఎండీ/ఎంఎస్ లేదా డీఎన్‌బీ
- **వయస్సు:** పై రెండు పోస్టులకు 2020, జనవరి 17 నాటికి 18-35 ఏండ్ల మధ్య ఉండాలి.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** 2020, జనవరి 17
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- **వెబ్‌సైట్:** https://apps.shar.gov.in

## ఎన్‌బీసీసీలో

**న్యూఢిల్లీలోని నేషనల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌బీసీసీ) కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 14
- **పోస్టులవారీగా ఖాళీలు:** మేనేజ్‌మెంట్ ట్రెయినీ-10, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్-2, సీజీఎం-2.
- **అర్హతలు:** సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, గేట్ స్కోర్, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **ఎంపిక విధానం:** గ్రూప్ డిస్కషన్/ ఇంటర్వ్యూ
- **చివరితేదీ:** 2020, జనవరి 28
- **వెబ్‌సైట్:** https://www.nbccindia.com

## డబ్ల్యూఐఐలో

**డెహ్రాడూన్‌లోని వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఐఐ) కాంట్రాక్టు ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.**





- **మొత్తం ఖాళీలు:** 29
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్, రిసెర్చ్ అసోసియేట్, వైల్డ్ లైఫ్ బయాలజిస్ట్, వెటర్నరీ ఆఫీసర్, ప్రాజెక్ట్ అసోసియేట్ తదితరాలు ఉన్నాయి.
- **అర్హతలు:** సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత, అనుభవం.
- **ఎంపిక విధానం:** రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** 2020, జనవరి 23
- **వెబ్‌సైట్:** https://wii.gov.in

# కోల్‌కతాలో 7.3 కిలోల బంగారం పట్టివేత

ఫరక్కా జంక్షన్ రైల్వేస్టేషన్‌లో ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు



**కోల్‌కతా, డిసెంబర్ 28:** కోల్‌కతాలోని న్యూ ఫరక్కా జంక్షన్ రైల్వే స్టేషన్‌లో రూ.2.84 కోట్ల విలువైన 7.3 కిలోల బంగారాన్ని అక్రమంగా రవాణా చేస్తుండగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజన్స్ (డీఆర్ఐ) అధికారులు పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్టుచేశారు. మయన్మార్ సంతతికి చెందిన వ్యక్తి నుంచి బంగారాన్ని భారత్‌కు అక్రమంగా తీసుకొస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 25న న్యూ ఫరక్కా జంక్షన్ రైల్వేస్టేషన్‌లో శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలులో ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్నట్టు డీఆర్ఐ అధికారులు శనివారం తెలిపారు. అక్రమంగా తీసుకొచ్చిన బంగారాన్ని కోల్‌కతాలో ఇచ్చేందుకు తీసుకెళ్తున్నట్టు నిందితులు అంగీకరించారని పేర్కొన్నారు. బంగారాన్ని సీజ్‌చేయడంతోపాటు, ఇద్దరిని అరెస్టుచేసి వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదుచేశామని తెలిపారు. ఈ ఆర్థికసంవత్సరంలో ఇప్పటివరకు తూర్పు భారతదేశంలో 244 కిలోల బంగారాన్ని సీజ్‌చేసినట్టు డీఆర్ఐ అధికారులు వివరించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

జవాన్‌కు గాయాలు

**చర్ల రూరల్:** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో శనివారం ఉదయం మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఘటనలో ఓ జవాను గాయాలపాలయ్యాడు. నారాయణ్‌పూర్ జిల్లాలోని కడేనార్ అటవీప్రాంతంలో భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారసపడి కాల్పులకు దిగారు. జవాన్లు ఎదురుకాల్పుల ధాటికి తాళలేక మావోయిస్టులు అటవీప్రాంతంలోకి పరారయ్యారు. కాల్పుల్లో ఓ జవానుకు గాయాలయ్యాయి. తోటి జవాన్లు క్షతగాత్రుడిని చికిత్స కోసం హుటాహుటిన రాయపూర్ ఆసుపత్రికి తరలించారు.




ఉత్తర భారతంలో చలి తీవ్రత ఏస్థాయిలో ఉందో చెప్పడానికి ఈ చిత్రం ఒక నిదర్శనం. ఉత్తర ప్రదేశ్‌లోని మథుర ప్రాంతంలో ఓ గ్రామ ప్రజలు ఓ ఏనుగుకు చలి నుంచి రక్షణ కోసం ఉన్నితో తయారు చేసిన వస్త్రాలను దానికి కప్పారు. ఈ ఫొటోను ఐఎఫ్ఎస్ అధికారి ప్రవీణ్ కాస్వాన్ ట్వీట్ చేశారు. గ్రామస్థుల ప్రయత్నాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు.





ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమీక్షిస్తున్న జరుపుతున్న మంత్రి తలసాని

## 4న టీవీ ఆర్టిస్టులకు గుర్తింపుకార్డులు

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని టీవీ ఆర్టిస్టులకు జనవరి 4న రవీంద్రభారతిలో గుర్తింపుకార్డులను అందజేయనున్నట్టు సినిమాటోగ్రఫీశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్న తన కార్యాలయంలో ఆయన ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టీవీ ఆర్టిస్టులు, చలనచిత్రరంగ కార్మికులకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. రాష్ట్రంలో 900 మంది టీవీ ఆర్టిస్టులు ఉన్నారని.. వారందరికీ గుర్తింపు కార్డులు అందజేస్తామని చెప్పారు. ఆర్టిస్టులలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటామన్నారు. షూటింగ్‌ల కోసం వివిధప్రాంతాలకు వెళ్తుంటామని.. ఆ సందర్భంలో తమకు పోలీసుల నుంచి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అసోసియేషన్ సభ్యులు మంత్రికి పలు సమావేశాల్లో వివరించారు. అసోసియేషన్ వినతి మేరకు ప్రభుత్వం గుర్తింపుకార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్టు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఎఫ్డీసీ సీఈవో కిశోర్‌బాబు, ఈడీ హష్మి, సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పసికందుల మృత్యుఘోష!

రాజస్థాన్ కోటా ప్రభుత్వ దవాఖానలో పిట్టల్లా రాలుతున్న నవజాత శిశువులు

48 గంటల్లో 10 మంది, నెలలో 77.. ఏడాదిలో 940 మంది మృత్యువాత

దర్యాప్తునకు ఆదేశించిన రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్

నవజాత శిశువుల మరణాలు అసాధారణమేమీ కాదన్న దవాఖాన వర్గాలు




**కోటా (రాజస్థాన్):** రాజస్థాన్ కోటాలోని జేకే లాన్ ప్రభుత్వ దవాఖాన చిన్నారుల మృత్యుఘోషతో దద్దరిల్లుతున్నది. వారం రోజుల వ్యవధిలో 12 మంది నవజాత శిశువులు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ వారంలో ఇక్కడ మరణించిన శిశువుల సంఖ్య 12కు చేరింది. కేవలం ప్రస్తుత డిసెంబరు నెలలోనే ( 24నాటికి) ఈ దవాఖానలో 77 మంది చిన్నారులు మృతిచెందారని, ఈ ఏడాది మొత్తంగా చూస్తే వీరి సంఖ్య 940గా ఉన్నదని దవాఖాన సూపరింటెండెంట్ హెచ్ ఎల్ మీన ఓ నివేదికలో పేర్కొన్నారు. శిశు మరణాలపై దవాఖాన వర్గాలు స్పందిస్తూ.. 'ఇది అసాధారణమేమీ కాదు' అని పేర్కొనడం గమనార్హం. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నవజాత శిశువుల మరణాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆరోగ్య సెక్రటరీ వైభవ్ గాల్రియాను కోటా దవాఖానకు పంపించి తాజా పరిస్థితులను పర్యవేక్షించి, దర్యాప్తు చేయించాలని ఆదేశించారు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం గాల్రియా దవాఖానకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం శిశు మరణాలపై దర్యాప్తు నిమిత్తం ముగ్గురు సభ్యులతో కూడిన ప్యానెల్‌ను ఏర్పాటు చేశారు. 48 గంటల్లోగా జరిగిన ఘటనపై నివేదిక అందజేయాలని ప్యానెల్‌ను ఆదేశించారు. జరిగిన ఘటనలో వైద్యుల నిర్లక్ష్యం ఉందని తేలితే చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. డిసెంబర్ 23, 24 తేదీల్లో చనిపోయిన పది మంది నవజాత శిశువుల్లో ఐదుగురు అప్పుడే పుట్టిన పసికందులని, మరో ఐదుగురు ఏడాది వరకు వయసున్న నవజాత శిశువులని దవాఖాన అధికారులు తెలిపారు. శిశు మరణాలపై కోటా ఎంపీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ట్విటర్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై సీఎం గెహ్లాట్ 'సున్నితంగా' వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. 'నా లోక్‌సభ నియోజకవర్గంలోని జేకే లాన్ మాతా, శిశు దవాఖానలో 48 గంటల వ్యవధిలో 10 మంది చిన్నారులు మరణించడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. దీనిపై రాజస్థాన్ సర్కారు సున్నితంగా వ్యవహరిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలి' అని ఓం బిర్లా ట్వీట్ చేశారు.

**లోపాలున్నాయి**

జేకే లాన్ ప్రభుత్వ దవాఖాన మౌలిక సదుపాయాల్లో అనేక లోపాలున్నట్లు గాల్రియా పరిశీలనలో తేలింది. దవాఖానలో నవజాత శిశువులను ఉంచే నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో సరిపడా ఆక్సిజన్ సరఫరా ఉండట్లేదని ఆయన గుర్తించారు. అంతేగాక వైద్య పరికరాలు, అత్యవసర మందులు, శుభ్రత కూడా అంతంతమాత్రంగానే ఉన్నట్టు తేలింది. మరోవైపు, నవజాత శిశువుల మరణాలకు వైద్యుల ఆశ్రద్ధే కారణమన్న ఆరోపణలను దవాఖాన సూపరింటెండెంట్ హెచ్ ఎల్ మీన ఖండించారు. నవజాత శిశువులవి సాధారణ మరణాలేనని, దవాఖాన సిబ్బంది నిర్లక్ష్యం ఎంత మాత్రంకాదని ఆమె అన్నారు. 48 గంటల్లో పది మంది నవజాత శిశువుల మరణం ' ఇది అసాధారణమేమీ కాదు' అని దవాఖాన శిశు విభాగం అధిపతి డాక్టర్ అమ్రిత్‌లాల్ బైర్వా పేర్కొన్నారు. ప్రతి ముగ్గురు పిల్లల్లో ఒక చిన్నారి దవాఖానలో రోజూ మరణిస్తుందన్నారు. కోటా చుట్టుపక్కల ఉన్న బూందీ, బరన్, జలావర్ జిల్లాలోని పలు దవాఖానాలు, మధ్యప్రదేశ్‌లోని పలు పట్టణాల్లోని దవాఖానల నుంచి పిల్లల్ని అక్కడి స్థానిక వైద్యులు ఈ దవాఖానకే సిఫారసు చేస్తారని, అలా ప్రతిరోజూ విషమ పరిస్థితుల్లో ఉన్న చాలా మంది చిన్నారులను ఇక్కడకు తీసుకొస్తారని ఆయన తెలిపారు.

## ఆ 12 మంది సీఎంలు ఎన్పీఆర్‌నూ వ్యతిరేకించాలి

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దేశవ్యాప్తంగా పౌరసత్వసవరణ చట్టానికి (సీసీఏ), జాతీయ పౌరపట్టిక (ఎన్నార్సీ)కు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. తమ రాష్ట్రాల్లో ఎన్నార్సీని అమలుచేయబోమని అంటున్న 12 మంది ముఖ్యమంత్రులు జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్పీఆర్)ను కూడా వ్యతిరేకించాలని కోరారు. శనివారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీభవన్‌లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి ఏచూరి మీడియాతో మాట్లాడారు. దేశ రాజ్యాంగానికి పూర్తి వ్యతిరేకమైన ఎన్నార్సీని వ్యతిరేకిస్తామన్న సీఎం కేసీఆర్ ఎన్పీఆర్‌ను కూడా వ్యతిరేకించాలని విజ్ఞప్తిచేశారు. ఇప్పటికే కేరళ, బెంగాల్ ముఖ్యమంత్రులు ఎన్పీఆర్‌ను అమలుచేయబోమని ప్రకటించారని గుర్తుచేశారు. గిరిజనులు, సంచారజాతుల ప్రజలు ఒక్కోసీజన్లో ఒక్కోచోట ఉంటారని, వారికి జనన ధ్రువీకరణ పత్రాలు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కేవలం మూడు దేశాలకే ఎందుకు సీఏఏ విధిస్తున్నారని? ఒక్క మతానికే దీనిని వర్తింపజేయడం ఏమిటని? ఏచూరి ప్రశ్నించారు. ఎన్నార్సీకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో 27మంది తుపాకీ తూటాలకు బలయ్యారన్నారు. ఆర్మీ చీఫ్ డొమెస్టిక్ అని, రాజకీయం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసంచేసి ప్రజల మీదకు తోస్తున్నారని పేర్కొన్నారు.

# ఉత్తరాది గజగజ

- చలి పులి బారిన జమ్ముకశ్మీర్, ఢిల్లీ, రాజస్థాన్, పంజాబ్, హర్యానా
- చాలా చోట్ల విపరీతంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న జనం



ఢిల్లీలో రాజపథ్ మార్గాన్ని పొగమంచు కమ్మేసిన దృశ్యం




జమ్ముకశ్మీర్‌లో గడ్డ కట్టిన దాల్ సరస్సు ఉపరితలం

**శ్రీనగర్, డిసెంబర్ 28:** చలికి ఉత్తర భారతం గజగజ వణికిపోతున్నది. శనివారం ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జమ్ముకశ్మీర్‌లోని ప్రముఖ దాల్ సరస్సు గడ్డకడుతున్నది. సరస్సుపై మంచు పలుకలు తేలియాడుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీ చలి గుప్పిట్లో చిక్కుకుపోయింది. ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఒడిశా, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లోనూ చలి వణికిస్తున్నది. జమ్ముకశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాల్లోని చాలా ప్రాంతాల్లో చలి విపరీతంగా ఉన్నది. శుక్రవారం రాత్రి శ్రీనగర్‌లో మైనస్ 5.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. విపరీతమైన చలి, మంచు వల్ల నగరంలో చాలా వరకు నీటి సరఫరా పైప్‌లైన్లు గడ్డకట్టిపోయాయి. లడఖ్‌లోని లేహ్‌లో శనివారం ఉష్ణోగ్రతలు మైనస్ 19.1 డిగ్రీలు, ద్రాస్‌లో మైనస్ 28.6 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. గుల్మార్గ్‌లో మైనస్ 7.5 డిగ్రీల సెల్సియస్, పహెల్‌గామ్‌లో మైనస్ 11.2 డిగ్రీల సెల్సియస్, ఖ్వాజిగుండ్‌లో మైనస్ 10.8 డిగ్రీల సెల్సియస్, కోకర్‌నాగ్‌లో మైనస్ 7.6 డిగ్రీల సెల్సియస్, కుప్వారాలో మైనస్ 6.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఉదయం కనిష్ఠ ఉష్ణోగ్రత 2.4 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవడంతో ఈ ఏడాది శీతాకాలంలో అత్యంత చలి రోజుగా శనివారం రికార్డుకెక్కింది. 2013 డిసెంబర్ 30న ఇదే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే 1996 డిసెంబర్ 11న 2.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా.. మళ్లీ ఇప్పుడు దాదాపు 13 ఏండ్ల తర్వాత ఆ స్థాయిలో చలి పెరుగుతుండటం గమనార్హం. వాతావరణంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముందున్న వాహనాలు సరిగా కనిపించకపోవడంతో కనీస వేగంతో కూడా వాహనాలు నడుపలేకపోయారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఢిల్లీ విమానాశ్రయం పక్కన ఉన్న పాలం ప్రాంతంలో విపరీతమైన పొగమంచు పడటంతో అక్కడ కనీసం పదడుగుల దూరంలో ఉన్న వ్యక్తులు కూడా ఒకరికొకరు కనిపించని పరిస్థితి నెలకొన్నది. ఢిల్లీ విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు అంతరాయం నెలకొంది. అలాగే రైళ్ల రాకపోకలపైనా పొగమంచు ప్రభావం పడింది. దట్టమైన పొగమంచుకు వాయు కాలుష్యం తోడవడంతో వాతావరణంలో గాలి నాణ్యత క్షీణించిపోయింది. ఇక రాజస్థాన్‌లోనూ చలిగాలులు వణికిస్తున్నాయి. సికార్ జిల్లాలోని ఫతేపూర్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి మైనస్ 4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే పంజాబ్, హర్యానా, ఒడిశా రాష్ట్రాలు కూడా చలి పులి బారిన పడి విలవిల్లాడుతున్నాయి.

## 1,500 మంది పర్యాటకులను రక్షించిన ఆర్మీ

మంచుకారణంగా సిక్కింలో చిక్కుకున్న టూరిస్టులు

**గ్యాంగ్‌టక్, డిసెంబర్ 28:** తూర్పు సిక్కింలోని నాథులా ప్రాంతంలో చిక్కుకుపోయిన సుమారు 1,500 మంది పర్యాటకులను రక్షించినట్టు భారత ఆర్మీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. గ్యాంగ్‌టక్ నుంచి 300 వాహనాల్లో బయలుదేరిన 1,500 నుంచి 1,700 మంది పర్యాటకులు భారీగా మంచుకురుస్తున్న కారణంగా శుక్రవారం సాయంత్రం నుంచి నాథులా వద్ద, జవహర్‌లాల్ నెహ్రూ రోడ్డులో 13వ మైలు వద్ద, ఇతర ప్రాంతాల్లో కూడా చిక్కుకుపోయారని ఆర్మీ పేర్కొన్నది. వీరిలో మహిళలు, వృద్ధులు, చిన్నారులుసహా సుమారు 1,500 మంది పర్యాటకులను రక్షించామని వెల్లడించింది. 570 మందికి 17వ మైలు వద్ద ఉన్న ఆర్మీ శిబిరంలో వసతి కల్పించామని తెలిపింది. ప్రయాణం మధ్యలో చిక్కుకుపోయిన పర్యాటకులకు ఆహారం, మందులు, దుప్పట్లు అందించినట్టు ఆర్మీ పేర్కొన్నది. ఆ రహదారిలో రాకపోకలను పునరుద్ధరించేందుకు ఎర్త్‌మూవర్లు, బుల్డోజర్లతో మంచు తొలిగించే పనులను ఆర్మీ ముమ్మరంగా నిర్వహిస్తున్నట్టు వెల్లడించింది. గ్యాంగ్‌టక్‌కు పర్యాటకులంతా సురక్షితంగా చేరేంతవరకు తరలింపు చర్యలు కొనసాగుతాయని ఆర్మీ వివరించింది.




టీఎస్ఎస్పీ ఆర్ఎస్సైల ఇండక్షన్ శిక్షణలో మాట్లాడుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

## పౌరుల భద్రతే లక్ష్యంగా పనిచేయాలి

- సాంకేతిక అంశాలపై పట్టుసాధించాలి
- టీఎస్ఎస్పీ ఆర్ఎస్సైల ఇండక్షన్ ట్రైనింగ్ ప్రారంభంలో డీజీపీ మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సమాజంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు విశ్లేషించుకొంటూ పౌరులకు భద్రత కల్పించడమే ధ్యేయంగా పోలీసులు పనిచేయాలని డీజీపీ ఎం మహేందర్‌రెడ్డి అన్నారు. నేరాలకు పాల్పడేవారు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొంటున్నారని, వీరి నేరాలను సమర్థంగా అడ్డుకొనేందుకు శాస్త్ర, సాంకేతిక అంశాలపై పోలీసులు పట్టుసాధించాల్సిన అవసరమున్నదని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఇటీవల నియమితులైన 175 మంది టీఎస్ఎస్పీ ఆర్ఎస్సైల ఇండక్షన్ ట్రైనింగ్‌ను తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో శనివారం డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పోలీసులు నిరంతరం పౌరులతో మమేకమై ప్రజల సంక్షేమమే ధ్యే యంగా పనిచేస్తేనే సత్ఫలితాలు వస్తాయని చెప్పారు. పోలీసులకు స్వీయ క్రమశిక్షణ అవసరమని, విషయ పరిజ్ఞానం, నైపుణ్యం, వ్యక్తిత్వవికాసం, టెక్నాలజీ తదితర అంశాలపై ని రంతరం శిక్షణ పొందాలని సూచించారు. తె లంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ దేశంలోనే అత్యుత్తమ పోలీస్ శిక్షణ సంస్థ అని డీజీపీ కితాబిచ్చారు. స్పెషల్ పోలీస్ బెటాలియన్ అ డిషనల్ డీజీ అభిలాష బిస్త్ మాట్లాడుతూ.. పోలీస్‌శాఖలోకి మరింతమంది మహిళా అధికారులు రావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ అంతర్జాతీ య ప్రమాణాలను కలిగి ఉన్నదని, ఈ అకాడమీలోని ఫ్యాకల్టీని అవసరమైతే విదేశాలకు పంపి పోలీసింగ్‌లో వస్తున్న మార్పులపై అ ధ్యయనం చేయిస్తామని అకాడమీ డైరెక్టర్ వీ కే సింగ్ చెప్పారు. పోలీస్ అధికారులు నాగిరెడ్డి, రమేశ్‌నాయుడు, నవీన్‌కుమార్, రాజేశ్, శిరీష ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 13 నుంచి పతంగుల పండుగ

- సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్ వేదికగా కైట్, స్వీట్ ఉత్సవాలు
- ఇతర పట్టణాల్లోనూ నిర్వహణకు సన్నాహాలు
- ఏర్పాట్లపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమీక్ష



కైట్, స్వీట్ ఫెస్టివల్ పై అధికారులతో సమీక్షస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** జనవరి 13వ తేదీ నుంచి 15 వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా ఐదో అంతర్జాతీయ పతంగుల పండుగతోపాటు మూడో అంతర్జాతీయ స్వీట్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్టు పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. భాగ్యనగరం బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేలా ఈ వేడుక నిర్వహణకు ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కైట్, స్వీట్ ఫెస్టివల్ నిర్వహణపై పర్యాటకశాఖ ఇంచార్జీ కమిషనర్ దినకర్‌బాబు, టీఎస్‌టీడీసీ ఎండీ మనోహర్, ఇతర ఉన్నతాధికారులు, స్వీట్ ఫెస్టివల్ నిర్వాహకులైన క్లిక్ (కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్) ప్రతినిధులతో మంత్రి తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతిఏటా కైట్, స్వీట్ ఫెస్టివల్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లుచేయాలన్నారు. వివిధ దేశాల్లో గుర్తింపు ఉన్న కైట్ క్లబ్స్‌ను ఆహ్వానించాలని, వివిధ దేశాలకు చెందిన మిఠాయిలు ప్రదర్శనలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హైదరాబాద్‌తోపాటు ఇతర పట్టణాల్లోనూ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధంచేయాలని, వేడుకలో భాగంగా రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన కళాకారుల ప్రదర్శనలు ఉండేలా చూడాలన్నారు. గతేడాది కంటే ఘనంగా ఉత్సవాలను నిర్వహించాలని, అందుకు తగిన ప్రచార సామగ్రిని సిద్ధంచేసుకోవాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆదేశించారు.



తొలితరం ఉద్యమకారులను సన్మానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## శాంతియుతంగా రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్

- తొలిదశ తెలంగాణ ఉద్యమకారుల ప్రశంస
- మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి 1969నాటి పరిస్థితులపై చర్చ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మలిదశ ఉద్యమంలో సీఎం కేసీఆర్ ప్రముఖపాత్ర పోషించి శాంతియుతంగా రాష్ట్రాన్ని సాధించారని 1969 తెలంగాణ ఉద్యమకారులు ప్రశంసించారు. ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణ సాధించుకున్నామని, మలిదశ రాష్ట్ర సాధన ఉద్యమంలో కేసీఆర్ పాత్ర ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా, పర్యాటకశాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్‌ను ఆయన కార్యాలయంలో ఉద్యమకారులు కలిశారు. మంత్రిని కలిసినవారిలో అమీర్‌పేట్ డివిజన్ 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం చైర్మన్ సత్యనారాయణ, అధ్యక్షుడు ఎస్పీ యాదగిరి, ప్రధానకార్యదర్శి నర్సింహ, కోశాధికారి పెంటయ్య తదితరులున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వారిని సన్మానించారు. తొలిదశ తెలంగాణ ఉద్యమ పరిస్థితులు, ఆ తర్వాత మలిదశ ఉద్యమంలో సీఎం కేసీఆర్ అహింసాయుతంగా రాష్ట్రాన్ని సాధించిన పరిస్థితులను ఉద్యమకారులతో మంత్రి చర్చించారు.

# ఇష్టారాజ్యం కుదరదు

కొత్త మున్సిపల్ చట్టంతో సమూల మార్పులు

క్రమశిక్షణ లోపిస్తే పదవీగండం..దౌర్జన్యంగా వ్యవహరించినా ఇంటికే

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త మున్సిపల్ చట్టంతో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో సమూల మార్పులు రానున్నాయి. క్రమశిక్షణ, సేవాభావాలకు పెద్దపీట వేసిన కొత్త మున్సిపల్ చట్టం కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులకు ప్రత్యేక విధులు, బాధ్యతలు అప్పగించడమే ఇందుకు కారణం. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయదల్చుకునేవారు కొత్త మున్సిపల్ చట్టం గురించి క్షుణ్ణంగా తెలుసుకోవడం మంచిది. ప్రజాప్రతినిధులు ఇష్టానుసారం ప్రవర్తిస్తామంటే కుదరదు. ధనార్జన, పైరవీలకే పదవీకాలాన్ని వినియోగిస్తామంటే చెల్లదు. పదవీకాలంలో క్రమశిక్షణతో, సేవాభావంతో వ్యవహరించాల్సి ఉంటుంది. మేయర్లు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు..తోటి సభ్యులతో తప్పుగా ప్రవర్తిస్తే.. తొలిగించే అధికారం కలెక్టర్లకు ఉంది. ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులను, సిబ్బందిని కొట్టినా, గాయపరిచినా ఆరు నెలలపాటు సస్పెండ్‌చేసే అధికారం కలెక్టర్లకు ఉన్నది. మున్సిపల్ సభ్యులు మున్సిపల్ ఆస్తిని ధ్వంసంచేస్తే పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. గతంలో మాదిరిగా మున్సిపల్ కార్యాలయాల్లో వీరంగం వేయడం కుదరదు.

**మేయర్లు, చైర్మన్లకు బాధ్యతలు**

కొత్త మున్సిపల్ చట్టం ప్రజాప్రతినిధులకు పలు బాధ్యతలు కట్టబెట్టింది. కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపాలిటీల చైర్మన్లు వీటిని విధిగా పాటించాలి. పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా, వీధిదీపాలు సక్రమంగా పని చేస్తున్నాయా? లేవా? అనే అంశంపై దృష్టి సారించాలి. నివాస, వాణిజ్య సముదాయాల నుంచి క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలి. జిల్లా యంత్రాంగంతో కలిసి మొక్కలను విధిగా నాటాలి. అందులో 85 శాతం బతికేలా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలి. ప్రత్యేకంగా గ్రీన్‌సెల్‌ను ఏర్పాటుచేయాలి. కార్పొరేషన్ లేదా మున్సిపల్ బడ్జెట్‌లో కనీసం పదిశాతాన్ని ఇందుకోసం వెచ్చించాలి. జిల్లా కలెక్టర్ నిర్దేశించినట్టుగా నర్సరీలను అభివృద్ధిచేయాలి. పార్కుల అభివృద్ధితోపాటు వాటి నిర్వహణపై దృష్టిసారించాలి. చెరువులు, కుంటలను సంరక్షించేందుకు పెద్దపీటవేయాలి. అవసరంలేని చోట పవర్‌బోర్ల వాడకాన్ని తగ్గించాలి. వర్షపు నీటి సంరక్షణ కేంద్రాల ఏర్పాటు, పర్యావరణ అనుకూల భవనాల నిర్మాణం వంటి అంశాలను ప్రోత్సహించాలి.

**వార్డు సభ్యులు సైతం**

మున్సిపల్ వార్డు సభ్యులకు పలు బాధ్యతలను కొత్త మున్సిపల్ చట్టం నిర్దేశించింది. క్రమం తప్పకుండా తమ వార్డుల పరిధిలో.. పొడిచెత్త, తడిచెత్తను వేరు చేయడానికి ఏర్పాట్లుచేయాలి. నీటి సరఫరాలో స్థానిక సంస్థకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి. నీటి సరఫరాలో నష్టాలను తగ్గించాలి. ప్రభుత్వం నిర్దేశించే అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేపట్టాలి.

## రైతుల్లో పోషకాహార లోపంపై అధ్యయనం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రైతుల్లో పోషకాహార లోపంపై ఇక్రిశాట్, ఎన్ఐఆర్డీ సంస్థలు సంయుక్తంగా అధ్యయనం చేయనున్నాయి. తెలంగాణలోని ఆదిలాబాద్, ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాల్లో అధ్యయనం చేయనున్నట్టు ఇక్రిశాట్‌కు చెందిన పరిశోధకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆదిలాబాద్‌లోని ఉట్నూర్, చందూర్, కొమ్ముగూడ, మాతాటిగూడలో రైతులను కలువనున్నట్టు వెల్లడించారు. ప్రస్తుత ఆహార వ్యవస్థ రైతుల శ్రమకు సరిపోయేంత పోషకాహారం అందించటంలేదని, ఆరోగ్యాన్ని కాపాడటంలేదని పేర్కొన్నారు. పంటకాలానికి ముందు, పంట కాలం సమయంలో, పంటకాలం తర్వాత ఇలా మూడు దశల్లో అధ్యయనం చేయనున్నారు.

**'మత్తు వదలరా' విజయం అందించిన స్ఫూర్తితో చిన్న సినిమాల్ని ప్రోత్సహించాలనే ఆలోచనలో ఉన్నాం. ప్రతిభావంతులైన నవతరం చిత్రసీమలో అడుగుపెట్టినప్పడే కథాబలమున్న మంచి సినిమాలు తెరకెక్కుతాయి' అని అన్నారు చెర్రి(చిరంజీవి). మైత్రీ మూవీ మేకర్స్, క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై చెర్రి, రవిశంకర్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'మత్తు వదలరా'. రితేష్‌రానా దర్శకత్వం వహించారు. కీరవాణి తనయుడు శ్రీసింహా హీరోగా అరంగేట్రం చేశారు. ఇటీవలే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో చెర్రి, రవిశంకర్ పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి..**

# క్రెడిట్ పూర్తిగా వారిదే


రవిశంకర్, చెర్రి

ప్రతిభావంతులైన మంచి టీమ్ ఈ సినిమా కుదిరింది. 'రంగస్థలం' తర్వాత మా సంస్థలో ప్రతి విభాగం స్ఫూర్తి పొంది పనిచేసిన సినిమా ఇది. రితేష్‌రానా ఎవరి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేయకపోయినా అనుభవజ్ఞుడిలా సినిమాను తెరకెక్కించారు. పరిమిత బడ్జెట్, వనరులను ఉపయోగించుకుంటూ చక్కటి నాణ్యతతో సినిమాను రూపొందించవచ్చని నిరూపించి ఆశ్చర్యపరిచారు. పెద్ద సినిమాల్లో మాదిరిగా విజువల్స్, గ్రాఫిక్స్ క్వాలిటీతో కనిపిస్తున్నాయని ప్రతి ఒక్కరూ అంటున్నారు. హాలీవుడ్ సినిమా సూపర్‌మెన్ మేకింగ్ చూసి యాక్షన్ రిగ్‌లను తయారుచేసుకొని పోరాట ఘట్టాల్ని వినూత్నంగా తెరకెక్కించారు.

**నమ్మకం నిజమైంది..**

దర్శకుడు రితేష్ కథ చెబుతున్న సమయంలోనే మేము ఎంజాయ్ చేశాం. సత్య పాత్రతో పాటు మిగతా క్యారెక్టర్స్ సంభాషణలు వింటూ మనసులో నవ్వుకున్నాం. థియేటర్‌లో ఆ సన్నివేశాలకు చక్కటి స్పందన లభిస్తుందనే నమ్మకం కలిగింది. అది నిజమవ్వడం ఆనందంగా ఉంది. రితేష్ చెప్పిన కథ వినగానే సినిమా చేయమని చెప్పడానికి అవకాశం దొరకలేదు. అంతా బాగా నచ్చింది. ఈ సినిమాను నూతన హీరోతో చేయాలనే ఆలోచనలో దర్శకుడు ఉండటంతో కీరవాణి తనయుడు అని చెప్పకుండా శ్రీసింహా పేరును అతడికి సూచించాం. ఆడిషన్స్ సమయంలో కొన్ని సన్నివేశాల్లో అభినయం కుదరకపోతే అరుణభిక్షుదగ్గర శిక్షణ తీసుకున్నాడు శ్రీసింహా. ఆడిషన్స్ ద్వారానే అతడిని తీసుకున్నాం. సినిమాలో అతడి పాత్రకు ప్రశంసలు లభిస్తున్నాయి. కాలభైరవ అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. దర్శకుడితో పాటు సంగీత దర్శకుడి ప్రతిభ వల్ల ఈ సినిమా ఆడుతుందనే ప్రశంసలు వినిపిస్తున్నాయి. పేరున్న దర్శకుడు సినిమాకు పనిచేయకపోయినా మాపై నమ్మకంతో కీరవాణి కుటుంబం కథ వినకుండా శ్రీసింహా, కాలభైరవలను మాకు అప్పగించారు. సినిమా పూర్తయ్యేవరకు ఆయనతో పాటు వల్లీ, రాజమౌళి ఎవరూ సినిమాలో జోక్యం చేసుకోలేదు. ఫైనల్‌కాపీ చూసి సంతోషపడ్డారు. తనయుల అరంగేట్రానికి మంచి సినిమా దొరికిందని సంతృప్తిగా ఫీలయ్యారు.

**సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి...**

కథ బాగుంది సినిమా తీద్దామని నిర్ణయం తీసుకోవడం తప్పితే ఈవిజయంలో మా అచీవ్‌మెంట్ ఏమీ లేదు. సక్సెస్ క్రెడిట్ పూర్తిగా దర్శకుడితో పాటు మిగతా చిత్రబృందానిదే. భవిష్యత్తులో మా సంస్థలపై పెద్ద సినిమాలతో పాటు మంచి కథలతో కూడిన చిన్న సినిమాల్ని నిర్మించాలని అనుకుంటున్నాం. ప్రస్తుతం నూతన తారాగణంతో సుకుమార్ రైటింగ్స్ భాగస్వామ్యంలో 'ఉప్పెన' సినిమాను తెరకెక్కిస్తున్నాం. రెండు పాటలు మినహా చిత్రీకరణ పూర్తయింది. ఏప్రిల్‌లో సినిమాను విడుదలచేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం.సుకుమార్ సినిమా చూసి అవుట్‌పుట్ బాగుందని మెచ్చుకున్నారు.

# వాస్తవ ఘటనల పలాస


నక్షత్ర, రక్షిత్

రక్షిత్, నక్షత్ర జంటగా నటిస్తున్న చిత్రం 'పలాస 1978'. కరుణ కుమార్ దర్శకత్వం వహించారు. ధ్యాన్ అట్లూరి నిర్మించారు. జీఏ2-యూవీ క్రియేషన్స్ సంస్థ ఈ సినిమాను విడుదలచేయనున్నది. దర్శకుడు మాట్లాడుతూ 'శ్రీకాకుళం జిల్లాలోని పలాసలో జరిగిన యథార్థ ఘటనలు, పాత్రల ఆధారంగా రూపొందించిన చిత్రమిది. 1978లో ఏం జరిగిందన్నది ఆసక్తిని పంచుతుంది. నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీవాస్, వంశీలకు ఈ సినిమా నచ్చింది. మంచి చిత్రాన్ని ప్రోత్సహించాలనే ఆలోచనతో తమ సంస్థ ద్వారా విడుదల చేయనుండటం ఆనందంగా ఉంది' అని చెప్పారు. జనవరి చివరి వారంలో ఈసినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని బన్నీవాస్ అన్నారు. రఘుకుంచె, తిరువీర్, జనార్ధన్, లక్ష్మణ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సమర్పణ: తమ్మారెడ్డి భరద్వాజ.

# సావిత్రి, శ్రీదేవిలా పేరుతెచ్చుకోవాలి..


కరోణ్య కత్రిన్

'నటనలో సావిత్రి, శ్రీదేవి తనకు స్ఫూర్తి అని, వారిలా మంచినటిగా పేరుతెచ్చుకోవాలన్నదే తన అభిమతమని అన్నది కరోణ్య కత్రిన్. ఆమె కథానాయికగా నటించిన చిత్రం 'ఉత్తర'. తిరుపతి ఎస్.ఆర్ దర్శకత్వం వహిస్తూ శ్రీపతి గంగదాస్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. జనవరి 3న విడుదలకానుంది. కరోణ్య కత్రిన్ పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'తెలుగులో నేను కథానాయికగా నటించిన రెండో సినిమా ఇది. ఇందులో స్వాతి అనే పల్లెటూరి యువతిగా నా పాత్ర భిన్నపార్శ్వాలతో ఉంటుంది. పొగరు, పట్టుదల కలబోతగా సాగుతుంది. స్వచ్ఛమైన ప్రేమకథతో దర్శకుడు ఈ సినిమాను తెరకెక్కించారు. బాధ్యతలు లేకుండా బలాదూర్‌గా తిరిగే ఓ యువకుడిని ప్రియురాలు ఎలా సన్మార్గంలో నడిపించింది? భిన్నధృవాల్లాంటి ఓ జంట ఎలా ప్రేమలో పడ్డారన్నది ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం తెలుగులో రెండు, తమిళంలో ఓ సినిమా చేస్తున్నాను' అని చెప్పింది.


















epaper.ntnews.com